# సమాచార యోగి

మాసపత్రిక

# SAMACHARA YOGI

Telugu Monthly

https://www.samacharayogi.in

సంపుటి : 2 సంచిక : 12 డిసెంబర్ : 2025 వెల : రూ.25/-

Volume:2 Issue : 12 December : 2025 Cost : Rs. 25/-

ఎడిటర్ :

**డా॥ పోలోజు కృష్ణమాచారి**

సబ్‌ఎడిటర్ : **విష్ణుమూర్తి**

స్టాఫ్ రిపోర్టర్స్ :

**ఇ. కిరణ్ కుమార్**

**పి. సుధీర్ కుమార్**

డి.టి.పి. : **అప్పం శ్రీనివాస్**

**అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ :**

H.No. 6-3-1373, B-1373
NGO's Colony, Vanasthalipuram
Hyderabad - 500070
Cell : 9390222472

Edited,Printed, Published and Owned by:
**POLOJU KRISHNAMACHARY,**
Printed At : MANI RAGHAVA PRINTERS,
#A-20, VAMBAY COLONY,
HYDERGUDA, RAJENDRAGANAR,
RANGAREDDY TELANGANA,
PUBLISHED FROM: B-1373, NGOS COLONY, VANASTHALIPURAM,
HAYATH NAGAR MAN DAL,
DISTRICT, RANGA REDDY
TELANGANA - 500070.
EDITOR : **POLOJU KRISHNAMACHARY,**
Ce11:9390222472,
pkrishnamachary1979@gmail.com
RNI TEL TEL NO.2024/89286


## లోపలి పేజీలలో..




53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో ప్రమాణ స్వీకారం 3






తెలంగాణ - ఈశాన్య రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అవసరం గవర్నర్ జిష్ణుదేవవర్మ ఆకాంక్ష 4





మీ ఆశీర్వాదంతో సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టాను సర్పంచి ఎన్నికలపై రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి పిలుపు 5





సీతక్కకు ఈశ్వరీబాయి స్మారక పురస్కారం స్పీకర్ ప్రసాద్, గీతారెడ్డి చేతుల మీదుగా అందజేత 9

## ఎడిటోరియల్

# గమ్యం చేరని స్వప్నాల గమనం

గత 25 సంవత్సరాల కాలక్రమంలో ఈ దేశంలో వచ్చిన రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిణామాలను పరిశీలిస్తే, వివిధ రంగాల్లో జరిగిన అభివృద్ధిని నిరాకరించలేం. అయితే ఈ అభివృద్ధి, దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి, శ్రమదోపిడీని అరికట్టి, కనీసం ఒక సంక్షేమ రాజ్యాన్ని కూడా స్థాపించలేదు. మరోవైపు పోరాడుతున్న సామాజిక పురోగామి శక్తులను అణచివేస్తున్న మతతత్వ ఫాసిస్టు పాలకుల మూలంగా, తిరిగి అవే ప్రశ్నలు మన ఎదుట నిలుస్తున్నాయి. ఈ దేశం ఎక్కడికెడుతున్నది? భారతీయులు కలలుగన్న సమసమాజ స్వేచ్ఛాయుత వ్యవస్థ ఏర్పడిందా? సామాజిక భద్రత, విద్య – వైద్యం అందరికీ అందుబాటులోకి వచ్చే ప్రజాతంత్ర వ్యవస్థ ఇంకా ఎంత దూరంలో ఉన్నది?

ప్రస్తుతం ఈ దేశంలో కొనసాగుతున్న Despotic rule ఏకపక్ష నియంతృత్వ పాలనకు ప్రజలు కూడా కారణం! కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల వైఫల్యం వల్ల ఓటర్లు బీజేపీ వైపు మొగ్గుతున్నారు. దేశంలోని మెజారిటీ హిందువులు ఐక్యత పేరిట 'హిందుత్వ'ను ఆమోదిస్తున్నారు. సమాంతరంగా కార్పొరేట్ ధనిక వర్గాలకు అనుకూలంగా ఉన్న చట్టాల మూలంగా, పేదరికం – నిరుద్యోగం విస్తరిస్తున్నాయి. 2014 తర్వాత క్రమంగా మూఢనమ్మకాల మతవాద దృక్పథం వ్యాపించి, ఒక కొత్త విశృంఖల మూక, పాలక వర్గానికి వత్తాసుగా ఉంది. ఈ దేశ సామాజిక వ్యవస్థలో అస్తిత్వ ఉద్యమాల తీరుతెన్నులు పరిశీలిస్తే, కులరహిత ఆదర్శ సమాజానికి చాలా దూరంలో ఉన్నాం. ఏ కులానికి ఆ కులం ఒక అభద్రతా భావంతో తమ ప్రత్యేక ఉనికిని చాటుకుంటూ రాజ్యాధికారంలో తమ భాగాన్ని కోరుకుంటున్నది. ఆధునికంగా సాంకేతిక పారిశ్రామిక అభివృద్ధి ఫలితంగా కులవృత్తులు చెల్లాచెదురైపోయాయి. విద్యావకాశాలు చేజిక్కించుకున్న కులాల్లోని విద్యావంతులు (రిజర్వేషన్ల మూలాన కొందరు) ఆయా కులాల ముద్రలతో మేధావుల, ప్రొఫెసర్ల, ఉపాధ్యాయ, విద్యార్థి తదితర సంఘాలతో సంఘటితమవుతున్నారు. ఈ పరిణామంతో ఆరెస్సెస్ ఆశిస్తున్న 'హిందుత్వ సంఘటిత శక్తి'కి దగ్గరవుతున్నారు.

బీసీలు, దళిత, షెడ్యూల్ తదితర కులాల సంఘాలన్నీ జనాభా దామాషా ప్రకారం ఉద్యోగాలలో, మంత్రివర్గంలో రిజర్వేషన్లు శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాయి. దేశంలోని పెట్టుబడిదారీ దళారీ ఆర్థిక వ్యవస్థకు లోబడి ఈ సంఘాలన్నీ తమ ఉద్యమాలను నిర్వహిస్తున్నాయి. ఆర్థికంగా సామాజికంగా తమ కులానికి లేదా మతస్థులకు మేలు జరిగితే చాలుననే మనస్తత్వం (మరోవైపు తరతరాలుగా అగ్రకులాల ఆధిపత్య చరిత్ర ఉండనే ఉంది) – మౌలికంగా ఈ దేశంలోని రైతాంగాన్ని, శ్రామికులను, చేతివృత్తికారులను, కార్పొరేట్ పెట్టుబడి దళారీ విధానం ఎంతో సజావుగా దోచుకుంటూ సంపన్నులను పెంచి పోషిస్తున్న యదార్థాన్ని విస్మరిస్తున్నారు. తమ మతం–కులం–శాఖ చెక్కుచెదరకుండా ఇలానే నిచ్చెనమెట్ల సామాజిక వ్యవస్థగానే కొనసాగాలనే తిరోగమన సంస్కరణ వాదంతో తృప్తిపడుతున్నారు. సకలజన ఉద్యమాలకు దూరంగా ఉంటున్నారు.రాజకీయంగా ఇప్పుడు రావలసిన ప్రత్యామ్నాయ ప్రజాశక్తిగా కమ్యూనిస్టు పార్టీలు ఎర్రజెండా – నీలిజెండా మైత్రి కోసం ప్రయత్నిస్తున్నాయి. భవిష్యత్తులో ఐక్య సంఘటనగా ఇదొక ప్రయోగం. అయితే అంబేడ్కర్, ఫూలే అనుయాయులు మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథానికి, సిద్ధాంతాలకు అనుకూలంగా సమన్వయించుకోగలిగితేనే లాల్– నీల్ మైత్రి సుస్థిరం అయ్యే అవకాశాలున్నాయి. 1947లో దేశ విభజన జరిగి, స్వాతంత్ర్యం పొందిన తర్వాత కొన్ని తరాలు వెనక్కి పోగా, చైనాను మించిపోయిన జనాభాతో ఈ దేశం తను కలలు కంటున్న సమసమాజ, స్వేచ్ఛాయుత గమ్యం వైపు చూస్తున్నది. ఒక తత్వవేత్త చెప్పిన నిజం – "గుడ్డును వెలుపలి నుంచి పగులగొడితే జీవితం అంతం, కానీ లోపలి నుంచి పగిలితే జీవితం ప్రారంభం."

వేల సంవత్సరాల పురాతన సంస్కృతి –చరిత్ర ఉన్న భారత్‌లో వివిధ భాషలు, కులాలు, మతాలు అనేక సమస్యల మధ్య సహజీవనం సాగిస్తున్నాయి. మధ్య యుగాల నాటి అంధ విశ్వాసాలు, రాచరికాలను ప్రశ్నిస్తూ ఆయా దశల్లో మేల్కొన్న వారు – 'ఎక్కడికీ గమనం?' అని ప్రశ్నించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికీకరణ విస్తరించిన దశలో ఆయా దేశ కాల పరిస్థితుల్లో ప్రజా విప్లవాలు వచ్చాయి. ఉదాహరణకు– ఫ్రెంచి, రష్యన్, బోల్షివిక్, జనచైనా విప్లవాలు – ఇప్పుడు సాంకేతికంగా డిజిటల్ యుగంతో పాటు కృత్రిమ మేధ (ఏఐ) కార్యకలాపాల తీరుతెన్నులను మార్చేస్తున్నాయి. అయితే ఆయా ఆలోచనలు – పాత సంస్కారాల ఒత్తిడిలో ఉన్న మనుషుల స్వార్థచింతన, అక్రమార్జన హింసా ప్రవృత్తి మారగలదా? ఇది నిరంతరంగా ఎదురుతిరిగే ప్రశ్న!

చారిత్రకంగా –రాజకీయంగా ఈ దేశంలో వచ్చిన పరిణామాలను పరిశీలిస్తే ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఈ దేశ ప్రజలు చేరవలసిన గమ్యం వైపు దిశానిర్దేశం చేసింది. తర్వాత నక్సల్బరీ – శ్రీకాకుళ పోరాటాలు గత 55 సంవత్సరాల కాలంలో రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రారంభమై, క్రమంగా అడవులకే పరిమితమై, కేవలం తుపాకీని మాత్రమే నమ్ముకుని దిశను కోల్పోయింది. ఈ చారిత్రక గుణపాఠాలు ఈ దేశంలో ఏనాటికైనా రానున్న ప్రజావిప్లవానికి సంకేతాలు. ఇక్కడి ప్రజలు, మారుతున్న తమ దేశకాల పరిస్థితుల కనుగుణంగా ప్రజా పోరాటాలతో మమేకమైన విప్లవ శక్తులతో, తమదైన రీతిలో ప్రజా విప్లవాన్ని సాధించగలరనేది ఒక చారిత్రక ఆశావాదం. చివరిగా జార్జి లూకాచే (హంగేరియన్ మార్క్సిస్టు తత్వవేత్త, విమర్శకుడు) ఈ ప్రపంచంలోని మనిషి పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేసిన వ్యాఖ్యలతో ముగిస్తున్నాను.

**– ఎడిటర్**

# 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో ప్రమాణ స్వీకారం
- హర్యానా నుంచి తొలి సీజేఐ
- 15 నెలల పాటు పదవిలో కొనసాగనున్న సూర్యకాంత్



సుప్రీంకోర్టు 53వ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ నవంబర్ 24న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ లో 24 నవంబర్ జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. జస్టిస్ బీఆర్ గవాయ్ పదవీకాలం నవంబర్ 23న ముగిసింది. ఈ నేపథ్యంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీక రించారు. దీంతో సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హర్యానా వాసిగా ఆయన రికార్డు సృష్టించారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆయన ఈ పదవిలో కొ నసాగుతారు. ఈ ప్రోగ్రామ్కు ఉప రాష్ట్రపతి సీపీ రా ధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్నాథ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, తెలంగాణ సీఎం రేవంత్, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖడ్ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. తొ లిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్లు వారి కుటుంబ సభ్యులతో అటెండ్ అయ్యారు.

**20 ఏండ్లుగా వివిధ ధర్మాసనాల్లో బాధ్యతలు** : జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యా నాలోని హిస్సార్ జిల్లాలో జన్మించారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్ తక్ లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారు. 1985లో పంజాబ్, హర్యానా హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

**అధికారిక వాహనం వదిలి వెళ్లిన మాజీ సీజేఐ** : మాజీ సీజేఐ బీర్ గవాయ్ అధికారిక మెర్సిడెస్ బెంజ్ కారును రాష్ట్రపతి భవన్లోనే వదిలి వెళ్లారు. జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమాని కి సీజేఐ హోదాలో బీఆర్ గవాయ్ అధికారిక బెంజ్ కారులో రాష్ట్రపతి భవన్ చేరుకున్నారు. సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం చేశాక.. కంగ్రాట్స్ చెప్పి తన వ్య క్తిగత వాహనంలో తన నివాసానికి వెళ్లిపోయారు.

**సీజేఐకు ఆల్ ది బెస్ట్: ప్రధాని మోదీ** : సీజేఐగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ సూర్యకాంత్కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు 'ఎక్స్'లో షేర్ చేశారు. "సీజేఐ జస్టిస్ సూర్యకాం త్ కు బెస్ట్ విషెస్' అని పోస్ట్ చేశారు. కాగా, జస్టిస్ సూర్యకాంత్ నాయకత్వంలో రాజ్యాంగ విలువలు మరింత బలోపేతం అవుతాయని భావిస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు.

**పదవి కాలం ప్రేరణాత్మకంగా సాగాలి: సీఎం రేవంత్ రెడ్డి** : కొత్త సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పదవీ కాలం ప్రేరణాత్మకంగా కొనసాగాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. నవంబర్ 24న సోమవారం ఉదయమే ఢిల్లీ చేరుకున్న రేవంత్ రెడ్డి.. రాష్ట్రపతి భవన్లో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. జస్టిస్ సూర్యకాంతకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగ విలువలు మరింత బలపర్చేలా ఆయన ప్రయాణం కొనసాగాలని తెలిపారు.

# తెలంగాణ - ఈశాన్య రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అవసరం

## గవర్నర్ జిష్ణుదేవవర్మ ఆకాంక్ష

## రెండో దశ సాంకేతిక-సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభం




8 ఈశాన్య రాష్ట్రాలు పరస్పర సహకారంతో అభివృద్ధిలో ముందుకు సాగాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవవర్మ ఆకాంక్షించారు. తెలంగాణ– నార్త్ ఈస్ట్ కనెక్ట్ టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ రెండో దశను నవంబర్ 25న సాయంత్రం రాజ్భవన్ లో ఆయన ప్రారంభించి మాట్లాడారు. "మొదటి దశలో మహిళా సాధికారత, సినిమా, చిత్రకళ, ఫొటోగ్రఫీ, క్రీడ. లపై జరిగిన కార్యక్రమాలకు అపూర్వ స్పందన లభిం చింది. రెండో దశ పెస్టివల్.. దీనిని మరింత ముందుకు తీసుకెళ్తుంది. 'తెలంగాణ' నార్త్ రస్ట్ కనెక్ట్ కేవలం సాంస్కృతిక మార్పిడి మాత్రమే కాదు.. వికసిత భారత్ లక్ష్యానికి ముఖ్యమైన కృషి, ప్రాంతాలు కలిసి ఎదగడానికి, యువతకు అవకాశాలు సృష్టించడానికి ఇలాంటి వేదికలు దోహదపడతాయి. టీ–హబ్, వీ–హబ్ వంటి సంస్థలు రెండు ప్రాంతాల యువతకూ ఉపయోగపడే ఆంత్ర ప్రెన్యూరియల్ వ్యవస్థను నిర్మించాలని ఆశి స్తున్నా" అని గవర్నర్ పేర్కొన్నారు.

**ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం: శ్రీధరాబాబు :** ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్బాబు మాట్లాడుతూ.. ఆశాజనక వృద్ధి కేంద్రాలుగా మారుతున్న ఈశాన్య రాష్ట్రాల పురోగతిలోభాగస్వామి అయ్యేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. డిజిటల్ కనెక్టివిటీ, ఆంత్రప్రెన్యూ ర్షిప్, టెక్నాలజీ, స్కిల్స్ దెవలప్మెం ట్, లైఫ్ సైన్సెస్, బయో ఇన్నోవేష న్, రూరల్ గ్రోత్ తదితర రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యానికి సమగ్ర రోడ్ మ్యాప్ను రూపొందిస్తా మని తెలిపారు. రాబోయే రోజుల్లో వివిధ అంశాల్లో ఈశాన్య రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఐటీ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజ యుమార్, గవర్నర్ ముఖ్యకార్యదర్శి దానకిశోర్, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిష్టినా దొంగ్లూ, అమెరికా కాన్సుల్ జనరల్ (హైదరాబాద్) లారా విలియమ్స్, బయోలాజి కల్–ఈ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మహిమ దాట్ల, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ప్రెసిడెంట్ (టెక్నాలజీ అండ్ సాఫ్ట్వేర్) వి.రాజన్న, రాష్ట్ర కళా ప్రద ర్శనశాల, ఫెస్టివల్ డైరెక్టర్ కె. లక్ష్మి, తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మీ ఆశీర్వాదంతో సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టాను


- **కాళ్లలో కట్టెలు పెట్టేటోళ్లను గెలిపిస్తే ఊరి అభివృద్ధి జరగదు**
- **సర్పంచి ఎన్నికలపై రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి పిలుపు**
- **పిల్లలందరికీ నా మనుమడు తినే సన్నబియ్యమే ఇస్తున్నాం**
- **కొడంగల్ ఎత్తిపోతలను కేసులేసి ఏడాదిన్నర ఆపారు**
- **రూ.20 లక్షల పరిహారం ఇస్తే 96 మంది భూములిచ్చారు**
- **దగ్గరుండి ప్రాజెక్టులను పూర్తి చేసుకునే బాధ్యత యువతదే**
- **మక్తల్ ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్‌రెడ్డి**



మహబూబ్‌నగర్ / నారాయణపేట, : రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న పనుల్లో కాళ్లలో కట్టెలు పెట్టేటోళ్లను గెలిపిస్తే ఊరిలో అభివృద్ధి జరగదని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులతో వెంటపడి పనులు చేయించుకునే వారినే గెలిపించుకోవాలని సూచించారు. వనపర్తి, నారాయణపేట జిల్లాల పరిధిలో ఉన్న మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు, మక్తల్‌లలో పర్యటించిన ముఖ్యమంత్రి మక్తల్- నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలు సహా పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం ప్రసంగించారు. చీకట్లో క్వార్టర్, ఆఫ్, ఫుల్ తీసుకొని ఓటేస్తే కుట్రలు చేసేవారు, తగవులు పెట్టే వాళ్లు వస్తారని హెచ్చరించారు. మంచోడు సర్పంచి అయితే ఊరు బాగుపడుతుందని, కాళ్లలో కట్టెలు పెట్టేటోడు అయితే ఉన్నది గుంజుకుపోతాడని అన్నారు. మంచోడు అనుకొని సద్ది కడితే బొడ్రాయి దగ్గర కూర్చొని తిని, ఇంకేమైనా ఉన్నదా? అనే రకాలు ఉన్నారని, జాగ్రత్తగా ఆలోచించి ఓటేయాలని హెచ్చరించారు.

రెండేళ్ల క్రితం పాలమూరు పిలగాడినని, 12 మంది ఎమ్మెల్యేలను గెలిపించి ఆశీర్వదించారని, ఆ బలంతోనే సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని సరైన దిశలో పెట్టడానికి కృషి చేస్తున్నానని చెప్పారు. చిట్టెం నర్సిరెడ్డి ప్రారంభించిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి 2014లో ఉమ్మడి రాష్ట్రంలో తాను జీఓ 69ను తెస్తే గత ప్రభుత్వం పదేళ్లు పాతాళంలో తొక్కిపెట్టిందన్నారు. 2009లో పాలమూరు ప్రజలు ఆశీర్వదిస్తే గెలిచిన కేసీఆర్ తెలంగాణ వచ్చిన తర్వాత ప్రాజెక్టుల పేరుతో రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెట్టాడు గానీ, సంగంబండలో బండ పగులగొట్టడానికి రూ. 12 కోట్లు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని, జలసాధన సమితి ఏర్పడి ఎన్ని ఉద్యమాలు చేసినా ఈ లిఫ్ట్‌ను పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఈ ప్రాంతం బిడ్డ ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఎవరినీ అభ్యర్థించాల్సిన అవసరం లేదని, వడ్డించే వాడు పాలమూరు వాడే అయినందున నిధులకు కొరత లేదని చెప్పారు.

తమ ప్రభుత్వం రాగానే రూ.5 వేల కోట్లతో కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించామని, కుట్రలు చేసి, కేసులు వేసి ఏడాదిన్నర ప్రాజెక్టును ఆపారని విమర్శించారు. రూ.14 లక్షల పరిహారం సరిపోదంటే రూ.20 లక్షల పరిహారం ఇచ్చామని, 96 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని కొనియాడారు. ఉదండాపూర్ ప్రాజెక్టు సహాయ పునరా



వాసం అక్కడి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కోరిన విధంగా అందజేయ నున్నట్లు ప్రకటించారు. కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించుకోవడం తన జీవితంలో అత్యంత సంతోషకరమైన సందర్భంగా ముఖ్యమంత్రి అభివర్ణించారు. ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత స్థానిక యువతదేనని చెప్పారు.

కాంట్రాక్టర్ పూర్తి చేయకపోతే వీపు విమానం మోత మోగుతుందని చెప్పాలన్నారు. మన పనులు ఇప్పుడు పూర్తి చేసుకోకపోతే ఎప్పటికీ చేసుకోలేమని చెప్పారు. తండాలు, గూడేలు, మారుమూల పల్లెల్లో విద్యకూ తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. భూమి అందుబాటులో లేనిచోట 25 ఎకరాలు భూసేకరణ చేసి, శంకుస్థాపనలు చేస్తున్నామని చెప్పారు. ఇతర పార్టీల పట్ల వివక్ష లేకుండా అన్ని నియోజకవర్గాలకు స్కూళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో ట్రిపుల్ ఐటీ, పాలమూరు వర్సిటీలో ఇంజనీరింగ్, లా కాలేజీ ఏర్పాటు ద్వారా పాలమూరు పిల్లలు సిలికాన్ వ్యాలీని ఏలేలా చేస్తున్నామని చెప్పారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించానని, దీంతో బీఆర్ఎస్ వారు కళ్లలో నిప్పులు పోసుకొని ఆటో వాళ్లను తన మీదకు పంచాయతీకి పంపారని తెలిపారు.

పేద మహిళలు కాయకష్టం చేసుకొని కూడబెట్టుకున్నది గుంజుకోవాలని చూస్తే కర్రు కాల్చి వాత పెడతారని, కళ్లలో కారం, మామిడికాయ తొక్కు పెడతారని హెచ్చరించారు. గతంలో రేషన్‌షాపునకు పోయి తెచ్చుకున్న బియ్యాన్ని ఏనాడూ వండుకొని తినలేదని, పశువుల దాణాకో, రూ.11కి కిలో చొప్పున అమ్ముకోవడానికో వాడేవారని చెప్పారు. ఇప్పుడు తన మనవడు తినే క్వాలిటీ సన్నబియ్యం ఊళ్లో ఆడబిడ్డల పిల్లలకు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో మూడు పూటలా సన్నబియ్యం తింటున్నారని చెప్పారు. మహిళలకు కరెంటు బిల్లు భారం తప్పించానని, నారాయణ పేటలో పెట్రోల్ బంకు పెట్టించానని, 1000 బస్సులిచ్చి ఓనర్లను చేశామని ప్రస్తావించారు. మహిళా సంఘాల ఉత్పత్తులను అమ్ముకోవడానికి హైటెక్ సిటీ పక్కన మూడున్నరెకరాల్లో స్టాల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.

భవిష్యత్‌లో అమెజాన్‌లో ఆన్‌లైన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు అప్పగించి మహిళలను అంబానీ, అదానీలతో పోటీ పడేలా చేస్తామని ప్రకటించారు. 35 ఏళ్ల వర్గీకరణ సమస్యను పరిష్కరించి మాల, మాదిగలు కలిసి ఉండేలా చేశామన్నారు. వందేళ్ల నుంచి చేయనిది తాము బీసీల లెక్కలు తీసి 56 శాతం బీసీలు ఉన్నారని గుర్తించామని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. రూ.21,653 కోట్లతో రైతు రుణమాఫీ చేశామని, రూ.12 వేల చొప్పున రైతు భరోసా ఇస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు రూ.8 లక్షల కోట్ల అప్పు చేసిపోతే సంక్షోభంలో రాష్ట్రాన్ని సరైన దిశలోకి నడిపిస్తూ సంక్షేమ పథకాలు కూడా అందిస్తున్నానని చెప్పారు. మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ ముఖ్యమంత్రితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అవినీతి అధికారులపై చర్యలెప్పుడు ? ఎఫ్ జి జీ

## తెలంగాణ సీఎం కు ఎఫ్ జి జి లేఖ

అవినీతి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఏసీబీ అధికారులకు సవాళ్లు ఎదురవుతున్నాయి. లంచం తీసుకుంటూ చిక్కిన అధికారులతో పాటు ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో చార్జిషీట్లు దాఖలు చేసేందుకు ఆయా శాఖల నుంచి అనుమతి లభించడం లేదు. అన్ని ఆధారాలతో ప్రభుత్వానికి రిపోర్ట్ అందించినా ఏండ్ల తరబడి ప్రాసిక్యూషన్ అనుమతి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గత ఐదేండ్లుగా 519 కేసులు ప్రాసిక్యూషన్ అనుమతి కోసం పెండింగ్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్జీజీ) అధ్యక్షుడు పద్మనాభరెడ్డి కి ఇటీవలే లేఖ రాశారు.అవినీతి అధికారులపై నమోదైన కేసుల్లో త్వరగా ప్రాసిక్యూషన్ అనుమతులు ఇవ్వాలని, ఆ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ప్రాసిక్యూషన్ జాప్యం వల్ల అవినీతి అధికారుల్లో భయం లేకుండా పోయిందని తెలిపారు. రోజుకు సగటున ఇద్దరు, ముగ్గురు అధికారులు



లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్యాండెడ్గా చిక్కుతున్నారని పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 1న 'హైదరాబాద్ హెరిటేజ్ రన్' పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి జూపల్లి




హైదరాబాద్ చరిత్ర, వాస్తు నిర్మాణ వైభవం, ఉజ్వల మైన స్ఫూర్తిని, సాంస్కృతిక గర్వాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శిం చేందుకు ఫిబ్రవరి 1న 'హైదరాబాద్ హెరిటేజ్ రన్ (హెచ్ హెచ్ ఆర్)2026'ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. నవంబర్ 25న తారామతి బారామతి ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఈవెంట్ పోస్టర్ ఆవిష్కరణ కా ర్యక్రమం జరిగింది. దానికి చీఫ్ గెస్ట్ గా హాజరైన మంత్రి జూపల్లి పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పర్యాటక & సాంస్కృతిక శాఖ (క్రీడలు) ఆధ్వర్యంలో.. ర్యాపిడో టైటిల్ స్పాన్సర్గా, తెలంగాణ టూరిజం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్స్) సహకారంతో హెరిటేజ్ రన్ ఈవెంట్ జరగనుందని మంత్రి చెప్పారు. 21కే హాఫ్ మారథాన్.. చార్మినార్ నుంచి ప్రారంభమై కుతుబ్ షాహీ సమాధుల వద్ద(మార్గం లో హైకోర్టు, సిటీ కాలేజ్, అసెంబ్లీ, గోల్కొండకోట, తారామతి బారామతి) ముగుస్తుందని తెలిపారు. ఇక 5కే, 10 కే రన్ చారిత్రక కుతుబ్ షాహీ సమాధుల వద్ద ప్రారంభమై అక్కడే ముగుస్తుందని వివరించారు. "ఇది కేవలం ఒక పరుగు మాత్రమే కాదు. క్రీడలు, పర్యాటకం, సాంస్కృతిక గర్వం కలిసిన మహా వేడుక. దీని ద్వారా హైదరాబాద్ను ప్రపంచ వారసత్వ క్రీడా పర్యాటక గమ్యస్థానంగా స్థిరపరుస్తాం" అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇందులో నగరవాసులు, యువత, క్రీ డాభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని హెరిటేజ్ రన్ను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. సమావేశంలో తెలంగాణ టూరిజం ఎండీ క్రాంతి వల్లూరు, ర్యాపిడో హైదరాబాద్ హెడ్ ఉమేశ్ తది తరులు పాల్గొన్నారు.

# దేశానికి రాజ్యాంగమే మూలస్తంభం

## దేశాన్ని నడిపించే మార్గదర్శక పత్రం : రాష్ట్రపతి



న్యూఢిల్లీ: మన దేశ గుర్తింపునకు రాజ్యాంగమే మూలస్తంభం అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్ఘాటించారు. వలసవాద మనస్తత్వాన్ని వదిలిం చుకోవడానికి, జాతీయవాద దృక్పథాన్ని అలవ ర్చుకోవడానికి రాజ్యాంగం దోహదపడిందని అన్నారు. నవంబర్ 26న పార్లమెంట్ పాత భవనం సెంట్రల్ హాల్ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, లోక్సభస్పీకర్ ఓంబిర్లా, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిరణ్ రిజుజు, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, కాం గ్రెస్ ముఖ్యనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాం ధీ సహా అన్ని పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. రాష్ట్రపతి నేతృత్వంలో రాజ్యాంగ ప్రవేశికను అం దరూ సామూహికంగా పఠించారు. తెలుగు, మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, ఒడియా, అస్సామీ భాషల్లో భారత రాజ్యాం గం డిజిటల్ వెర్షన్ను రాష్ట్రపతి విడుదల చేశారు. ఒరిజినల్ రాజ్యాంగం కాలిగ్రఫీకి సంబం ధించిన స్మారక బుక్లెట్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ప్రసంగిస్తూ... ప్రపంచంలో అతిపెద్ద ప్రజా స్వామ్య దేశమైన భారత్ లో ప్రజల ఆకాంక్షలను వ్యక్తీకరిస్తున్న పార్లమెంట్ నేడు ప్రపం చవ్యాప్తంగా ఎన్నో ప్రజాస్వామ్య వ్యవస్థలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. దేశ గుర్తింపునకు, ఆత్మగౌరవానికి రాజ్యాంగమే ప్రతీక అని వివరిం చారు. దేశాన్ని ముందుకు నడిపించే మార్గదర్శక పత్రమని అభివర్ణించారు.

**ఇతర దేశాల నుంచి ప్రశంసలు :** "రాజ్యాంగ స్ఫూర్తిని, సామాజిక, సాంకేతికత మార్పులను దృష్టిలో పెట్టుకొని నేర న్యాయ వ్యవ స్థకు సంబంధించిన కీలకమైన చట్టాలను అమల్లోకి తీసుకొచ్చాం. భారతీయ న్యాయ సంహిత, భార తీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం చట్టాలకు స్ఫూర్తి శిక్ష విధించడం కాదు, ప్రజలకు న్యాయం చేకూర్చాలన్న ఆశయమే. ప్రజ లకు ఓటు హక్కు కల్పించి, వారి ఆకాంక్షలకు ప్రతి బింబంగా నిలుస్తున్న భారత పార్లమెంటరీ వ్యవస్థను ఇతర దేశాలు సైతం ప్రశంసిస్తున్నాయి.భారత రాజ్యాంగ వ్యవస్థకు అనుగుణంగా శాసన, కార్యనిర్వాహక, న్యాయ విభాగాలు దేశ ప్రగతికి పాటుపడుతున్నాయి. ప్రజల జీవితాలకు స్థిరత్వాన్ని, మద్దతును అందిస్తున్నాయి.

**ఆర్థిక న్యాయంలో అతిపెద్ద విజయం సాధించాం..** దేశంలో గత కొన్నేళ్లుగా ఎన్నికల్లో ఓటు వేసేవారిలో మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోం ది. ప్రజాస్వామ్యం పట్ల వారి సామాజిక విశ్వాసా నికి ఇదొక ప్రబల ఉదాహరణ. పంచాయతీ ఎన్ని కల నుంచి పార్లమెంట్ ఎన్నికల దాకా అన్ని రకాల ఎన్నికల్లో మహిళలు, యువత, పేదలు, రైతులు,ఎస్సీ, ఎస్టీలు, మధ్య తరగతి.. ఇలా అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నారు. రాజ్యాం ఆత్మను వ్యక్తీకరించేవి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయమే.

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వమే రాజ్యాంగ ఆశయాలు. మన దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే దిశగా పరు గులు తీస్తోంది. పార్లమెంటరీ వ్యవస్థ విజయవం తం అవుతోందని చెప్పడానికి ఇదే నిదర్శనం. ఆర్థిక న్యాయంలో భారత్ అతిపెద్ద విజయం సాధించిం ది. ఏకంగా 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుం చి బయటపడడం నిజంగా గొప్ప విషయం" అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

# విదేశీ పెట్టుబడులకు రాష్ట్రం అనుకూలం

## జర్మనీ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు



విదేశీ పెట్టుబడులకు తెలంగాణ అత్యంత అనుకూల గమ్యస్థానమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు వెల్లడించారు. రాష్ట్రంలో ఐటీ, ఏరోస్పేస్, మాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా రంగాలకు మంచి ఎకో సిస్టమ్ను అభివృద్ధి చేశామన్నారు. జర్మన్ ఫ్రీడరిక్-ఎబర్ట్- స్టిఫ్టంగ్ ఫౌండేషన్ ప్రతినిధులు డా. సబీన్ ఫాండ్రిక్, మిర్కో గుంథర్, క్రిస్టోఫ్ మోహర్ తదితరులు నవంబర్ 27న సచివాలయంలో మంత్రి శ్రీధరాబాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలుచేస్తున్న సులభతర పారిశ్రామిక విధానాలను, సంక్షేమ పథకాలను మంత్రి వివరించారు. "అత్యంత ప్రతిభావంతులైన యువత రాష్ట్రంలో ఉన్నందున నైపుణ్యాలకు లోటులేదు. జర్మనీ-తెలంగాణ భాగస్వామ్యంలో వాణిజ్యం, పరిశ్రమల ఏర్పాటుకు మా ప్రభుత్వం సహకరిస్తుంది. ఫార్మా ఉత్పత్తుల్లో రాష్ట్రం.. దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. రూ.1,300 కోట్లతో ఫ్రెంచ్ కంపెనీ శాఫ్రన్ విమాన ఇంజిన్ల మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాలింగ్ కేంద్రాన్ని నెలకొల్పింది" అని శ్రీధరాబాబు పేర్కొన్నారు. సమావేశంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, ఎమ్మెల్యే రాజాకూర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతక్కకు ఈశ్వరీబాయి స్మారక పురస్కారం

## స్పీకర్ ప్రసాద్, గీతారెడ్డి చేతుల మీదుగా అందజేత



హైదరాబాద్ సిటీ, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): కొన్ని వర్గాలకు అంబేడ్కర్ అంటే ద్వేషమని, అందుకే వారంతా రాజ్యాంగాన్ని నమ్మవద్దంటూ నిరంతరం ప్రచారం చేస్తుంటారని మంత్రి సీతక్క అన్నారు. 'అంబేడ్కర్ను స్మరించుకుంటే ఏమొస్తుంది. దేవుడిని తలుచుకోండి.. స్వర్గానికి వెళతారు' అంటూ ఓ సందర్భంలో అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు అణగారిన వర్గాలపట్ల వారి దృక్పథాన్ని తెలియజేస్తున్నాయని విమర్శించారు. అటవీ సంపదను కొల్లగొడుతూ.. అడవి బిడ్డలను ఏం చేస్తున్నారో మనమంతా చూస్తున్నామని కేంద్రాన్ని ఉద్దేశించిఅన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ఈశ్వరీ బాయి మెమోరియల్ ట్రస్టు సంయుక్త నిర్వహణలో సోమవారం రవీంద్ర భారతిలో ఈశ్వరీబాయి 107వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ మంత్రి గీతారెడ్డి, మంత్రి వివేక్ తదితరులు సీతక్కకు ఈశ్వరీబాయి స్మారక పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఆడబిడ్డలకు విద్యావకాశాలు కల్పించడంలో ఈశ్వరీబాయి పాత్ర శ్లాఘనీయమని స్పీకర్ అన్నారు. తెలంగాణ కోసం ఈశ్వరీబాయి చేసిన కృషిని మంత్రి వివేక్ గుర్తుచేశారు


# ప్రపంచంలో ఎత్తైన రాముడి విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని నరేంద్ర మోదీ



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గోవాలో శుక్రవారం (నవంబర్ 28)న పర్యటించారు. ఈ సందర్భంగా గోవాలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగలి జీవోత్తమ మఠంలో 77 అడుగుల ఎత్తైన రాముడి కాంస్య విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. మఠం 550వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన "సార్ధ పంచశతమానోత్సవ్" వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. రామాయణ థీమ్ పార్క్ గార్డెన్‌ను కూడా ఆయన ప్రారంభించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గోవాలో శుక్రవారం (నవంబర్ 28) పర్యటించారు. ఈ సందర్భంగా గోవాలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగలి జీవోత్తమ మఠంలో 77 అడుగుల ఎత్తైన రాముడి కాంస్య విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. మఠం 550వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన "సార్ధ పంచశతమానోత్సవ్" వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. రామాయణ థీమ్ పార్క్ గార్డెన్‌ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక తపాలా బిళ్ళ, స్మారక నాణెంను విడుదల చేశారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆశ్రమంలోని సన్యాసుల నుండి ఆశీస్సులు పొందారు. దాని సంప్రదాయాల గురించి తెలుసుకున్నారు. ఈ మఠం చాలా కాలంగా గోవా పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. కాగా, 77 అడుగుల ఎత్తైన ఈ రాముడి విగ్రహాన్ని ప్రఖ్యాత శిల్పి రామ్ వి.ఎస్. సుతార్ రూపొందించారు. గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం, స్టాట్యూ ఆఫ్ యూనిటీని కూడా ఆయన రూపొందించారు. శ్రీరామ విగ్రహంతో పాటు, గోవాలో రామాయణ థీమ్ పార్క్, రామ్ మ్యూజియం కూడా నిర్మిస్తున్నారు. అంతకుముందు, ప్రధానమంత్రి కర్ణాటకలోని ఉడిపిని సందర్శించారు. అక్కడ ఆయన శ్రీకృష్ణ మఠంలో ప్రార్థనలు చేశారు. సుమారు 100,000 మందితో కలిసి ప్రధాని మోదీ లక్ష్మీకాంత గీతా పారాయణంలో కూడా పాల్గొన్నారు. గోవాను సాధారణంగా ఎంజాయ్‌మెంట్‌సు గమ్యస్థానంగా చూస్తారు, కానీ ఇది చాలా ప్రాంతీయ, సాంస్కృతికంగా ముఖ్యమైన ప్రదేశం అని ప్రజలు తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీనిని హైలైట్ చేయడం దాని ఇమేజ్‌ను మార్చడానికి చాలా అవసరం. ఆసియాలోనే ఎత్తైన రాముడి కాంస్య విగ్రహాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ప్రపంచంలో ఎక్కడా అలాంటి విగ్రహం లేదు. మన సంస్కృతి గురించి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. మనలో చాలా మంది అయోధ్యను సందర్శించలేక పోయారు. అందుకే ఈ కార్యక్రమానికి హాజరు కావడం సంతోషంగా ఉందని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమానికి విదేశాల నుండి కూడా ప్రజలు వచ్చారు. అంతకుముందు, భారతదేశం నలుమూలల నుండి 15,000 మందికి పైగా భక్తులు ఇక్కడకు వచ్చారని ఉత్సవ కమిటీ తెలిపింది. 11 రోజుల పాటు జరిగే మఠం 550వ వార్షికోత్సవ వేడుకలకు 1.2 లక్షలకు పైగా ప్రజలు హాజరవుతారని వెల్లడించారు.. ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే ప్రముఖ సింగర్స్ శంకర్ మహదేవన్, అనుప్ జలోటా వంటి ప్రసిద్ధ కళాకారులు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఇదిలావుంటే, శ్రీసంస్థాన్ గోకర్ణ పార్తగలి జీవోత్తమ మఠం మొదటి గౌడ సారస్వత బ్రాహ్మణ వైష్ణవ మఠం. ఇది 13వ శతాబ్దం %జుఈ%లో జగద్గురు మధ్వాచార్య స్థాపించిన ద్వైత శాఖను అనుసరిస్తుంది. ఈ మఠం ప్రధాన కార్యాలయం దక్షిణ గోవాలోని పార్తగలి అనే చిన్న పట్టణంలోని కుషావతి నది ఒడ్డున ఉంది.

# తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. అసైన్డ్ భూములు ఉన్న రైతులకు బిగ్ అలర్ట్..

తెలంగాణ రంగారెడ్డి జిల్లా లో ఫ్యూచర్‌సిటీ ఏర్పాటు కోసం యాచారం, కందుకూరు మండలాల పరిధిలో ప్రభుత్వ, అసైన్డ్ భూములతో భారీ భూ బ్యాంక్‌ను సిద్ధం చేస్తున్నారు. గ్లోబల్ సమ్మిట్‌కు ముందు పెట్టుబడిదారులకు భూమిని తక్షణమే అప్పగించే లక్ష్యంతో అధికారులు గూగుల్ మ్యాప్స్ ద్వారా భూములను గుర్తిస్తున్నారు. అయితే, పేదలకు జీవనోపాధి కోసం పంపిణీ చేసిన అసైన్డ్ భూములను తిరిగి తీసుకుంటారనే భయంతో.. ఆయా ప్రాంతాల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ఫోర్త్‌సిటీని నిర్మించాలని సంకల్పించింది. దీనికి సంబంధించి వచ్చే నెలలో కందుకూరు మండలంలోని మీరాఖాన్‌పేటలో గ్లోబల్ సమ్మిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ సమ్మిట్‌కు వచ్చే పారిశ్రామికవేత్తలు సంస్థల ఏర్పాటుకు భూమి అడిగిన వెంటనే కేటాయించేందుకు వీలుగా.. భూమి కొరత లేకుండా ఉండటానికి వీలుగా ఈ భూ బ్యాంకును సిద్ధం చేస్తున్నారు.తహసీల్దార్లు తమ మండలాల పరిధిలోని ప్రభుత్వ, అసైన్డ్, భూదాన్, సీలింగ్ భూములను రికార్డుల ద్వారా పరిశీలించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియలో యాచారం, కందుకూరు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, మం చాల, కడ్తాల్, మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి వంటి కీలక మండలాలను ఎంచుకున్నారు.




ఆయా మండలాల్లో 250 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూములను, వాటి సర్వే నంబర్లను అధికారులు గుర్తిస్తున్నారు. భూమి నాణ్యతను తెలుసుకోవడానికి అధికారులు గూగుల్ మ్యాప్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగిస్తున్నారు. గుర్తించిన భూములు చదునుగా ఉన్నాయా, గుట్టలు, రాళ్లు, రప్పలతో ఉన్నాయా, చెరువులు, కుంటలు ఏమైనా ఉన్నాయా, సాగుకు యోగ్యమైన ప్రాంతం ఎంత అనే వివరాలతో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా యాచారం, మొండిగౌరెల్లి, చింతుల్ల, చింతపట్ల, నల్లవెల్లి వంటి గ్రామాల్లో వందలాది ఎకరాల అసైన్డ్, ప్రభుత్వ భూములు ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చారు.

# హక్కుల రక్షణలో రాజ్యాంగానిది కీలక పాత్ర

అమరావతి, : ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ, వ్యక్తిగత హక్కుల పరిరక్షణలో రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యుల చిత్రపటాల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.

కార్యక్ర మంలో రాష్ట్ర ప్రథమ మహిళ సమీరా నజీర్, సీఎస్ కె.విజయానంద్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము, హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయాధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగ విలువలను గౌరవించాలి: జెన్కో ఎండీ నాగలక్ష్మి : రాజ్యాగం విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని జెన్కో ఎండీ నాగలక్ష్మి పేర్కొన్నారు. విద్యుత్ సౌధలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో జేఎండీ సూర్యసాయి ప్రవీణ్ చంద్, ట్రాన్స్‌కో డైరెక్టర్లు, జెన్కో డైరెక్టరు పాల్గొన్నారు. ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని రాజ్యాంగ దినోత్సవంలో సీఎండీ పుల్లారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం : టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, టీడీ జనార్దన్, వర్ల రామయ్య, షరీఫ్, మండలిలో చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్‌బాబు, తెనాలి శ్రావణ్, ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, వేపాడ చిరంజీవి, బీద రవిచంద్ర పాల్గొన్నారు.

# చెరువుల కబ్జాలో సబిత ఇంద్రారెడ్డి అనుచరులు...

- **హైడ్రా సర్టిఫికేషన్ జారీ చేస్తే ప్రజల్లో అభద్రతా భావం తగ్గుతుందని వ్యాఖ్య**
- **ఆక్రమించిన స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం**
- **ఇంత జరుగుతుంటే హైడ్రా నిద్రపోతోందా?**
- **తెలంగాణ వచ్చింది. సబితక్క, రామన్న కోసం కాదు**
- **మహేశ్వరంలో యథేచ్ఛగా ఆక్రమణలు: జాగృతి అధ్యక్షురాలు కవిత**



రంగారెడ్డి జిల్లాలో 64 చెరువులు ఉంటే.. అందులో సుమారు 10 నుంచి 12 శాతం కబ్జాకు గురయ్యాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. మహేశ్వరం నియోజ కవర్గంలో ఈ దందా యథేచ్ఛగా సాగుతోందని రావిర్యాల చెరువు, మంత్రాల చెరువును సబితా ఇంద్రారెడ్డి అనుచరులు కబ్జా చేస్తున్నారని ఆమె ఆరోపించారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా నవంబర్ 21న ఆమె రంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏరోస్పేస్ భూనిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎల్బీ నగర్ చౌరస్తాలో తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత ఓ హోటల్లో మీడియాతో కవిత మాట్లాడారు. ఎలిమినేడులో ఎరోస్పేస్ పేరుతో రైతుల నుంచి 540 ఎకరాల భూములు ప్రభుత్వం సేకరించిందని.. కానీ, అక్కడ ఏడెనిమిదేండ్లు గడిచినా ఏ ఒక్క కంపె నీ కూడా రాలేదన్నారు. రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం కూడా అందరికీ అందలేదనే ఆరోపణలున్నాయని, వారి తరపున జాగృతి కొట్లాడుతుందన్నారు. హైడ్రా ముసుగులో పేదవాళ్లని వెల్లగొట్టడమే ప్రభుత్వ పనిగా మారిందని విమర్శించారు. భూముల కొనుగోలు, విక్రయాల కోసం హైడ్రా సర్టిఫికేషన్ జారీ చేస్తే.. భూ వ్యవహారాలపై ప్రజల్లో ఉన్న అనిశ్చితి. అభద్రతా భావం తగ్గుతుందన్నారు. రంగారెడ్డి పేరుకే పెద్ద జిల్లా అని.. క్షేత్రస్థాయిలో ప్రజలకు సరైన ఫలాలు అందడం లేదని కవిత అన్నారు. ఫ్యాక్టరీల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని.. దీనిపై జాగృతి కొట్టాడుతుం దన్నారు. ఎల్బీనగర్ లో డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్క రించాలని, భూదాన్ భూములపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కాపాడాలన్నారు. ఫార్మాసిటీ నిర్మించకపోతే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.

**ట్రిపుల్ఆర్ భూ సేకరణలో అక్రమాలు..** ట్రిపుల్అర్ భూ సేకరణలో అక్రమాలు జరిగాయని కవిత ఆరో పించారు. రీ సర్వే కోసం బాధిత రైతులతో కలిసి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలుస్తామన్నారు. అవసరమైతే అలైన్మెంట్ మార్పుపై కోర్టుకు కూడా వెళ్తామని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో విధ్వంసానికి పాల్పడ్డా యని ఆమె ఆరోపించారు. తెలంగాణ కొందరిదే అయిందని, తెలంగాణ ప్రజలందరికీ చెందాలన్నారు. బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరులు, మంత్రి పొంగులేటి, బీఆర్ఎస్ లీడర్లకు సంబంధించిన వేల ఎకరాలు ఆమనగల్ లో ఉండడం వల్లే ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చారని ఆరోపించారు. రీజినల్ రింగ్ రోడ్ అన్ని దిక్కులా ఒకే విధమైన పద్ధతి లేదని, చాలా వంకర్లు తిరిగి ఉందన్నారు. ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ కారణంగా తొమ్మిది రేకుల గ్రామంలో సుమారు 200 ఎకరాల భూమి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని.. సుమారు 200 మంది చిన్న రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణలో లోపాలు తలెత్తొద్దు.

## తెలంగాణ ఇంటర్ విద్యపై సీఎం ప్రత్యేక కార్యదర్శి సమీక్ష
## బోర్డు కార్యక్రమాలను వివరించిన సెక్రెటరీ కృష్ణ ఆదిత్య




వచ్చే ఏడాది జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ప్రత్యేక కా ర్యదర్శి అజిత్ రెడ్డి ఇంటర్ బోర్డు అధికారులకు సూ చించారు. నవంబర్ 21న స్టేట్ ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమలులో ఉన్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థి- కేంద్రిత చర్యలను సమీక్షించారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ను సందర్శించి రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ నిఘా వ్యవస్థ పనితీరును ఆయన పరిశీలించారు. 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలల పై పర్యవేక్ష ణలో భాగంగా విద్యార్థుల హాజరు, విద్యా పురోగతి వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. టీజీబీఐఈ కార్యదర్శి కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఇంటర్ విద్యాశాఖ పలు చర్యలు చేపట్టిందని చెప్పారు. ప్రతి నెల మూడు రోజులపాటు ఇంటర్ బోర్డు ప్రత్యేకాధికారులు ప్రభుత్వ జూనియర్ కళాశా లలను సందర్శించి హాజరు, స్టడీ అవర్స్, బోధనా విధానాలు, మౌలిక వసతులను పరిశీలిస్తున్నట్లు వివ రించారు. ఈ పర్యవేక్షణ వల్ల అవసరమైన మౌలిక వసతులను సమయాను కూలంగా గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం పెరిగిందని తెలిపారు. ఉద్యోగుల సెలవులు, సేవా రికార్డుల నిర్వహణకు హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్ ఉపయోగకరంగా మారిం దని కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు.

# ఇకపై టీచర్లకు బోధనేతర బాధ్యతలు ఉండవు: మంత్రి నారా లోకేష్

అమరావతి, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించి పరిష్కరిస్తున్నామని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులంతా లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై శ్రద్ధపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, మాజీ ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ సమావేశం అయ్యారు

ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారు మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడారు. గత 17నెలల్లో 423 సమస్యలను ఫ్యాప్టో ద్వారా తన దృష్టికి తెచ్చారని.. ఇందులో 200 సమస్యలు పరిష్కరించామని వివరించారు. 81 సమస్యలు పరిష్కార యోగ్యమైనవి కావని. 72 విజ్ఞాపనలు పాలసీ మేటర్స్‌కు సంబంధించినవని, 71 సమస్యలు కోర్టుల పరిధిలో ఉన్నాయని తెలిపారు. వచ్చేనెలలో మెగా పీటీఎం మినహా ఈ విద్యాసంవత్సరంలో మరే ఇతర విద్యేతర పనులు ఉపాధ్యాయులకు ఉండవని స్పష్టం చేశారు. డీఈఓ, ఎంఈఓలు కేవలం లెర్నింగ్ అవుట్ కమ్స్‌పైనే దృష్టిపెట్టా లని, వారికి సర్వీసు రూల్స్ బాధ్యతలు అప్పగించబోమని స్పష్టంచేశారు.

# బనకచర్ల, ఆల్మట్టిపై తెలంగాణ ప్రభుత్వం ఫైట్..

- **మరోసారి కేంద్రం వద్దకు మంత్రి.. పర్మిషన్లు ఇవ్వొద్దని రిక్వెస్ట్**
- **ఆరునూరైనా అడ్డుకొని తీరుతామన్న ఉత్తమ్**
- **సీఎం ఆదేశాల మేరకు ఢిల్లీకి పయనం**

ఏపీ ప్రభుత్వం నిర్మించాలనుకున్న బనకచర్ల, కర్ణాటక ప్రభుత్వం ఎత్తు పెంచాలనుకున్న ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం పోరాడుతూనే ఉన్నది. ఇప్పటికే ఎన్నో సందర్భాల్లో ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం.. తాజాగా మరోసారి ఢిల్లీలో మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ను కలిశారు. బనకచర్ల, ఆల్మట్టి అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ గా ఉన్నారు. ముందు నుంచీ ఈ రెండు అంశాలపై ఢిల్లీ స్థాయిలో ఒత్తిడి తెస్తూనే ఉన్నారు. స్వయంగా సీఎం వెళ్లి కేంద్ర మంత్రులను, సీడబ్ల్యూసీ అధికారులను సైతం కలిశారు.



**ముందు నుంచీ వ్యతిరేకమే..** గోదావరిలోని వరద జలాల వినియోగం పేరిట ఏపీ ప్రభుత్వం బనకచర్ల లింకేజీ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. ఇటీవల డీపీఆర్ తయారీకి టెండర్లను సైతం ఆహ్వానించింది. అయితే.. ఈ ప్రాజెక్టు చేపట్టడాన్ని రాష్ట్ర ప్రభుత్వం ముందు నుంచీ వ్యతిరేకి స్తూనే ఉన్నది. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రం ఎడారి అవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చారు.. ఇదే అంశాన్ని సీరియస్గా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని.. ఆర్థిక సహాయం చేయరాదని కోరారు. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజుబులిటీ రిపోర్ట్ను సబ్మిట్ చేసినప్పుడూ ప్రభుత్వం వ్యతిరేకించింది. గోదావరి వాటర్ డిస్ప్యూట్ 1980 అవార్డులో ఫ్లడ్ వాటర్ కేటాయించడానికి ఎవరికీ ఎటువంటి ఆస్కారం లేదనే విషయాన్ని ఎత్తిచూపారు. అయితే... తాజాగా ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు టర్మినల్ ఫేజ్ మార్చి, ప్రాజెక్టు పేరు మార్చి.. తిరిగి గోదావరి ఫ్లడ్ వాటర్ స్పేర్పై మరోసారి కేంద్రం వద్దకు వస్తున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. దీంతో వెంటనే సీఎం ఆదేశాల మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి పయనమయ్యారు. లిఖిత పూర్వకంగా కేంద్రమంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టు ఇల్లీగల్ అని దీనికి కేంద్ర ప్రభుత్వం అనుమ తులు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు.

**ఆల్మట్టి పైనా అల్టిమేటం..** కర్ణాటక.. తెలంగాణకు నష్టం చేకూర్చేలా ఆల్మట్టి ఎత్తు పెంచేలా నిర్ణయం తీసుకుంది. ఏకంగా కేబినెట్లో తీర్మానం చేసి ఆమోదిం చింది. అయితే.. ఆల్మట్టి డ్యాం 519 మీటర్ల కంటే ఎత్తు పెంచొద్దని సుప్రీం కోర్టులో స్టే ఉంది. దానిపై ఇంకా స్టే కొనసాగుతూనే ఉన్నది. కానీ.. కర్ణాటక ప్రభుత్వం మాత్రం జీవో ఇచ్చి ఎత్తు పెంచడానికి భూసేకరణ కోసం ప్రొసీడింగ్స్ ఇచ్చింది. ఈ విషయాన్ని సైతం రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా పరిగణిం చింది. ఈ విషయాన్ని సైతం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఇది చట్ట వ్యతిరేకమని, ఎత్తు పెంచకుండా కర్ణాటక ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.

# చొరబాటుదారుల కోసమే 'సర్'ను అడ్డుకుంటున్నరు

- **దీదీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా పరోక్ష విమర్శలు**
- **చొరబాటుదారులను కాపాడుతున్నరని మండిపాటు**
- **ప్రతి చొరబాటుదారున్ని ఏరిపారేస్తామని క్లారిటీ**



కొన్ని రాష్ట్రాలు చొరబాటుదారులను రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మండిపడ్డారు. అందుకే ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను అడ్డుకుం టున్నాయని అన్నారు. నవంబర్ 21న అమిత్ షా గుజరాత్లోని భుజ్లో జరిగిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) వజ్రోత్సవ వేడుకల్లో మాట్లాడారు.

బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేరెత్తకుండా పరోక్ష విమర్శలు చేశారు. "చొరబాటుదారులను అడ్డుకో వడం దేశ భద్రతకు ఎంతో కీలకం. అంతేకాదు.. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించేందుకు అత్య వసరం" అని పేర్కొన్నారు. కానీ దురదృష్టవశాత్తూ కొందరు సరను అడ్డుకొని, చొరబాటుదారులను కాపాడేందుకు బయలుదేరారని విమర్శించారు. కాగా, సర్ ప్రక్రియ తమ రాష్ట్రంలో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతున్నదని మమతా బెనర్జీ ఆరోపించారు. కనీస సన్నద్ధత, తగినంత ప్రణాళిక, స్పష్టమైన సమాచారం లేకుండా రాష్ట్ర పౌరులపై ఎలక్షన్ కమిషన్అధికారులు సర్ను రుద్దుతున్నారని సీఈసీకి గురువారం రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే అమిత్ వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి.

**సర్ అంటే ఓటర్ లిస్ట్ ప్యూరిఫికేషన్...** సర్ అంటే ఓటర్ లిస్ట్ ప్యూరిఫికేషన్ అని అమిత్ అన్నారు. దేశంలోకి అక్రమంగా చొరబడిన వారందరినీ ఏరిపారేస్తామని హెచ్చరించారు. ఇది మోదీ సర్కారు సంకల్పమని తెలిపారు. నేడు దేశంలోని అన్ని సరిహద్దుల వద్ద చొరబాట్లను నిరోధించడంలో బీఎస్ఎఫ్ నిమగ్నమై ఉందని వెల్లడించారు. "దేశంలోని ఏ రాష్ట్రానికి ఎవరు సీఎం కావాలి? లేదా దేశానికి ఎవరు ప్రధానమంత్రి కావాలి? అనేది భారత పౌరులు మాత్రమే తీసుకోవాల్సిన నిర్ణయం. చొరబాటుదారులకు మన ప్రజాస్వామ్య వ్యవస్థను కలుషితం చేసే, మన ప్రజాస్వామ్య నిర్ణయాలను ప్రభావితం చేసే హక్కు లేదు" అని పేర్కొన్నారు. సర్ అనేది దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఒక ప్రక్రియ అని, దేశంలోని ప్రతి పౌరుడు దీనిని సమర్థించాలని పిలుపునిచ్చారు. బిహార్ రాష్ట్రం చొరబాటుదారులకు వ్యతిరేకంగా ఉన్నదని, ఇటీవల అక్కడి ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. చొరబాటుదారులను వెనకేసుకొచ్చే పార్టీలకు ప్రజల మద్దతు ఉండదనే విషయం తెలుసుకోవాలని హెచ్చరించారు. దేశం త్వరలోనే నకల్సిజం నుంచి పూర్తి విముక్తి పొందబోతున్నదని, ఇందులో బీఎస్ఎఫ్ పాత్ర చాలా కీలకమని అభినందించారు. బీఎస్ఎఫ్ జవాన్ల ధైర్యసాహసాలకు ప్రధాని మోదీతోపాటు యావత్ దేశం సెల్యూట్ చేస్తున్నదని చెప్పారు.

# పంట నీట మునిగితే ఇకపై పరిహారం...

- **పీఎం ఫసల్ బీమా యోజనలో కొత్త రూల్**
- **జంతువుల దాడిలో పంట నష్టపోయినా వర్తింపు**
- **2026-27 ఖరీఫ్ పంట నుంచి అమలు,కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ వెల్లడి**




ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన(పీఎంఎఫ్ బీవై) కింద ఇకపై జంతువుల దాడి, వరదలు / నీట మునగడం వల్ల కలిగే పంట నష్టానికి కూడా పరిహారం అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా రైతులు చాలా కాలంగా చేస్తున్న రిక్వెస్టను పరిగణనలోకి తీసుకునిఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. ఇప్ప టిదాకా ఈ పథకంలో కేవలం ప్రకృతి వైపరీత్యాలు (కరువు, వడగండ్లు, తుఫానులు మొదలైనవి) మాత్రమే ఉండేవని, ఇప్పుడు ఈ రెండు కొత్త రకాల నష్టాలను చేర్చామని తెలిపారు. మహారాష్ట్ర నాగ్పూర్లో నిర్వ హించిన ఆగ్రోవిజన్ ఈవెంట్లో మంత్రి పాల్గొని మాట్లాడారు. "ఏనుగులు, అడవి పందులు, కోతులు వంటి జంతువుల వల్ల పంట నాశనమైతే ఇకపై బీమా వర్తిస్తుంది. భారీ వర్షాలతో పొలాలు నీట మునిగి పంట కుళ్లిపోతే లేదా దెబ్బతింటే బాధిత రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద పరిహారం చెల్లి స్తాం. 2026 ఖరీఫ్ సీజన్ (జూన్ – జులై) నుంచి అమ ల్లోకి వస్తుంది. 2025 – 26 ఖరీఫ్ సీజన్ కు ఇది వర్తిం చదు. ఇది ప్రాథమిక బీమాలో భాగంగా కాకుండా, 'యాడ్ఆన్' (అదనపు) కవరేజీగా ఉంటుంది. ఏ ఏ జిల్లాల్లో.. ఏ జంతువుల వల్ల ఎక్కువ నష్టం జరుగుతుం దో రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి నోటిఫై చేయాలి. దాని ఆధారంగానే బీమా వర్తిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచనల మేరకు ఈ రెండు రకాల పంట నష్టా లను బీమా కవరేజీలో చేర్చాం. పంట నష్టం జరిగిన 72 గంటల్లోపు రైతులు వ్యవసాయ శాఖకు లేదాబీమా కంపెనీకి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. 'క్రాప్ ఇన్సూరెన్స్ యాప్' ద్వారా నష్టపోయిన పంట ఫొటోలను జియో ట్యాగింగ్ చేసి అప్లోడ్ చేయాలి. దీని వల్ల నష్టాన్ని కరెక్టా అంచనా వేయడానికి వీలవుతుం ది" అని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

**6 శాతం పెరిగిన ఆహార ధాన్యాల ఉత్పత్తి** : 2023–24తో పోలిస్తే 2024–25లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 6 శాతం పెరిగిందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. గత 10–11 ఏండ్లలో మొత్తం ఉత్పత్తి 44 శాతం పెరిగిందని చెప్పారు. "ప్రస్తుత వాతావరణ మార్పుల కారణంగా ఎప్పుడు వర్షాలు పడుతాయో.. ఎప్పుడు కరువు వస్తుందో తెలవట్లేదు. ఈ ఏడాది వర్షాలు 5 నుంచి 6 నెలల పాటు కురిసాయి. సెప్టెంబర్లో పరదలకు చాలామంది రైతులు నష్టపో యారు. మహారాష్ట్రలో ఏనుగులు, పులులు, అడవి పందుల కారణంగా రైతులు ఎన్నో ఇబ్బందులుప డ్తున్నారు. ఫసల్ బీమా యోజన కింద పరిహారం చెల్లించాలని కోరుతూ వచ్చారు. తాజాగా ఈ తరహా నష్టానికి కూడా పరిహారం చెల్లిస్తాం. ఇండియన్ అగ్రి కల్చర్ సిస్టమ్.. సరికొత్త దిశగా అడుగులు వేస్తున్నది. ఆలోచన నుంచి ఆవిష్కరణకు, యాంత్రీకరణ నుంచిడైవర్సిఫికేషన్కు, ఇంటిగ్రేషన్ నుంచి ఇరిగేషన్కు, శాటిలైట్ నుంచి డ్రోన్లకు మన వ్యవసాయం మారు తున్నది. మోదీ నాయకత్వంలో అగ్రికల్చర్ సెక్టార్లో దూసుకుపోతున్నం" అని శివరాజ్ సింగ్ అన్నారు.

**రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యం** : ఆరెంజ్ పంట ఉత్పత్తికి నాణ్యమైన విత్తనాలు ఎంతో అవసరమని శివరాజ్సింగ్ చౌహాన్ తెలిపారు. రూ.70 కోట్లతో నాగ్పూర్లో నారింజ పంట కోసం క్లీన్ ప్లాంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించా రు. "జీనోమ్ ఎడిటింగ్ మెథడ్తో ప్రభుత్వం రెండు రకాల ధాన్యాలను విజయవంతంగా ఉత్పత్తి చేసింది. రైతుల ఆదాయం రెట్టింపు చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. భూసార పరీక్షలు, నాణ్యమైన విత్తనాలు అం దజేయడంపై ఐసీఏఆర్ సైంటిస్టులు దృష్టిపెట్టాలి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలంటే పండ్లు, కూరగాయ పంటలు సాగు చేయాలి. సాగు ఖర్చులు తగ్గించుకునేందుకు యాంత్రీకరణ, డ్రిప్ ఇరిగేషన్ను అడాప్ట్ చేసుకోవాలి. ఎన్నో ప్రైవేటు సెక్టార్ కంపెనీలు సాగుకు అవసరమైన యంత్రాలను తయారు చేస్తున్నాయి. వాటిని సబ్సిడీ కింద అందుబా టులో ఉంచాయి" అని శివరాజ్సింగ్ తెలిపారు.

# ప్రైవేట్ కాలేజీల్లో పీజీ మెడికల్ అడ్మిషన్లకు,రిజర్వేషన్లు వర్తించవు

## అక్టోబర్ నోటిఫికేషన్ ప్రకారమే ప్రవేశాలు కల్పించాలి: హైకోర్టు

ప్రైవేట్, అన్ఎయిడెడ్,మైనారిటీ, నాన్మైనారిటీ మెడికల్ కాలేజీల్లో పీజీ మెడికల్, డెంటల్ కోర్సుల అడ్మిషన్ల కోసం మేనేజ్మెంట్ కోటాలో స్థానికులకు 85 శాతం, ఆల్ ఇండియాకు 15 శాతం రిజర్వేషన్లు వర్తించవని హైకోర్టు శుక్రవారం తీర్పు ఇచ్చింది. ప్రస్తుత అక డమిక్ ఇయర్ అడ్మిషన్లకు ప్రభుత్వం ఇటీవల సవరించిన నిబంధనలు వర్తించవని తెలిపింది. అక్టోబర్ నోటిఫికేషన్ ప్రకారమే ప్రవేశాలు కల్పించా లని పేర్కొంది. బెంగళూరు, రాజస్తాన్, తిరుపతికి చెందిన అభ్యర్థులు మేనేజ్మెంట్ కోటాలోని పీజీ మెడికల్, డెంటల్ అడ్మిషన్లకు సంబంధించిన ప్ర భుత్వ నిర్ణయాన్ని (జీఓ 200, 201) సవాల్ చేశారు. నవంబర్ 3న జారీ చేసిన ఈ జీఓలు ప్రస్తుత అడ్మిష న్ ప్రక్రియకు వర్తించవని పిటిషన్లలో తెలిపారు. దీన్ని చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్లతో కూడిన బెంచ్ నవంబర్ 21న విచారించింది. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదిస్తూ..అక్టోబర్ 4న కాళోజీ మెడికల్ వర్సిటీ పీజీ మెడికల్ అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేసి ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు.

అనంతరం ప్రైవేట్, అన్ఎయిడెడ్, మైనారిటీ, నాన్మైనారిటీ కాలేజీల్లో మేనేజ్మెంట్ కోటా సీట్లకు సంబంధించి నిబంధన లు సవరించడం ద్వారా ఇతర రాష్ట్రాల అభ్యర్థులకు




నష్టం జరుగుతోందని చెప్పారు. స్థానికత ఆధారంగా సీట్ల కేటాయింపు ఎంబీబీఎస్ స్థాయికి మాత్రమే వర్తి స్తుందని వాదించారు. ఈ రిజర్వేషన్లతో ప్రత్యేకంగా బయటి రాష్ట్రాల అభ్యర్థులకు అవకాశాలు తగ్గుతాయ న్నారు. వాదనలు విన్న బెంచ్.. ప్రస్తుత అడ్మిషన్లకు ఈ రిజర్వేషన్ నిబంధనలు వర్తించవని మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో4 వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వానికి, కాళోజీ వర్సిటీకి, ఆ తరువాత రిప్లై కౌంటర్లు దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. విచారణను జనవరి 19కి వాయిదా వేసింది.

# ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాల్సిందే

## ఉట్నూరు 'ధర్మయుద్ధం బహిరంగ సభ నించి ఆదివాసీ నేతల డిమాండ్

ఆదిలాబాద్: లంబాడ్లను ఎస్టీ జాబితా. నుంచి తొలగించాలని ఆదివాసీ నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని తొమ్మిది తెగల ఆదివాసీ సంఘాల సమన్వయ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 23న ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో 'ధర్మయుద్ధం' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించారు. దీనికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి భారీసంఖ్యలో ఆదివాసీలు తరలివచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి ఆదివాసీ ప్రతి నిధులు హాజరయ్యారు. సభలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు (కాంగ్రెస్) మాట్లాడు అస్తిత్వానికి జరుగుతున్న నష్టాన్ని రాజకీయాలకతీతంగా పరిష్కరించుకోవాల్సిన అవసరముందని చెప్పారు. సభకు హాజరు కాలేదనే నెపంతో గతంలో ఉద్యమం కోసం పనిచేసిన ఆదివాసీ నేతలను విమ ర్శించటం సరికాదన్నారు. ఆదివాసీల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని తెలిపారు. అంతకుముందు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి (భారాస) మాట్లాడుతూ ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని... వారిని మభ్యపెట్టి ఉద్యమాలు నిర్వహించిన కొంతమంది నేతలు ఇప్పుడు ముఖం చూపించటం లేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చటంతోనేచారు. లంబాడలను ఎస్టీ జాబితా నుంచి తొలగించా లని, అక్రమ ధ్రువపత్రాల ద్వారా ప్రభుత్వ ఫలాలు పొందుతున్నవారిపై విచారణ చేపట్టటం తదితర 11 తీర్మానాలను సభలో ఆమోదించారు. తుడుందెబ్బ రాష్ట్ర నేతలు మైపతి, అరుణ్ కుమార్, గోడం గణేశ్, గిరిజన కోఆపరేటివ్ సంస్థ చైర్మన్ తిరుపతి తదిత రులు పాల్గొన్నారు. బహిరంగ సభ నిర్వహణ తీరును శాంతిభద్రతల డీజీ మహేశ్ కుమార్ భగవత్ పరిశీలించగా, మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్రెడ్డి, ఐపీ ఎస్ అధికారులు అఖిల్ మహాజన్, గౌస్ ఆలం. కాజల్ సింగ్ నేతృత్వంలో బందోబస్తు ఏర్పాట్లను. పర్యవేక్షించారు..

# మెదక్ లో క్యాన్సర్ ఆస్పత్రి

- రూ:69.59లక్షలతో క్యాన్సర్ వైద్య సేవలకు బస్సు
- ప్రభుత్వ పథకాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం
- అధికారులు సమన్వయంతో పనిచేయాలి ఉమ్మడి జిల్లా అభివృద్ధి నా లక్ష్యం
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై నిరంతర పర్యవేక్షణ అవసర మని మెదక్ ఎంపీ మాధవనేని రఘున ందర్రావు పేర్కొన్నారు. నవంబర్ 18న మెదక్ కలెక్టరేట్లో జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ రఘునందన్రావు అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, డిఆర్ఓ భుజంగరావు, డిఆర్డిఓ శ్రీనివాసరావు జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావే శంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతి, పథ కాల అమలులో ఎదురయ్యే సమస్య లు, వాటి పరిష్కారం, బడ్జెట్ వినియో గం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, నిధు ల వినియోగం తదితర అంశాలపై సమీ క్షించారు. గత సమావేశంలో చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యల పై చర్చ జరిగింది. జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పథకాలు వ్యవసాయ, విద్య, ఆర్ అండ్ బి, పీఎంఏవై, జాతీయ గ్రామీణ జీవనోపాధి, రహదారి అభివృ ద్ధి, ఇతర సంక్షేమ పథకాలు, సమర్థ సమర్థ వంతమైన అమలు, ప్రజలకు లబ్ధిచే కూరే విధంగా కార్యక్రమాలు తీర్చిది ద్దాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల పై ఫీల్డ్ లెవల్ మానిటరింగ్ పెంచాలని, ప్రయోజ నాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని చర్చించారు. సమావే శములో చర్చించిన నూతన అంశాలు, పరిష్కరించాల్సిన సమస్య లు, శాఖల సూచనలు తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని బాధ్యత వహించే అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. సమావేశ వివరాలకు సంబం ధించిన ప్రొసీడింగ్స్ అధికారిక వెబ్సై ట్లో పొందుపరిచేలా చర్యలు తీసుకో వాలన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న నేషనల్ హైవే అంశాలు, అటవీ శాఖ అనుమతులు నర్సాపూర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేషనల్ హైవే 765 డిజి రోడ్డుకు సంబంధించి, గుమ్మ డిదల, నర్సాపూర్ ఎలివెంటల్ క్యారి డార్ డిపిఆర్ సంబంధించి చర్చించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల గూర్చి సమాచారం ఇవ్వకపోవడం ప ట్ల జిల్లా వ్యవసాయ అధికారి పై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్
మున్సిపల్ కమిషన్ పట్టణంలో సరిగ్గా విధులు నిర్వర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ స్టేడియం నుంచి రైల్వే స్టేషన్ వరకు లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రజల్లో క్యాన్సర్ పట్ల అవగాహన పెంపొందించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇందులో భాగంగా మెదక్ లో నూతన క్యాన్సర్ హాస్పిటల్ ను నిర్మాణం చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో 1000 గజాల స్థలం ఏర్పాటు చేసే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కొత్త పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా దిశ కమిటీలో చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ సంస్థల యాజమాన్యాన్ని ఒప్పించి మొట్టమొదటిసారిగా దేశంలో

నే ఏ జిల్లాలో ప్రారంభం కాని విధంగా మెదక్ జిల్లాలో 1000 గజాల స్థలంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మించి క్యాన్సర్కు చికిత్సలు అందించే విధంగా జిల్లా కలెక్టర్ చొరవతో త్వరితగతిన ఈ కార్య క్రమం ముందుకు పోతుంద న్నారు.

దేశంలోనే 736 జిల్లాలో ఎక్కడా ప్రారంభం కానీ ప్రిలిమినరీ క్యాన్సర్ టె స్టింగ్ మెదక్లో ప్రారంభం కావడం శుభపరిణామంగా పేర్కొన్నారు. జిల్లాలు ప్రతి వారం మండల కేంద్రంలో క్యా న్సర్ ప్రిలిమినరీ పరీక్షల కొరకు ఒక బస్సుతయారు చేస్తున్నట్లు భారత్ రాజ్ నిక్ సంస్థ ముందుకు వచ్చిందని బిడిఎల్ పటాన్చెరువు వారు ఒక బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి సిఎస్ఆర్ నిధులు కింద లెటర్ అందజేయడం జరిగిందన్నారు.

ఈ బస్సు ద్వారా ప్రతి మండల కేంద్రంలో హై స్కూల్ ఆవరణలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు లు ఏర్పాటు చేసి చికిత్స చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దాదాపు రూ.69 లక్షల 59 వేలతో భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థలు బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపా రు. తన కూతురు స్వయానా డాక్టర్ కావడంతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ కు వైద్య సేవలు అందిస్తుందని తెలి పారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లా డుతూ. దిశ మీటింగ్లో చర్చిం చిన అంశా లను, సమస్యలను అధికా రులు పష్క రించాలని తెలిపారు. డిఆర్ఓ భుజం గ రావు, డిఆ ర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 30 రోజులు చక్కెర తినడం మానేస్తే ఏమౌతుందో తెలుసా ? మీ బాడీలో జరిగే మార్పులివే...




ఈ రోజుల్లో ఆరోగ్య అవగాహన పెరుగుతోంది. ప్రజలు తమ ఆహారాన్ని మెరుగు పరచుకోవడానికి కొత్త పద్ధతులను అవలంబిస్తున్నారు. అలాంటి ఒక ప్రయత్నం 30డేస్ నో షుగర్ ఛాలెంజ్. ఈ నో షుగర్ ఛాలెంజ్లో భాగంగా 30 రోజుల పాటు చక్కెరను పూర్తిగా తగ్గించడం లేదా మానేయటం చేస్తారు. శరీరాన్ని చక్కెర వ్యసనం నుండి విముక్తి చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఈ ఛాలెంజ్ లక్ష్యం. ఈ ఛాలెంజ్ను ఎలా పూర్తి చేయాలో, దాని ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..నో షుగర్ ఛాలెంజ్ ఒక డీటాక్స్ ప్రోగ్రామ్. దీనిలో 30 రోజుల పాటు చక్కెర కలిగిన ఆహారాలు, పానీయాలకు దూరంగా ఉండాలి. ఇందులో తెల్ల చక్కెర మాత్రమే కాకుండా, చక్కెర కలిగిన ప్రాసెస్ చేసిన ఆహారాలు, శీతల పానీయాలు, ప్యాక్ చేసిన జ్యూస్లు, స్వీట్లను కూడా నివారించాలి. చక్కెర ప్రతికూల ప్రభావాల నుండి శరీరాన్ని రక్షించడం, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం ఈ ఛాలెంజ్ లక్ష్యం. చక్కెర లేని ఆహారాన్ని 30 రోజుల పాటు తినడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గుతుంది. చక్కెర తినకపోవడం వల్ల జీర్ణాశయంలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది.30 రోజుల పాటు చక్కెరకు దూరంగా ఉండటం వల్ల ఫుడ్ క్రేవింగ్స్ తగ్గుతాయి. దీని వల్ల ఫాస్ట్‌ఫుడ్, చిరుతిళ్లు తక్కువ తింటారు. మంచి ఫుడ్ తినేందుకు అవకాశం లభిస్తుంది. 30 రోజుల పాటు షుగర్ మానేయటం వల్ల ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎనర్జీ లెవెల్స్ పెరుగుతాయి. అలసట తగ్గుతుంది. 30 రోజుల పాటు చక్కెరకు దూరంగా ఉంటే మనం తీసుకునే కేలరీలు తగ్గుతాయి. ఫుడ్ క్రేవింగ్స్ తగ్గుతాయి. ఈ రెండిటీ వల్ల వేగంగా బరువు తగ్గుతారు. చక్కెర కలిగిన ఆహారాలకు దూరంగా ఉండటం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి.30 రోజుల పాటు షుగర్‌కు దూరంగా ఉండటం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మొటిమలు, మచ్చలు తగ్గుతాయి. అందం పెరుగుతుంది. దంతాల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. చిగుళ్లు బలంగా మారుతాయి. నోటి దుర్వాసన సమస్య కూడా తగ్గుతుంది. ఇలా నెల రోజుల పాటు చక్కెర లేని ఫుడ్స్ తీసుకోవడం వల్ల బాడీలో షుగర్ లెవెల్స్ అదుపులోకి వస్తాయి. దీని వల్ల రాత్రిపూట నిద్రబాగా పడుతుంది. నిద్రలేమి సమస్యలు ఉండవు.

# తులం బంగారం, మహిళలకు రూ.2500 పథకంపై మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు..




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన తులం బంగారం, మహిళలకు రూ.2500 పథకంపై మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేయకుంటే.. వాటికి వడ్డీలు కట్టేది లేకుంటే.. ఈ పథకాలను ఈజీగా అములు చేసేవే అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన తులం బంగారం, మహిళలకు రూ.2500 పథకంపై మంత్రి జూపల్లి కీలక వ్యాఖ్యలు చేశారు. నవంబర్ 22న పెద్దకొత్తపల్లిలో ఇందిరా మహిళ శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. మహిళలకు చెక్కులు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..తులం బంగారం, రూ.2500 పెన్షన్లు ఏమయ్యా యని కొందరు మాట్లాడుతున్నారని అన్నారు.ప్రభుత్వంపై అప్పుల భారం పెరిగిన కారణంగా వీటిని అమలు చేయడం కాస్తా ఇబ్బందిగా మారిందన్నారు. త్వరలోనే వీటిని అమలు చేస్తామన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలకు ఇచ్చే లక్ష రూపాయలకే ప్రభుత్వానికి రూ. 4వేల కోట్ల ఖర్చు అవుతోంది.. దానికి పాటు తులం బంగారం కూడా మరో లక్ష రూపాయలు ఖర్చు అవుతుంది. దీంతో ప్రభుత్వంపై మొత్తంగా మరో 4వేల కోట్ల ఖర్చు అవుతుంది. అలాగే మహిళలకు రూ.2500 పథకం అమలు చేయాలంటే రూ.10000 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ రెండు పథకాలకు సుమారుగా 15వేల కోట్లు ఖర్చు అవుతుందన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం అప్పు తెచ్చి వడ్డీ కడుతోందని.. ప్రభుత్వం ప్రతి ఏడాదికి గత ప్రభుత్వం తెచ్చిన అప్పుల వడ్డీలకే రూ.75 వేల కోట్లు కడుతుందన్నారు. అప్పుడు ఇంతలా అప్పులు చేయకుంటే.. వాటికి ఇప్పుడు వడ్డీలు కట్టేది లేకుంటే ఈ పథకాలు అమలు చేసేటివేగా అని చెప్పుకొచ్చారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా మేము ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నాం అన్నారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

## హోం మంత్రి వంగలపూడి అనిత

అమరావతి : రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో కృషి చేస్తున్నదని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలోని కార్యాలయంలో హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్, స్పెషల్ సెక్రటరీ విజయ్‌కుమార్, పీటీవో ఎస్పీతో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలోని శాంతి, భద్రతల పరిస్థితులు, నేర నియంత్రణ, టెక్నాలజీ వినియోగం, పోలీసు విభాగానికి అవసం ౕమైన వనరులపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ నేర నియంత్రణకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వసతుల విషయంలో ప్రభుత్వం రాజీ పడదని తెలిపారు. త్వరలోనే అన్ని పోలీసు స్టేషన్లకు కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని ఆమె వెల్లడించారు.

# తెలంగాణ రాష్ట్ర గురుకుల ఉద్యోగులకు 'ఉపశమనం' ఎప్పుడో ?

- జీఓ 317 వల్ల నష్టపోయిన వారికి డిప్యుటేషన్లు ఇచ్చే పరిస్థితి లేదంటున్న సొసైటీలు
- కొత్త నియామకాలు, బదిలీల వల్ల ఖాళీలు లేవంటున్న ఉన్నతాధికారులు
- సొంత జిల్లాల్లో డిప్యుటేషన్ వస్తుందనుకున్న ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ
- త్వరలో ఆందోళన బాట.. ఒకట్రెండు రోజుల్లో మంత్రులకు ఫిర్యాదు చేసే యోచన




హైదరాబాద్: గురుకుల విద్యాసంస్థల్లో జీఓ 317 ద్వారా నష్టపోయిన ఉద్యోగులకు ఇప్పట్లో ఉపశమనం కలిగే పరిస్థితి కనిపించడం లేదు. డిప్యుటేషన్ పద్ధతిలో గరిష్టంగా మూడేళ్లపాటు నష్టపోయిన ఉద్యోగులకు ఉపశమనం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలు ఉద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తున్నాయి. కానీ గురుకుల విద్యాసొసైటీల్లో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొంది. గిరిజన గురుకుల సొసైటీ దరఖాస్తులు స్వీకరించి ఈ ప్రక్రియను అటకెక్కించగా ఎస్సీ, బీసీ, మైనారిటీ గురుకుల సొసైటీలు మాత్రం కనీసం దరఖాస్తులు సైతం స్వీకరించలేదు. ఖాళీలు లేవనే సాకుతో ఈ ప్రక్రియను ప్రారంభించకుండా చేతులెత్తేశాయి. సొసైటీల వైఖరిపై గురుకుల ఉద్యోగులు మండిపడుతున్నారు. ఈ అంశంపై గురుకుల ఉద్యోగ సంఘాలు ఇప్పటికే సంక్షేమ శాఖల కార్యదర్శులకు ఫిర్యాదు చేశాయి.

**నాలుగున్నర వేల మంది...** రాష్ట్రంలో నూతన జోనల్ విధానం అమల్లోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల విభజన చేపట్టింది. స్థానికత ఆధారంగా ఉద్యోగుల కేటాయింపులు చేసినప్పటికీ అందులో సీనియారిటీకి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల స్థానికులైనా కొందరిని ఇతర ప్రాంతాలకు కేటాయించింది. దీనివల్ల ఐదు గురుకుల సొసైటీల పరిధిలో సుమారు 4,500 మంది టీచర్లు, బోధనేతర సిబ్బంది నష్టపోయినట్లు ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు. జీఓ 317 ద్వారా అన్యాయం జరిగినందుకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు జరగడంతో అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ అమల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ 317 బాధితులకు ఉపశమన ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తిరిగి కేటాయింపులు చేసే బదులు వారిని సొంత ప్రాంతంలో డిప్యుటేషన్పై పంపేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో అన్ని ప్రభుత్వ శాఖలు బాధిత ఉద్యోగుల నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించాయి. కానీ గురుకుల సొసైటీల్లో గిరిజన గురుకుల సొసైటీ మాత్రమే దరఖాస్తులు స్వీకరించగా... ఎస్సీ, బీసీ, మైనారిటీ గురుకుల సొసైటీలు దరఖాస్తుల ఊసే ఎత్తలేదు. ప్రస్తుతం ఇతర ప్రభుత్వ శాఖలు డిప్యుటేషన్ ప్రక్రియను ముమ్మరం చేశాయి. కానీ గురుకుల సొసైటీల్లో కదలిక లేకపోవడంతో ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఖాళీల లభ్యత లేనందునే ఈ ప్రక్రియ చేపట్టలేదని గురుకుల సొసైటీలు చెబుతున్నాయి. నూతన నియామకాలు, బదిలీల ప్రక్రియతో చాలాచోట్ల గురుకుల పాఠశాలల్లో ఖాళీలు భర్తీ అయ్యాయని... ఈ పరిస్థితుల్లో దరఖాస్తులు స్వీకరించినా ప్రయోజనం ఉండదనే భావన అధికారుల నుంచి వ్యక్తమవుతోంది. మరోవైపు సొసైటీల ఉద్యోగులు ఆందోళనకు దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఉద్యోగులు... ఒకట్రెండు రోజుల్లో మంత్రులకు ఫిర్యాదులు చేసి ఆపై ఆందోళనబాట పట్టనున్నారు.

# వామ్మో.. మెదడు తినే అమీబా.. !

## ఎలా, ఎందుకు సోకుతుంది ? ఏం చేయాలి ?

మీరు కేరళ లేదా శబరిమలకు వెళ్తున్నారా ? అయితే తస్మాత్ జాగ్రత్త..!! ఎందుకంటే పంబానదిలో గానీ, చుట్టు పక్కల సరస్సుల్లో, జలాశయాల్లో గానీ స్నానమాచరిస్తే 'మెదడు తినే' అమీబా బారిన పడే అవకాశం ఉందని కేరళ ప్రభుత్వం ఇటీవల హెచ్చరిక జారీ చేసింది. కర్ణాటక సహా ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేరళ వెళ్లకపోవడం మంచిదని సూచిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అసలు ఈ బ్రెయిన్ ఈటింగ్ అమీబా ఏమిటి ? ఎలా సోకుతుంది ? అది ప్రాణాంతకమా? సోకితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వంటి సందేహాలను నివృత్తి చేసుకునే ప్రయత్నం చేద్దాం.ఇటీవల యాత్రికుల్లో, మూడేండ్ల వయసు పిల్లల్లో బ్రెయిన్ ఈటింగ్ అమీబా లక్షణాలు కనిపించినట్టు కేరళ హెల్త్ మినిస్ట్రీ పేర్కొన్న నేపథ్యంలో జాగ్రత్త పదాల్సిన అవసరం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. నిజానికి ఇది వైరస్ కాదు. నేగ్గేరియా ఫౌలేరి అనే బ్రెయిన్ ఈటింగ్ అమీబా. 2025లో కేరళలో ఈ కేసులు పెరిగాయి. సెప్టెంబర్ మధ్య నాటికి 69 కేసులు, 19 మరణాలు సంభవించాయి. ముఖ్యంగా ఉత్తర కేరళ జిల్లాల్లో, శబర్ మల పంబానది వంటి ప్రదేశాల్లో బ్రెయిన్ ఈటింగ్ అమీబా కనిపిస్తు న్నట్టు నివేదికలు పేర్కొంటున్నాయి. సంబా సది సహా, ఇక్కడి నదులు, సరస్సులు, జలాశయాల్లోని వెచ్చని (25-46°C) నీటి మూలాలు, ముప్రహూమ్ వ్యవసాయం వల్ల కలుషితం వంటివి ఈ అమీబాకు కేంద్రంగా ఉంటున్నాయి. దీంతో అక్కడి జలాశయాల్లో స్నానం చేయడం వల్ల బ్రెయిన్ ఈటింగ్ అమీబా సోకే అవకాశం ఉంది. ఇది శరీరంలోకి ప్రవే శించి అమీబిక్ మెనింగో ఎన్సెపలై టిస్ (PAM) అనే రక్తాశ్రమ (Blood disorder) 50 స్తుంది. ఇది 97-99% మరణాలకు దారితీస్తుంది. ఎందుకంటే దీనికి పూర్తిస్థాయి చికిత్స లేదు.

**లక్షణలు ఏలా ఉంటాయి..** మెదడు తినే అమీబా సోకిన 1-9 రోజుల తర్వాత (సాధారణంగా 5 రోజులు) లక్షణాలు మొదలవుతాయి. మొదటి దశలో అంత ప్రభావం కనిపించదు. కానీ త్వరగా తీవ్ర రూపం దాల్చుతుంది. దీంతో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, ముక్కులో శ్వాసకు ఆటంకం ఏర్పడిన ఫీలింగ్ కలుగుతుంది. వాంతులు, మెడ నొప్పి మెడ భాగంలో మంట(నెక్ స్టిఫ్ నెస్), కమ్ఫ్యూజన్, జ్ఞాపకశక్తి తగ్గడం వంటివి సంభవిస్తాయి. నిర్లక్ష్యం చేస్తే బాధితులు కోమాలోకి వెళ్లి 5 నుంచి 7 రోజుల్లో మరణం సంభవిస్తుంది. ఇది బ్యాక్టీరియల్ మెనంజైటిస్ లాగా కనిపిస్తుంది. కానీ చాలా త్వరగా ప్రోగ్రెస్ అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.మెదడు తినే అమీబా




ప్రమాదకరం. కానీ ఇది మనుషుల మధ్య ఒకరి నుంచి మరొక టెక్ వ్యాప్తి చెందదు. వెచ్చటి లక్షణాలు కలిగిన నదులు, చెరువులు, పూల్స్, వాటర్ ఫాల్లో స్విమ్మింగ్ చేయడం. మునగడం ద్వారా అది ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇక అక్కడ మంచి ఓల్ఫక్టరీ నరాల ద్వారా మెదడుకు చేది, మెదడు కణాలను చంపుతుంది. తాగేనీటి ద్వారా సోకదు. కానీ కలుషిత నీటితో ముక్కును వాష్ చేయడం వల్ల సోకవచ్చు.

**ఏలా సోకుతుంది** : మెదడు తినే అమీబా సోకిన 1-9 రోజుల తర్వాత (సాధారణంగా 5 రోజులు) లక్షణాలు మొదలవుతాయి. మొదటి దశలో అంత ప్రభావం కనిపించదు. కానీ త్వరగా తీవ్ర రూపం దాల్చుతుంది. దీంతో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, ముక్కులో శ్వాసకు ఆటంకం ఏర్పడిన ఫీలింగ్ కలుగుతుంది. వాంతులు, మెడ నొప్పి మెడ భాగంలో మంట(నెక్ స్టిఫ్ నెస్), కమ్ఫ్యూజన్, జ్ఞాపకశక్తి తగ్గడం వంటివి సంభవిస్తాయి. నిర్లక్ష్యం చేస్తే బాధితులు కోమాలోకి వెళ్లి 5 నుంచి 7 రోజుల్లో మరణం సంభవిస్తుంది. ఇది బ్యాక్టీరియల్ మెనంజైటిస్ లాగా కనిపిస్తుంది. కానీ చాలా త్వరగా ప్రోగ్రెస్ అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.మెదడు తినే అమీబా సోకిన 1-9 రోజుల తర్వాత (సాధారణంగా 5 రోజులు) లక్షణాలు మొదలవుతాయి.

మొదటి దశలో అంత ప్రభావం కనిపించదు. కానీ త్వరగా తీవ్ర రూపం దాల్చుతుంది. దీంతో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, ముక్కులో శ్వాసకు ఆటంకం ఏర్పడిన ఫీలింగ్ కలుగుతుంది. వాంతులు, మెడ నొప్పి మెడ భాగంలో మంట(నెక్ స్టిఫ్ నెస్), కమ్ఫ్యూజన్, జ్ఞాపకశక్తి తగ్గడం వంటివి సంభవిస్తాయి. నిర్లక్ష్యం చేస్తే బాధితులు కోమాలోకి వెళ్లి 5 నుంచి 7 రోజుల్లో మరణం సంభవిస్తుంది. ఇది బ్యాక్టీరియల్ మెనంజైటిస్ లాగా కనిపిస్తుంది. కానీ చాలా త్వరగా ప్రోగ్రెస్ అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**లక్షణాలు ఏలా ఉంటాయి** : మెదడు తినే అమీబా సోకిన 1-9 రోజుల తర్వాత (సాధారణంగా 5 రోజులు) లక్షణాలు మొదలవుతాయి. మొదటి దశలో అంత ప్రభావం కనిపించదు. కానీ త్వరగా తీవ్ర రూపం దాల్చుతుంది. దీంతో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, ముక్కులో శ్వాసకు ఆటంకం ఏర్పడిన ఫీలింగ్ కలుగుతుంది. వాంతులు, మెడ నొప్పి మెడ భాగంలో మంట(నెక్ స్టిఫ్ నెస్), కమ్ఫ్యూజన్, జ్ఞాపకశక్తి తగ్గడం వంటివి సంభవిస్తాయి. నిర్లక్ష్యం చేస్తే బాధితులు కోమాలోకి వెళ్లి 5 నుంచి 7 రోజుల్లో మరణం సంభవిస్తుంది. ఇది బ్యాక్టీరియల్ మెనంజైటిస్ లాగా కనిపిస్తుంది. కానీ చాలా త్వరగా ప్రోగ్రెస్ అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి** ? కేరళ ప్రభుత్వం, CDC గైడ్లైన్స్ ప్రకారం.. బ్రెయిన్ రుటింగ్ అమీబా వార్మ్ వాటర్ ఉండే నదులు, సరస్సులు, పూల్స్‌లో ఉంటుంది. సాధారణంగా ఇవన్నీ ఉదయంపూట వెచ్చని వెదర్ను కలిగి ఉంటాయి. ముఖ్యంగా వెచ్చ ధనం 25-46°C వద్ద ఉంటే బ్రెయిన్ ఈటింగ్ అమీబా ఉన్నట్టే. కాబట్టి ఇ లాంటి జలాశయాల్లో మునగడం, ఈతకొట్టడం, స్నానం చేయడం చేయవద్దు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో స్నానం చేస్తే నోస్ క్లిప్ లేదా ముక్కు మూసుకొని చేయాలి. ప్రధానంగా నీరు నోటిలోకి, ముక్కులోకి వెళ్లకుండా జాగ్రత్త పడాలి.

## రైల్వే ప్రయాణికులకు శుభవార్త..

# తెలంగాణలో మరో కొత్త రైల్వే స్టేషన్ అందుబాటులోకి..


సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్న భక్తులకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుభవార్త తెలిపారు. ఆలయం సమీపంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన రైల్వే స్టేషన్ పనులు 96 శాతం పూర్తయ్యాయని ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పనులు చివరి దశలో ఉన్న ఈ స్టేషన్, అతి త్వరలో ఆధునిక సౌకర్యాలతో భక్తులకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల నుంచి నిత్యం వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఈ రైల్వే స్టేషన్ ద్వారా ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. ఈ నిర్మాణం వలన ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడుతుంది.తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం, కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు కేంద్ర ప్రభుత్వం ఓ తీపి కబురు అందించింది. భక్తుల సౌకర్యార్థం, ప్రత్యేకంగా నిర్మిస్తున్న కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ పనులు చివరి దశకు చేరుకున్నాయని.. అతి త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు.సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఈ శుభవార్తను పంచుకున్న కిషన్‌రెడ్డి.. సిద్దిపేట జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ నూతన రైల్వే స్టేషన్ పనులు 96 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి.. ఆధునిక సౌకర్యాలతో ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడానికి రైల్వే శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సాధారణంగా హైదరాబాద్ సహా వివిధ




ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు మల్లన్న దర్శనం కోసం కొమురవెల్లికి ప్రయాణిస్తుంటారు. అయితే.. సమీపంలో రైల్వే స్టేషన్ లేకపోవడంతో, వారు బస్సు లేదా ఇతర రహదారి మార్గాలపై ఆధారపడాల్సి వచ్చేది. దీని వల్ల ప్రయాణ ఖర్చు, సమయం, శ్రమ అధికమయ్యేది.కొమురవెల్లి మల్లన్న రైల్వే స్టేషన్ నిర్మాణం పూర్తయితే.. భక్తులు నేరుగా రైలు ద్వారా ఆలయానికి చేరుకునే సౌలభ్యం లభిస్తుంది. దీనితో వారి ప్రయాణ కష్టాలు తీరడమే కాకుండా.. ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు, పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ఊతం లభించనుంది. భక్తుల సుదీర్ఘ కల అయిన ఈ రైల్వే స్టేషన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలోని ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యం కలిగిన ప్రదేశాల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయాలనే కేంద్ర ప్రభుత్వ కట్టుబాటుకు ప్రతిబింబంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# స హ చట్టం దరఖాస్తుదారుల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే

## దరఖాస్తుదారులపై దావాలు గాని ప్రాసిక్యూట్ గాని చేయకూడదు.




సమాచార హక్కు చట్టం అమలుకోసం కృషి చేస్తున్న కార్యకర్తలపై బెదిరింపులు, భౌతిక దాడులు, వేధింపులకు పాల్పడితున్న అవినీతి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు పోలీసు కమీషనర్లకు ?? సుపరిండెంట్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలు మెమో.నెం.30886/2010 సంవత్సరం 30.10.2010వ తేదీన జారీ చేయడం జరిగింది. జిల్లా ఉన్నత అధికారులైన కలెక్టరు సువరిండెంట్ అఫ్ పోలీసులు సమాచార దరఖాస్తు దారులపై దాడులు జరిగితే సంబంధిత ఘటనలపై ప్రత్యేక దృష్టి పెట్టి నేరస్తులపై కఠినచర్యలు తీసుకోవాలని ఉత్తర్వులతో పేర్కొనడం జరిగింది. కొంతమంది అధికారులు, ఉద్యోగులు చేసిన అవినీతి బయట పడుతుందని భావనతో సమాచార దరఖాస్తుదారుల/స హ చట్టం కార్యకర్తల మీద బెదిరింపులు, భౌతిక వేధింపులకు దాడులు. పాల్పుడుతున్నారు. సమాచారం దరఖాస్తుదారుల మీద దాడులకు పాల్పడిన / పాల్పడుతరాని సందేశం వస్తే దరఖాస్తుదారులు పోలీసు స్టేషన్లలో పిర్యాదు చేయవచ్చు. పోలీసులు ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులల్లో పేర్కొన్నారు. ఇలాంటి సంఘటన సంబంధించిన కేసుల్లో జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, పోలీసు సువరిండెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సహ చట్టం కార్యకర్తలకు రక్షణ కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం అవుతున్నదని ఆక్టివిస్ట్ ల అభిప్రాయం. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 21 కింద చట్టంరూపొందించిన రూల్స్ ప్రకారం దరఖాస్తు చట్టాన్ని మంచి కోసం వినియోగించు,చట్టం అమలు కోసం కృషి చేస్తున్న దరకాస్తుదారుల కార్యకర్తల పై ఎలాంటి దావాలు వేయడం గాని, ప్రాసిక్యూట్ చేయడం గాని కుదరదు. సమాచార హక్కు చట్టం దరకాస్తుదారుల కార్యకర్తల పై తెలిపిన చర్యలు తీసుకునే అధికారం సమాచార కమీషన్కు లేదని ఢిల్లీ హైకోర్టు డబ్ల్యూ, పిసి) నెం.5688/2010 మరియు సి. ఎం.నెం 11183/2010 కేసులో 12.01.2011 తీర్పును ఇచ్చింది. కావున ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని అందరు. ఉపయోగించుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగుతున్న అవినీతి అక్రమాల నిర్మూలన కోసం కృషి చేసి చట్టాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విదంగా ఇలాంటి ప్రత్యేక సమాచారం గురించి అందరిలోనూ అవగాహన పెంచే విదంగా తగిన చర్యలు తీసుకునే అవసరం ఎంతైనా ఉంది.

# కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

## రాష్ట్రానికి సంబంధించి పలు ప్రాజెక్టులపై చర్చించిన మంత్రి

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన విధంగా పూర్తి సహకారం అందించాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కలిశారు. పారిశ్రామిక లాజిస్టిక్‌లను బలోపేతం చేయడానికి, రాష్ట్ర ప్రధాన పారిశ్రామిక పార్కుల పోటీ తత్వాన్ని పెంచడానికి ఓర్వకల్, శ్రీ సిటీ వద్ద రైల్వే సైడింగ్‌ల విషయంపై ఆయనతో చర్చించినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ పేర్కొన్నారు.

అంతే కాకుండా కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు, వ్యాపార వర్గాలకు రైలు సౌకర్యం ఉండటం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయనకు వివరించినట్లు తెలిపారు.

దీనిపై కర్నూలు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ విషయంపై కూడా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. వీటన్నింటినీ పరిశీలించి తగు విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# ఆడ బిడ్డలకు చీర కాదు.. సారె పెడుతున్నం

- మహిళలందరూ మా వెంటే ఉన్నరు: మంత్రి శ్రీధర్ బాబు
- ఎవరెన్ని విమర్శలు చేసినా జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ కే పట్టం కట్టిన్రు
- రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ




ఆడ బిడ్డలకు చీర కాదు..సారె పెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. నవంబర్ 23న కొంగరకలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్ట రేట్ లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని ఆయన ప్రారంభించారు. అలాగే, జీవన్ జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సంఘానికి రూ.634.68 కోట్ల చెక్కును అం దజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతా మని చెప్పారు. మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, పట్టాలు ఇవ్వడమనేది మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. అందుకే తమవెంట మహిళలు ఉన్నారని, జూబ్లీహిల్స్ లో విజయం సాధిం చామన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా జూబ్లీహి ల్స్లో మళ్లీ కాంగ్రెస్కే పట్టం కట్టారని గుర్తుచేశారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పథకాలు అందజేస్తా మని వెల్లడించారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని దాదాపు కోటి మంది మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నామని. మహిళా సంఘాల సభ్యులకు, అలాగే 18 ఏండ్లు నిండిన ఆడపడుచులందరికీ చీరలు అం దజేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరల చొప్పున మొత్తం దాదాపు కోటి చీరలను పంపిణీ చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

**ప్రతి మహిళకు చీరలు అందేలా చూడండి...** గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బా ధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేపట్టినట్లు వెల్లడించారు. మహిళలకు ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, టీయూఎస్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ఆర్ అండ్ బీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూ దన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా గ్రా మీణాభివృద్ధి అధికారి శ్రీలత, అధికారులు, జిల్లాకు చెందిన డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలలో యురేనియం! ఆనవాళ్లు

- **బిహార్ లో 40 మంది మహిళలపై జరిగిన స్టడీలో వెల్లడి**
- **ఆందోళన అవసరంలేదంటున్న సైంటిస్టులు**
- **డబ్ల్యూహెచ్ ఓ సేఫ్ లిమిట్ కంటే తక్కువే ఉన్నట్లు ప్రకటన**



న్యూఢిల్లీ: బిహార్ నిర్వహించిన ఓ స్టడీలో తల్లి పాలలో ప్రమాదకరమైన యురేనియం రసాయన మూలకం ఆనవాళ్లు బయటపడ్డాయి. అయితే, దీనిపై ఆందోళన అవసరం లేదని, తల్లిపాలలో యురేనియం స్థాయిలు చాలా స్వల్పంగా మాత్రమే ఉన్నాయని సైం టిస్టులు స్పష్టం చేశారు. పాట్నాలోని మహవీర్ క్యాన్స ర్ సంస్థాన్ అండ్ రీసెర్చ్ సెంటర్, లవ్ లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, ఢిల్లీ ఎయిమ్స్ ఆధ్వర్యంలో బిహార్ లో బిడ్డలకు పాలు ఇస్తున్న 40 మంది తల్లులపై ఈ స్టడీ జరిగింది. వివిధ జిల్లాల్లోని తల్లుల పాలను సేకరించి, పరీక్షించగా.. అన్ని శాంపిల్స్ లోనూ యురేనియం (యూ 238) ఎలిమెంట్ ఆనవాళ్లు కనిపించాయి. ఈ స్టడీలో సేకరించిన తల్లిపాల శాంపిల్స్ లో 5 పీపీబీ (పార్ట్స్ పర్ బిలియన్) యురేనియం ఉన్నట్టు గుర్తిం చారు. అలాగే 70% మంది శిశువుల్లో యురేనియం లెవల్స్ కారణంగా క్యాన్సర్ యేతర వ్యాధుల ముప్పు పొంచి ఉన్నట్టు స్టడీలో గుర్తించామని స్టడీ కోఆథర్, ఢిల్లీ ఎయిమ్స్ కు చెందిన డాక్టర్ అశోక్ శర్మ వెల్ల డించారు. అయితే, యురేనియం ఎలిమెంట్ కు దీర్ఘకాలికంగా ఎక్స్ పోజ్ అయితే తీవ్ర అనారోగ్యా నికి దారి తీసే అవకాశం ఉన్నప్పటికీ, తాజా అధ్య యనంలో స్వల్ప యురేనియం లెవల్స్ వల్ల శిశువుల ఆరోగ్యంపై పెద్దగా ప్రభావం ఉండబోదన్నారు. ఆ తల్లులు తమ బిడ్డలకు పాలను ఇవ్వొచ్చని సూచించారు. వీరి స్టడీ రిపోర్ట్ ఇటీవల 'సైంటిఫిక్ రిపోర్ట్స్' అనే బ్రిటిష్ జర్నల్ లో పబ్లిష్ అయ్యాయి.

**లిమిట్ కంటే ఆరు రెట్లు తక్కువగానే...** తల్లిపాలలో యురేనియం ఆనవాళ్లు ఉన్నప్పటికీ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ మాజీ డైరెక్టర్, ఎన్ డీఎంఏ సభ్యుడు డాక్టర్ దినేశ్ కె. అశ్వాల్ స్పష్టం చేశారు. "ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ ఓ) పేర్కొన్న ప్రకారం.. మనం తాగే నీటిలో యురేనియం 30 పీపీబీకి మించితే ప్రమాదకరం. కానీ బిహార్ లో జరిగిన స్టడీలో తల్లిపాలలో యురేనియం లెవల్స్ ఆ లిమిట్ కంటే ఆరు రెట్లు తక్కువగానే ఉన్నాయి. అందువల్ల ఈ యురేనియం స్థాయిలతో పెద్దగా ప్రమాదమేమీ ఉండదు" అని ఆయన వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ యురేనియం సహజంగానే మట్టి ద్వారా మనుషుల శరీరంలోకి చేరుతుందని, ఇందులో ఎక్కువ భాగం మూత్ర విసర్జన ద్వారానే బయటకు వెళ్లిపోతుందన్నారు. అందువల్ల తల్లిపాలలో చాలా తక్కువ స్థాయిలోనే యురేనియం ఆనవాళ్లు ఉంటాయన్నారు. కాగా, మన దేశంలో 18 రాష్ట్రాల్లోని 151 జిల్లాల్లో భూగర్భ జలాల్లో యురేనియం ఆనవాళ్లు ఉన్నట్టు గతంలో జరిగిన స్టడీల్లో తేలింది.

# మెడికల్ సీట్ల కేటాయింపు ప్రకటన విధానంలో మార్పు

విజయవాడ : వివిధ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల తుది జాబితాలను ప్రకటించే ముందు ప్రొవిజనల్ లిస్టులు ప్రకటించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం అధికారులను ఆదేశించారు.

తద్వారా అర్హులైన విద్యార్థులు సీట్లు పొందకుంటే వారు యూనివర్శిటీకి తమ అభ్యంతరాలను తెలియజేసే అవకాశం కలుగుతుందని మంత్రి వివరించారు. ఇటీవల ముగిసిన గవర్నమెంట్ కోటా ఎంబిబిఎస్ ప్రవేశాల జాబితాల ప్రకటన తుది దశలో కొందరు విద్యార్థులు తమ కన్నా నీట్ (NEET) పరీక్షలో తక్కువ మార్కులు వచ్చిన వారికి సీట్లు కేటాయించారని అభ్యంతరాలు తెలిపారు. దానికి కారణమైన సాంకేతిక లోపాలను గుర్తించి విశ్వ విద్యాలయ అధికారులు తగు సవరణలు చేయటం జరిగింది. తత్ఫలితంగా సీట్లు పొందినట్లుగా ప్రకటించబడిన వారు ప్రవేశార్హత కోల్పోయి నిరాశకు గురైన పరిస్థితి ఏర్పడింది.

# ఎస్ ఐ ఆర్.. సంస్కరణ కాదు, అణచివేత

- **పెద్దనోట్ల రద్దు, లాక్డౌన్లా తొందరపాటు నిర్ణయమే**
- **మూడు వారాల్లో 16 మంది బీఎల్ వోలు మరణించారు**
- **కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సంస్కరణ కాదని, అది అణచివేత లాంటిదని కాంగ్రెస్ ఆరోపించింది. పెద్దనోట్ల రద్దు, కొవిడ్ లాక్డౌన్ల తరహా ఎస్ఐఆర్ కూడా ఆగమేఘాల మీద తీసుకున్న నిర్ణయమేనని పేర్కొంది. అప్పుడు కనిపించిన గందరగోళమే ప్రస్తుత ఎస్ఐర్లోనూ ఏర్పడిందని కాంగ్రెస్ చీఫ్ మల్లి కార్జున్ ఖర్గే విమర్శించారు. డ్రైవ్తో పని భారం పెరగడం వల్లే బూత్ లెవల్ ఆఫీసర్స్ (బీఎల్డీఓ), పోలింగ్ అధికారులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని తెలిపారు. కేవలం 19 రోజుల్లోనే 16 మంది బీఎల్ ఓలు మరణించారని, బీజేపీ ఓటు చోరీ ప్రయత్నం ప్రాణాంతక మలుపు తీసు కుంద న్నారు. బాధిత కుటుంబాలకు ఎవరు న్యాయం చేస్తారని ప్రశ్నించారు. బీజేపీ ఓటు చోరీ ఫలాలను ఆస్వాదించడంలో బిజీగా ఉంటే, ఎన్నికల కమిషన్ ప్రేక్షకపాత్ర పోషిస్తోం దని విమర్శించారు. ఇప్పటికీ మనం మేల్కోక పోతే దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఇక ఎవరూరక్షించలేరని తెలిపారు. ప్రతి ఒక్కరూ గళం విప్పాలని పిలుపునిచ్చారు.

**ఎస్ ఐ ర్ తో కుట్ర: రాహుల్ గాంధీ** : ఎస్ఐర్ పౌరులను వేధించే ఉద్దేశపూర్వక కుట్ర అని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరో పించారు. అధికారం పేరుతో ప్రజాస్వామ్యాన్ని బలిపెడుతున్నారని విమర్శించారు. 'భారత్ ప్రపంచానికి అత్యాధునిక సాఫ్ట్వేరన్ను అభివృద్ధి చేస్తోంది. కానీ ఎన్నికల సంఘం ఇప్పటికీ కాగితపు పనిని సృష్టించడంలో నిమగ్నమై ఉంది. ఉద్దేశాలు నిజాయితీగా ఉంటే, జాబితాను డిజిటల్గా ఎందుకు చేయడం లేదు. 30 రోజుల్లో హడావిడిగా పనిని పూర్తి చేయడా నికి బదులుగా పారదర్శకత, జవాబుదారీత నంపై దృష్టి పెట్టడానికి ఈసీ ఎందుకు చొరవ తీసుకోవడం లేదు' అని ప్రశ్నించారు.

# జగ్గన్న తోట ప్రభల తీర్థ మహోత్సవం

రాజోలు : డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజక వర్గం అంబాజీపేట మండలం మొసల పల్లి గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే "జగ్గన్న తోట ప్రభల తీర్థాన్ని" రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సమ్మతించారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి కోనసీమ వాసులు ఈ అంశాన్ని తీసుకు వచ్చి వినతి పత్రం అందించగా మంత్రి దుర్గేష్ స్పష్టతనిచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు వారి పెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా లక్షలాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే జగ్గన్న తోట ప్రభల తీర్థ మహోత్సవానికి ప్రత్యేకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రిగా తాను, సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ తేజస్విని పొడపాటి వేర్వేరు సందర్భాల్లో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు.

ఈ క్రమంలో ప్రభల తీర్థాన్ని త్వరలోనే పూర్తి స్థాయిలో రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం వెంటనే సమ్మతించారని స్పష్టం చేశారు. ప్రతి ఏటా కన్నుల పండువగా జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్రం నలు మూలల నుండి లక్షలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారని అన్నారు. ఎన్నో తరాల నుండి సంప్రదాయంగా వస్తోన్న ఈ ప్రభల తీర్థం జరిగే సమయంలో పండుగ వాతావరణం నెలకొని అధ్యాత్మిక శోభ సంతరించు కుంటుందన్నారు. వీటి అన్నింటితో పాటు కోనసీమ వాసుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు.

# యూఎన్ సెక్యూరిటీ కౌన్సిల్ లో సంస్కరణలు తేవాల్సిందే

- **ఇది ఆప్షన్ కాదు.. అత్యవసరం**
- **బ్రెజిల్, సౌత్ ఆఫ్రికా అధ్యక్షులతో ప్రధాని మోదీ భేటీ**
- **టెర్రరిజంపై కలిసి పోరాడుదాం**
- **ప్రపంచానికి మనం మార్గదర్శకులు అవుదాం**



యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్ (యూఎన్ఎస్సీ) వంటి ప్రపంచ స్థాయి సంస్థల్లో సంస్కరణలు అవసర మని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇది ఒక ఆప్షన్ కాదని.. ఇప్పుడున్న పరిస్థితుల్లో అనివార్యం. అత్యవసరమని నొక్కి చెప్పారు. టెర్రరిజంపై పోరాటా నికి సమన్వయంతో ముందుకు సాగుదామని పిలుపుని చ్చారు. టెర్రరిజంలో డబుల్ స్టాండర్డు స్థానం లేదని స్పష్టంచేశారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. దాన్ని ఖండిస్తామని తేల్చి చెప్పారు. సౌత్ ఆఫ్రికా రాజధాని జోహన్నెస్బర్గ్లో జరిగిన జీ20 సమిట్ సందర్భంగా బ్రెజిల్, దక్షిణాఫ్రికా అధ్యక్షులు లూల డిసిల్వా, సిరిల్ రామఫోసాతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆశలు, ఆకాంక్షలను అంతర్జాతీయ వేదికలపై బలంగా వినిపించడంలో ఇబ్సా (ఇండియా, బ్రెజిల్, సౌతాఫ్రికా) కూటమి కీలక పాత్ర పోషిం చాలన్నా రు. ప్రపంచం విభజనలు, విభేదాలతో ఉన్నప్పుడు గ్లోబల్ సౌత్ కు ఇబ్సా మార్గదర్శకంగా ఉండాలని ఆకాంక్షిం చారు. "ఇబ్సా... ప్రపంచానికి ఐక్యత, సహకారం, మానవత్వ సందేశాన్ని అందిస్తాయి.ప్రపంచం వేగంగా మారుతున్నది. యునైటెడ్ నేషన్స్ భద్రతా మండలి మాత్రం పాత పద్ధతుల్లోనే నడుస్తు న్నది. గ్లోబల్ గవర్నెన్స్ సంస్థలన్నీ 21వ శతాబ్దం రియాలిటీలకు దూరంగా ఉన్నాయి. ఐక్యరాజ్యస మితిని ప్రస్తుత ప్రపంచ వాస్తవాలకు అద్దం పట్టేలా మార్చాలి. ఇండియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాలు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్నాయి. గ్లోబల్ సౌత్ ప్రయోజనాల కోసం ఉమ్మడిగా పోరాడాలని నిర్ణ యించాయి" అని మోదీ అన్నారు. ఆఫ్రికా ఖండంలోని దేశాలకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**కలిసి నేచురల్ ఫార్మింగ్ చేద్దాం :** ఇండియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాలు మిల్లెట్స్ (సామలు), నేచురల్ ఫార్మింగ్, డిజాస్టర్ రెసిలియెన్స్, గ్రీన్ ఎనర్జీ, ట్రెడిషనల్ మెడిసిన్స్, హెల్త్ సెక్యూరిటీ వంటి రంగాల్లో పరస్పర సహకరించుకుంటాయని ప్రధాని మోదీ అన్నారు. పేదరిక నిర్మూలన, వాతా వరణ మార్పులు వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి మూడు దేశాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చా రు. ఈ సందర్భంగా ఇండి యా, బ్రెజిల్, సౌత్ ఆఫ్రి కాతో కూడిన ఇబ్సా డిజిటల్ ఇన్నో వేషన్ అలయన్స్ ఏర్పాటుకు మోదీ ప్రతిపాదించారు. ఇది యూపీఐ, కోవిన్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, సైబర్సె క్యూరిటీ, విమెన్లెడ్ టెక్ ఇనిషియేటివ్లను షేర్ చేస్తుందని తెలి పారు. ఏఐ మిసూజ్ను నిరోధించ దానికి గ్లోబల్ కాంపాక్ట్ అవ సరమని అన్నారు. 2026, ఇండియాలో నిర్వహిస్తున్న ఏఐ ఇం పాక్ట్ సమిట్కు హాజరుకావాలని ఇబ్సా నేతలను కోరారు. 'ఇబ్సా' కేవలం 3 దేశాల సమూహం కాదని.. మూడు ఖండాల (ఆసియా, సౌత్ అమెరికా, ఆఫ్రికా) సమూహమని తెలిపారు. మూడు ఖండాల్లోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలను కనెక్ట్ చేసే వేదిక అని చెప్పారు.

# డబుల్ ఇండ్లు అమ్మితే క్రిమినల్ కేసులు పెడుతాం

- **కొందరు లబ్ధిదారులు ఇండ్లు అమ్ముతున్నట్టుగా ఫిర్యాదులు**
- **త్వరలో మళ్లీ తనిఖీలు చేపట్టనున్న హౌసింగ్ ఆఫీసర్లు**
- **అద్దెకు ఇచ్చిన ఇండ్లను రద్దు చేసే యోచనలో సర్కారు**
- **గ్రేటర్ 101 కాలనీల్లో 96 వేల డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం**
- **కొల్లూరు, రాంపల్లిలో నోటరీ ద్వారా అమ్మకాలు**
- **ఫ్లోర్ను బట్టి రూ.20 లక్షలకు విక్రయిస్తున్నట్టు వెల్లడి**




రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కొందరు లబ్ధిదారులు అమ్ముకుంటున్నట్టు హౌసింగ్ అధికారులుకు ఫిర్యాదులు వస్తున్నా యి. ఒక్కో ఇంటిని రూ. 20 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు అమ్ముతున్నట్లు తెలుస్తోంది. వీటిలో గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్, సెకండ్, థర్డ్.. ఇలా ఫ్లోర్ ను బట్టి ధరను ఖరారు చేస్తున్నారు. ఈ అమ్మకాలు నోటరీ (స్టాంప్ పేపర్) మీద జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధ మవుతోంది. ప్రభుత్వం నుంచి ఇండ్లు తీసుకొని అమ్మితే పీవోటీ (ప్రివెన్షన్ ఆఫ్ ట్రాన్స్ ఫర్) యాక్ట్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధి కారులు నిర్ణయించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 101 కాలనీల్లో 96 వేల డబుల్ ఇండ్లను ప్ర భుత్వం నిర్మించింది. ఇందులో పటాన్ చెరు సమీ పంలోని కొల్లూరులో అత్యధికంగా 16 వేలు, ఈసీ ఐఎల్ దగ్గరలోని రాంపల్లిలో 6,300, అహ్మద్ గూడలో 4,500, దుండిగల్ లో 4,000, ప్రతాప సింగారంలో 2,000, మహేశ్వరంలో 2,000 ఇండ్లు ఉన్నాయి. మొత్తం 20 ప్రాంతాల్లో వెయి నుంచి 15 వేల ఇళ్లను ప్రభుత్వం నిర్మించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లక్షల మంది తమకు సొంత ఇంటి వసతి కల్పించాలని ప్రభుత్వానికి దర ఖాస్తు చేసుకున్నారు. అయితే, ఇండ్లను తీసుకున్న వారిలో కొంతమంది వారంలోని పనిదినాల్లో వేరే చోట ఉంటూ, వారాంతపు రోజుల్లో ఇక్కడకు వచ్చి వెళ్లిపోతున్నారు. భారీ ఎత్తున నిధులు వెచ్చించి, ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పించి నిర్మిం చిన ఈ టౌన్ షిప్ లలో ఇలాంటి చర్యలతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.

**వచ్చే నెలలో ఇళ్ల కేటాయింపులు** : రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా, అసంపూర్తిగా ఉన్న డబుల్ ఇళ్లు మొత్తం 59 వేలు ఉన్నట్లు అధికారు లు గుర్తించారు. వీటిని సొంత ఇళ్లు, సొంత జాగా లేని పేదలకు కేటాయించేందుకు ప్రభుత్వం రెడీ అయింది. ఈ నేపథ్యంలో ఇలాంటి అమ్మకాల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతోంది. రూల్స్ ప్రకారం పేదలకు ప్రభు త్వం ఉచితంగా ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అమ్మడం నిషేధం. అయినా స్కీమ్ స్టార్ట్ అయి నప్పటి నుంచి ఇళ్ల అమ్మకాలపై లబ్ధిదారులతో బ్రోకర్లు చర్చలు జరుపుతున్నారు. ఒక్కో ఇంటిని రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు బేరం పెడుతూ మధ్యవర్తులుగా ఉన్న వ్యక్తులు అమ్మకం లో ఎలాంటి సమస్యలు రాకుండా తాము చూసు కుంటామని చెప్పి లబ్దిదారులకు మాయమాటలు చెబుతూ ఒప్పిస్తున్నారు.

**పలు శాఖలకు హౌసింగ్ అధికారుల లేఖ** : డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నోటరీ ద్వారా విక్ర యిస్తున్న విషయం ఇటీవల పలు కాలనీలను సందర్శించిన అధికారుల దృష్టికి

వచ్చింది. దీనిని ప్రారంభంలోనే అరికట్టకపోతే సమస్యలు వస్తాయ ని విశ్లేషించి కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతు న్నారు. ఈ ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించే సంస్థలైన విద్యుత్ శాఖ, వాటర్ బోర్డు, జీహెచ్ఎంసీ అధికారులందరికీ ఇండ్ల లబ్ధిదారు ల (యజమానుల) పేర్ల మార్పిడి చేయవద్దంటూ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ లేఖలు రాశారు. ఈ ఇండ్లకు సంబంధించి ఎటువంటి రిజిస్ట్రేషన్ లు చేయవద్దంటూ స్పష్టమైన ఆదేశాలుఇచ్చారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై సర్వే** : జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై ఇటీవల హౌసింగ్ అధికారు లు సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటిని ఎవరికి ఇచ్చారు. ఎవరి పేరు మీద ఉంది. ఎవరు ఉంటున్నారు. లబ్ధిదా రుడి కుటుంబ సభ్యులా రక్తసంబధీకులా.. అద్దెకు ఇచ్చారా.. ఇలా ప్రభుత్వం నుంచి తీసుకున్న లబ్ధిదారుడు ఉంటే వారి సెల్ నంబర్, ఫోటో వంటివి సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) డెవలప్ చేసిన యాప్ లో వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ రిపోర్ట్ ను ప్రభుత్వానికి అం దచేశారు. ఇటీవల సర్వే చేసిన సమయంలో పలానా రోజు సర్వేకు వస్తున్నామని, లబ్ధిదారు లు ఇళ్లలో ఉండాలని చెప్పి సర్వే చేశారు. అప్పుడు సమాచారం ఇవ్వకుండా సర్వే చేయాలని ప్లాన్ చేస్తున్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సర్వే చేసేందుకు హౌసింగ్ శాఖ రెడీ అవుతోంది.

**సిటీకి దూరంగా ఇండ్లు** : గత ప్రభుత్వం ముందు చూపులేకుండా సిటీకి దాదాపు 20 కి.మీ. దూరంలో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించింది. పేదలు ఉన్న చోట్ల ప్రభుత్వ స్థలాలు లేకపోవటంతో సిటీకి దూరంగా ఇళ్లను నిర్మించారు. అయితే, ఆ ఇండ్లను సిటీలో ఉంటున్న పేద వర్గాల ప్రజలకు ఎన్నికల ముందు హడావు డిగా పంపిణీ చేసింది. అయితే, పనులు సిటీలో... ఇండ్లు సిటీ చివర ఉండటంతో ఆ ఇండ్లలోకి వెళ్ల డానికి చాలా మంది లబ్ధిదారులు విముఖతతో ఉన్నారు. దీంతో చాలా మంది తమకు ఇచ్చిన ఇండ్లను అద్దెకు ఇచ్చారు. గత ప్రభుత్వం కేటా యించిన ఇండ్లలో ప్రస్తుతం ఎక్కువ శాతం ఇండ్లు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తున్నది. వేల కోట్లు ఖర్చుచేసి గత ప్రభుత్వం సిటీకి దూరంగా నిర్మించిన ఇండ్లను ఇప్పుడు అవి ఇటు లబ్ధిదారులు ఉపయోగించుకో వడం లేదు. దీంతో బ్రోకర్లు ఎంటరై, మాయమా టలు చెప్తూ ఇండ్లను అమ్మకాలకు పెడుతున్నారు.

**అమ్మితే కేసు.. ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది** : ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అమ్మితే పీవోటీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటాం. అమ్మినా భవిష్యత్ లో చెల్లవు. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. ఈ ఇళ్లు రిజిస్ట్రేషన్ కాకుండా, యజమాని పేరు మారకుండా ఉండేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ, విద్యుత్ శాఖ, జీహెచ్ఎంసీ, జలమండలికి లేఖలు రాశాం. జీహెచ్ఎంసీలో ఇటీవల డబుల్ ఇళ్లలో ఎవరెవరు ఉంటున్నారన్న వివరాలపై సర్వే పూర్తి చేశాం. అద్దెకు ఇళ్లు ఇచ్చినా రద్దు చేస్తాం. త్వరలో జిల్లాల్లో సైతం సర్వే చేస్తాం. రాష్ట్రంలో పేదలు లక్షల మంది ఉన్నారు. వాళ్లు ఇళ్లు తీసుకునేందుకు రెడీగా ఉన్నారు. సిటీకి దూరంగా ఇళ్లు పొందినవాళ్లుఉండేందుకు స్కూల్, హాస్పిటల్, అంబులెన్స్, రైతు బజార్, బస్సు సౌకర్యం వసతులు కల్పించాం. –వీపీ గౌతమ్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ

# మలేసియాలో 16 ఏండ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్

## ఆమోదించిన కేబినెట్.. వచ్చే ఏడాది నుంచి అమలు

కౌలాలంపూర్: పిల్లలపై సోషల్ మీడియా తీవ్రప్రభావం చూపుతున్నదని.. వారి రక్షణ, భవిష్యత్తు కోసం కీలక నిర్ణయం తీసుకున్నట్లు మలేసియా ప్రభు త్వం ప్రకటించింది. 16 ఏండ్ల లోపు వయసున్న పిల్ల లకు సోషల్ మీడియాను నిషేధిస్తున్నట్లు తెలిపింది. ఫేస్బుక్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్, స్నాప్ చాట్, థ్రెడ్, టిక్ టాక్.. వంటి సోషల్ మీడియాలో ఆ ఏజ్లోపు వారికి అకౌంట్లు ఉంటే తొలగించ నున్నట్లు వెల్లడించింది. ఇది వచ్చే ఏడాది నుంచి అమలులోకి రానుంది. 16 ఏండ్ల లోపు వారికి సోషల్మీడియా బ్యాన్ను అమలుచేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందని మలేసియా కమ్యూనికే షన్ మంత్రి ఫాహ్మీ ఫాజిల్ మీడియాకు వెల్లడించారు. యువత భవిష్యత్తు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా కారణంగా 16 ఏండ్ల లోపు పిల్లలు సైబర్ నేరస్థుల ఉచ్చులో చిక్కుకుం టున్నారని, లైంగిక దాడులకు గురవుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల వారి భవిష్యత్తు ఆగమవుతున్నదని.. అందుకే ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తున్నామని పేర్కొన్నా రు. "గవర్నమెంట్, రెగ్యులేటరీ బాడీస్, తల్లిదండ్రులు అందరూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తే పిల్లల భవిష్యత్తు బాగుం టుంది.. కుటుంబాలు సురక్షితంగా ఉంటాయి" అని ఫాజిల్ తెలిపారు. 16 ఏండ్లలోపు వారి సోషల్ మీడియా ఖాతాలను గుర్తించేందుకు, కొత్తగా వారి ఎంట్రీని నిషేధించేందుకు ఇతర దేశాల్లో అమలవుతు న్న విధానాలు పరిశీలిస్తామని చెప్పారు

# తెలంగాణ రాష్ట్ర బ్యాంకుల్లో అనెక్లెయిమ్డ్ డబ్బు

- **రూ.2,200 కోట్ల పైనే ఉంది**
- **సుమారుగా 80 లక్షల ఖాతాల్లో నిధుల గుర్తింపు**
- **ఎస్ బి ఐ లోనే అత్యధికం.. తర్వాతి స్థానంలో యూబీఐ**
- **హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీగా అన్ క్లెయిమ్డ్ సొమ్ము**
- **డిసెంబర్ 31లోగా క్లెయిమ్ చేసుకోకపోతే' డీఈఏఎఫ్'కు బదిలీ**



కష్టపడి సంపాదించిన సొమ్మును దాచుకోవడాని కి సురక్షితమైన మార్గం బ్యాంకులే. కానీ, దాచిన సొమ్మును మరిచిపోవడమో, లేదా ఖాతాదారుడు అకాల మరణం చెంది ఆ విషయం కుటుంబ సభ్యులకు తెలియకపోవడమో.. వెరసి రాష్ట్రంలోని బ్యాంకుల్లో కోట్ల రూపాయల సొమ్ము దిక్కులేనిదై మూలుగుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ బ్యాంకు ల్లో దాదాపు పదేండ్లుగా ఎటువంటి లావాదేవీలు జరగని ఖాతాలు కుప్పలు తెప్పలుగా పేరుకుపో యాయి. ఈ మేరకు రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్బీసీ) ఆర్బీఐకి తాజా గా నివేదించింది. రాష్ట్రంలో సుమారు 80 లక్షల బ్యాంకు ఖాతాల్లో సుమారు రూ.2,200 కోట్లు క్లెయిమ్ చేయని సొమ్ముగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తు న్నాయి. చాలామంది తమ ఆర్థిక లావాదేవీలను గోప్యంగా ఉంచడం, నామినీ వివరాలు సరిగా ఇవ్వకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు బ్యాం కర్లు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర రాజధాని మహానగరం పరిధిలోనే అత్యధికంగా అనె యిమ్ డిపాజిట్లు ఉండటం గమనార్హం. ఆర్థిక కార్యకలాపాలకు కేంద్ర బిందువైన హైదరాబాద్ జిల్లాలోనే అత్యధికంగా రూ.850 కోట్లు బ్యాంకు ల్లో మగ్గుతుండగా, ఆ తర్వాతి స్థానంలో రూ.300 కోట్లతో రంగారెడ్డి జిల్లా నిలిచింది.

**జిల్లాల వారీగా పేరుకుపోయిన సొమ్ము ఇలా..** జిల్లాల వారీగా పరిశీలిస్తే.. మేడ్చల్ మల్కాజిగి రి, సంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్ వంటి జిల్లాల్లోనూ రూ.కోట్లు వారసులు కోసం ఎదురు చూస్తున్నాయి. గణాంకాల ప్రకారం.. వరంగల్ లో రూ.152 కోట్లు, నల్గొండలో రూ.125 కోట్లు, కరీంనగర్లో రూ.146 కోట్లు అనెక్లెయిమ్డ్ గా ఉన్నాయి. అలాగే ఖమ్మం జిల్లాలో రూ.102 కోట్లు, ఆదిలాబాద్ జిల్లాలో రూ.101.63 కోట్లు, మెదక్ జిల్లాలో రూ.106.65 కోట్లు, మహబూ బ్నగర్ జిల్లాలో రూ.118 కోట్లు క్లెయిమ్ చేయనిడిపాజిట్లు ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లోనే ఈ మొత్తం ఎక్కువగా ఉండటానికి ప్రధాన కారణం, వలసలు, మల్టీ ఖాతాలను నిర్వహించడం అని బ్యాంకింగ్ నిపుణులు చెప్తున్నారు. ఖాతాదారులు తమ చిరునామాలు మార్చినప్పుడు బ్యాంకులో అప్డేట్ చేయకపోవడం కూడా ఇందుకు కారణమే. ఏ బ్యాంకులో ఎంత సొమ్ము ఉందనే వివరాలను పరిశీలిస్తే.. దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ ఎస్బీఐ ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. ఒక్క ఎస్బీఐలోనే దాదాపు 21.62 లక్షల ఖాతాల్లో సుమారు రూ.590 కోట్లు క్లెయిమ్ చేయని సొమ్ము ఉన్నట్లు గుర్తించారు. తర్వాత స్థానంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిలిచింది. ఇందులో 20 లక్షల ఖాతాల్లో రూ. 470 కోట్లు పేరుకుపోయాయి. కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటి ఇతర జాతీయ బ్యాంకులతో పాటు గ్రామీణ వికాస్ బ్యాంకుల ఖాతాల్లోనూ భారీగా నిధులు ఉన్నాయి. ప్రభుత్వరంగ బ్యాంకులే కాకుండా ప్రైవేటు బ్యాంకులైన హెచ్ఎఫ్సీ, ఐసీఐసీఐ వంటి వాటిలో కూడా ఈ తరహా ఖాతాలు లక్షల్లో ఉండటం గమనార్హం.

**బ్యాంకుల్లో ప్రత్యేక డ్రైవ్ :** ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఏ బ్యాంకు ఖాతాలో నైనా పదేండ్లపాటు లావాదేవీలు జరగకపోతే, ఆ ఖాతాను 'ఇన్ ఆపరేటివ్' లేదా 'అనెక్లెయిమ్డ్'గా పరిగణిస్తారు. ఇలా పదేండ్లు దాటిన తర్వాత కూడా ఎవరూ క్లెయిమ్ చేసుకోని పక్షంలో, ఆ మొత్తాన్ని 'డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నె స్ ఫండ్' (డీఈఏఎఫ్) ఖాతాకు బదిలీ చేస్తారు. అయితే, ఈ నిధులపై అవగాహన కల్పించి, అర్హు లైన వారికి లేదా వారి వారసులకు సొమ్మును అం దజేయడమే లక్ష్యంగా బ్యాంకులు ప్రత్యేక డ్రైవ్ చే పట్టాయి. ఆర్బీఐ ఆదేశాల మేరకు నవంబర్ 13 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు రాష్ట్రవ్యా

ప్తంగా అన్ని బ్యాంకుల్లో 'వారసుల వేట' పేరుతో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు.

**క్లెయిమ్ చేయని సొమ్మును తెలుసుకునేందుకు 'ఉద్గం' పోర్టల్** : ఖాతాదారులు లేదా వారి వారసులు తమకు తెలియకుండా బ్యాంకుల్లో ఉన్న సొమ్మును సులభంగా గుర్తించేందుకు ఆర్బీఐ 'ఉద్దం' అనే ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి తెచ్చింది. ప్రజలు ఈ పోర్టల్లో లాగిన్ అయి, తమ లేదా తమ కుటుంబ సభ్యుల పేర్లు, పాన్ కార్డు, పుట్టిన తేదీ వంటి వివరాలను నమోదు చేయడం ద్వారా ఏ బ్యాంకులో ఎంత సొమ్ము ఉందో క్షణాల్లో తెలుసుకోవచ్చు. ఒకవేళ ఖాతాదారుడు మరణించి ఉంటే, చట్టబద్ధమైన వారసులు మరణ ధృవీకరణ పత్రం, లీగల్ హెయిర్ సర్టిఫికెట్, కేవైసీ పత్రాలతో సంబంధిత బ్యాంకు శాఖను సంప్రదించి ఆ మొత్తాన్నిక్లెయిమ్ చేసుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. బ్యాంకుల్లో పేరుకుపోయిన ఈ అనాథ సొమ్మును సొంతం చేసుకునేందుకు డిసెంబర్ 31వ తేదీని తుది గడువుగా బ్యాంకులు నిర్ణయించాయి.

ఈలోగా ఖాతాదారులు తమ ఖాతాలను పునరుద్ధరించుకోవాలని, లేదంటే ఆ సొమ్ము ఆర్బీఐకి చెందిన డీఈఏఎఫ్ ఖాతాలోకి వెళ్లిపోతుందని హెచ్చరిస్తున్నారు. అయితే, డీఈఏఎఫికి వెళ్లిన తర్వాత కూడా క్లెయిమ్ చేసుకునే వెసులుబాటు ఉన్నప్పటికీ, ప్రక్రియ కాస్త క్లిష్టంగా ఉంటుంది.

# ప్రపంచ అభివృద్ధికి నాలుగు ప్రపోజల్స్

- **జీ20 లీడర్స్ సమిట్ లో ప్రధాని మోదీ ప్రతిపాదనలు**
- **గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ, గ్లోబల్ హెల్త్కేర్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు**
- **'ఆఫ్రికా స్కిల్స్ ఇనిషియేటివ్'**



జొహన్నెస్బర్గ్: ప్రపంచ అభివృద్ధే లక్ష్యంగా నాలుగు కొత్త కార్యక్రమాలను జీ20 వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదించారు. జీ20 దేశాల ఆధ్వర్యంలో గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ, ఆఫ్రికా స్కిల్స్ మల్టీప్లయర్ ఇనీషియేటివ్, గ్లోబల్ హెల్త్కేర్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేయడంతో పాటు డ్రగ్–టెర్రర్ నెక్స స్ ను ఎదుర్కోవడానికి చర్యలు చేపట్టాలని పిలుపుని చ్చారు. జీ20 లీడర్ల సమిట్ నవంబర్ 23న దక్షిణాఫ్రికాలో ని జొహన్నెస్బర్గ్ లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఈ నాలుగు కార్యక్రమాలు ప్రపంచ సమగ్రాభివృద్ధికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. "మన సంప్రదాయ జీవన విధానాలు, పద్ధతులను గుర్తించి.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఈజ్ఞా నాన్ని సేకరించి, భవిష్యత్తు తరాలకు అందించాలి. ఇందుకోసం జీ20 గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిట రీని ఏర్పాటు చేయాలి. ఈ విషయంలో భారత్కు గొప్ప చరిత్ర ఉంది. ఈ రిపాజిటరీ ప్రపంచ ఆరోగ్యం, శ్రేయస్సు కోసం సమష్టి జ్ఞానాన్ని అందించడానికి ఉపయో గపడుతుంది" అని తెలిపారు. "ప్రపంచ అభివృద్ధికి ఆఫ్రికా అభివృద్ధి ఎంతో కీలకం. ఈ విషయంలో ఆఫ్రి కాకు భారత్ అండగా ఉంటుంది. ఆఫ్రికా అభివృద్ధే లక్ష్యంగా జీ20 'ఆఫ్రికా స్కిల్స్ మల్టీప్లయర్ ఇనిషియేటివ్'ను చేపట్టాలి. వచ్చే పదేండ్లలో 10 లక్షల మంది ఆఫ్రికన్లకు నైపుణ్య శిక్షణనివ్వాలి. వాళ్లు మరింత మందికి శిక్షణనిస్తారు. అలా దీన్ని కొనసాగిస్తూ వెళ్తే.. ఆఫ్రికా అభివృద్ధి పథంలో నడుస్తుంది" అని చెప్పారు. "హెల్త్ ఎమర్జెన్సీలను ఎదుర్కోవడానికి జీ20 గ్లోబల్ హెల్త్కేర్ రెస్పాన్స్ టీమ్ను ఏర్పాటు చేయాలి. ఇది కష్ట సమయంలో ఒకరికొకరు సహకరించుకోవడా నికి ఉపయోగడపడుతుంది. ప్రకృతి విపత్తులు, హెల్త్ ఎమర్జెన్సీలు సంభవించినప్పుడు సహాయక చర్యలు చే పట్టేలా ఈ టీమ్ను రెడీ చేయాలి" అని సూచించారు. "ప్రపంచానికి ఉగ్రవాదం సవాలుగా మారింది.డ్రగ్–టెర్రర్ నెక్సస్ను ఎదుర్కోవడానికి చర్యలు చేపట్టాలి. డ్రగ్ దందా ద్వారా ఉగ్రవాదులకు నిధులు అందుతు న్నాయి. అన్ని దేశాలు కలసికట్టుగా పోరాడితే, దీన్ని అంతం చేయొచ్చు" అని పిలుపునిచ్చారు.

**అమెరికా బాయ్కాట్...** జీ20 సదస్సును అమెరికా బాయ్కాట్ చేసింది. సమిట్కు ఆదేశ అధ్యక్షుడు ట్రంప్ హాజరుకాలేదు. ప్ర తినిధులనూ పంపలేదు. సౌతాఫ్రికాలో శ్వేతజాతీయు లపై హింస జరుగుతున్నదని, అలాంటి చోట సదస్సు నిర్వహించడం అవమానకరమని ట్రంప్ అన్నారు.

# నోటరీ వ్యవస్థ 'ప్రక్షాళన' దిశగా అడుగులు

- **లైసెన్స్ రెన్యువల్ చేసుకోకుండానే డాక్యుమెంటేషన్ చేస్తున్న వందలమంది నోటరీలు**
- **క్రియాశీలంగా లేని వారి తొలగింపు.. త్వరలోనే కొత్త నోటరీల నియామకం**
- **ఏ జిల్లాకు ఎంత మంది అవసరమనే దానిపై రిజిస్ట్రార్ల నుంచి సమాచార సేకరణ**
- **స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో వడివడిగా సాగుతున్న ప్రక్రియ**





నోటరీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించింది. ప్రస్తుతం నోటరీ లుగా ఉన్న వారిలో కొందరిని తొలగించడంతోపాటు త్వరలోనే అర్హులైన మరికొందరిని నోటరీలుగా నియమించ నుంది. ప్రజల దైనందిన జీవితాల్లో కీలక డాక్యుమెంట్లకు చట్టబద్ధత కల్పించే ఈ నోటరీ వ్యవస్థపై ఫిర్యాదులు పెరుగు తుండడంతో పారదర్శకతకు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో నోటరీ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిన స్టాంపుల శాఖ వడివడిగా ఆ ప్రక్రియను ముందుకు తీసుకెళుతోంది.

**కోవిడ్ సమయం నుంచే...**

రాష్ట్రంలో ప్రస్తుతం 2,150 మందికి పైగా నోటరీలు ఉన్నారు. వీరంతా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, చిరునామా మార్పు, తప్పొప్పులను సరిచేయడం లాంటి వాటి కోసం అధీకృత ప్రమాణ పత్రాలు (అఫిడవిట్) ఇస్తుం టారు. కొన్ని సర్టిఫికెట్ల కోసం డిక్లరేషన్లు కూడా నోటరైజ్ చేస్తారు. వీటితోపాటు ఆస్తుల హక్కుల మార్పిడి పత్రాలను కూడా కొందరు నోటరైజ్ చేస్తున్నారు. ఈ నోటరైజ్డ్ డాక్యుమెంట్ల ఆధారంగా స్థానిక సంస్థల నుంచి ఇంటి నం బర్లు తెచ్చుకొని చాలామంది నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకుంటు న్నారు. దీంతో హక్కుల మార్పిడి ద్వారా ప్రభుత్వానికి రావా ల్సిన ఆదాయానికి గండి పడుతోంది. డిక్లరేషన్లు ఇచ్చే సం దర్భంలో అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. కొందరయితే ఏకంగా తమ లైసెన్స్ కాలప రిమితి ముగిసిన తర్వాత మళ్లీ ప్రభుత్వం వద్ద రెన్యువల్ చేయించుకోకుండానే డాక్యుమెంట్లను నోటరైజ్ చేస్తున్నారు. తద్వారా వారు చేసే డాక్యుమెంట్లకు ఎలాంటి చట్టబద్ధత ఉండకపోయినా ప్రజలు మోసపోతున్నారు. కరోనా సమయం నుంచి చాలామంది నోటరీలు క్రియాశీలంగా లేరని, ప్రస్తుతమున్న వారిలో 800 మంది వరకు సరిగా డాక్యుమెంట్లు చేయడం లేదని, మరికొందరైతే అసలు రెన్యువల్ కూడా చేసుకోవడం లేదని తెలుస్తోంది. ఈ పరిస్థి తుల్లో నోటరీ వ్యవస్థను చక్కదిద్దే చర్యలకు ప్రభుత్వం పూను కుంది. అందులో భాగంగానే రాష్ట్రంలోని నోటరీలందరి వివ రాలను ఆన్లైన్లో నిక్షిప్తం చేస్తోంది. ఏ జిల్లాలోని ఏ మండ లం, ఏ గ్రామం, ఏ ప్రాంత పరిధిలో నోటరీగా ఎవరు పని చేస్తున్నారు? వారి ఫోన్ నంబర్లతో సహా వివరాలను స్టాం పుల శాఖ వెబ్సైట్లో పొందుపరిచే ప్రక్రియ జరుగుతోంది. దీనికి తోడు క్రియాశీలంగా లేని వారు, లైసెన్స్ రెన్యువల్ చేసుకోని వారిని గుర్తించి తొలగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కొత్తగా నోటరీలుగా ఎంతమంది అవసరమవు తారనే అంచనాలను పంపాలని జిల్లా రిజిస్ట్రార్ల ద్వారా సమాచారాన్ని తీసుకుంటోంది. వీలైనంత త్వరలో కొత్త నోటరీల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయనుంది.

# ఎన్నాళ్లకు.. ఎంత మంచి నిర్ణయం.. ఇక నుంచి డబుల్ రిజిస్ట్రేషన్లకు చెక్..! సర్కార్ కీలక అడుగు..



తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతిని అరికట్టేందుకు, అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా.. ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వ్యవసాయ భూముల మాదిరిగా పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' (టైటిల్) ఇవ్వాలని యోచిస్తోంది. ఈ వ్యవస్థలో 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని ప్రవేశపెట్టడం ద్వారా డబుల్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే.. సర్వే నంబర్ బ్లాక్ విధానం ద్వారా లేఅవుట్ మోసాలను అడ్డుకోవాలని అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పారదర్శకత తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఇన్నాళ్లు కేవలం వ్యవసాయ భూములకు మాత్రమే ఇస్తున్న 'పట్టా' (లేదా టైటిల్) విధానాన్ని ఇకపై ఇండ్లు, ఖాళీ స్థలాలకు కూడా వర్తింపజేయాలని యోచిస్తోంది. దీని ప్రకారం.. ఆస్తి యజమానుల పేరు మీద పక్కాగా 'యాజమాన్య హక్కు పత్రం' ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తరుచూ వెలుగు చూస్తున్న అవినీతి, అక్రమ రిజిస్ట్రేషన్లు, అలాగే నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం వంటి సమస్యలను ప్రభుత్వం చాలా గౌరవంగా తీసుకుంది. ముఖ్యంగా ఆస్తి వివాదాలు ఎక్కువై కోర్టులకు ఎక్కుతుండటం, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం వల్లే ఈ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మార్పుల కోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖల అధికారులు కలిసి కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నారు.

**టెక్నాలజీతో అక్రమాలకు అడ్డుకట్ట..** రిజిస్ట్రేషన్ల వ్యవస్థలో మానవ ప్రమేయాన్ని తగ్గించి.. అవినీతికి పూర్తిగా అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా.. అత్యాధునికమైన 'బ్లాక్ చైన్ టెక్నాలజీ'ని వినియోగించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ టెక్నాలజీ గొప్పతనం ఏంటంటే.. ఒకసారి ఆస్తి వివరాలు ఇందులో నమోదైతే, వాటిని మార్చడం లేదా చెరిపివేయడం అసాధ్యం. ఒక వ్యక్తి పేరు మీద ఇప్పటికే రిజిస్టర్ అయిన ఆస్తిని.. మళ్లీ వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఈ సిస్టమ్ అస్సలు ఒప్పుకోదు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు వంటి నిషేధిత జాబితాలోని ఆస్తుల వివరాలను ఈ టెక్నాలజీలో నిక్షిప్తం చేస్తారు. వాటిని ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నిస్తే... సాఫ్ట్‌వేర్ వెంటనే తిరస్కరిస్తుంది. దీనివల్ల సబ్ రిజిస్ట్రార్ల పాత్ర లేకుండానే అక్రమాలు ఆగిపోతాయి. డబుల్ రిజిస్ట్రేషన్ల బెడద, ప్రభుత్వ భూముల కబ్జాలను నివారించడానికి 'సర్వే నంబర్ బ్లాక్' విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ కొత్త సిస్టమ్‌లో.. ఒక సర్వే నంబర్‌లో ఎంత భూమి విస్తీర్ణం ఉంది.. అందులో ఎంత రిజిస్ట్రేషన్ అయింది.. ఎంత మిగిలి ఉంది అనే లెక్కలు పక్కాగా తెలుస్తాయి. ఉన్న భూమి కంటే ఒక్క గజం ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నించినా.. సాఫ్ట్‌వేర్ వెంటనే లావాదేవీని ఆపేస్తుంది.

**రియల్ ఎస్టేట్ మోసాలకు చెక్..** రియల్ ఎస్టేట్ వెంచర్ల పేరుతో కొనుగోలుదారులను మోసం చేసే విధానానికి కూడా ఈ కొత్త విధానంలో అడ్డుకట్ట పడుతుంది. వెంచర్లలో రోడ్లు, పార్కులు వంటి మౌలిక వసతుల కోసం స్థలాన్ని కేటాయించకుండా.. ఆ స్థలాన్ని కూడా ప్లాట్లుగా మార్చి అమ్మేస్తున్నారు. ఇకపై.. లేఅవుట్‌లోని రోడ్లు, పార్కులను ముందే డిక్లేర్ చేసి.. మిగిలిన ప్లాట్ల విస్తీర్ణం వాస్తవ భూమికి సరిపోతేనే రిజిస్ట్రేషన్లు జరిగేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయనున్నారు. ఈ టైటిల్ విధానం అమల్లోకి వస్తే.. భవిష్యత్తులో ఆస్తిపై ఎవరి పేరు మీద, ఎక్కడ, ఎంత విస్తీర్ణంలో ఆస్తి ఉంది అనే పూర్తి వివరాలు ఒకే పత్రంలో ఉంటాయి. దీనివల్ల నకిలీ పత్రాలు సృష్టించి అమ్మే ముఠాల ఆటలు సాగవు. ఆస్తి తగాదాలు సగానికిపైగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తున్నది. కొత్త విధానంలో.. ఆస్తి చరిత్రను పూర్తిగా పరిశీలించేందుకు 1983 నుంచి ఉన్న ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) వివరాలను కూడా అనుసంధానించనున్నారు. దీనివల్ల ఆ ఆస్తి గత 40 ఏళ్లుగా ఎవరెవరి చేతులు మారింది.. లింక్ డాక్యుమెంట్లు సరిగ్గా ఉన్నాయా అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం కావడం వల్ల ఆస్తి చరిత్ర మొత్తం ఆన్‌లైన్‌లో కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.

# అక్రమ మైనింగ్ కేసులో ఈడీ దూకుడు

- **పటాన్ చెరులో సంతోష్ సాండ్, గ్రానైట్ అక్రమ మైనింగ్**
- **గూడెం మధుసూదన్‌రెడ్డి, విక్రమ్ రెడ్డికి చెందిన రూ.78.93 కోట్లు విలువైన ఆస్తులు జప్తు**
- **ప్రభుత్వానికి రాయల్టీ నష్టం రూ.39.08 కోట్లు వాటిల్లినట్లు గుర్తింపు**
- **గ్రానైట్ కొనుగోలు చేసిన సంస్థలకు చెందిన రూ.1.12 కోట్లు ఫ్రీజ్**
- **మొత్తం రూ.80.05 కోట్లు విలువైన ఆస్తులను తాత్కాలిక జప్తు చేసిన ఈడీ**

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరులో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో ఎన్ఫోర్స్‌మెంట్ డై రెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు ముమ్మరం చేసింది. అక్రమ మైనింగ్తో ప్రభుత్వాన్ని మోసం చేసిన సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లై యజమాని గూడెం మధు సూదన్ రెడ్డి, జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ యజమాని విక్రమ్ రెడ్డికి చెందిన రూ.78.93 కోట్ల విలువైన 81 ఆస్తులను జప్తు చేయడంతో పాటు గ్రానైట్ కొనుగోలు చేసిన సంస్థలు చెల్లించాల్సిన రూ.1.12 కోట్ల ఫిక్స్ డిపాజిట్లను ఆయా బ్యాంకుల్లో అటాచ్ చేసింది. మొత్తంగా రూ.80.05 కోట్ల విలువైన స్థిర, చరాస్తుల ను తాత్కాలికంగా జప్తు చేసింది. ఈ మేరకు హైదరా బాద్ జోనల్ ఈడీ కార్యాలయం నవంబర్ 24న పత్రికా ప్రకటన విడుదల చేసింది.

అక్రమ మైనింగ్తో రూ.300 కోట్లకు పైగా లూటీ పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి సోదరుడు, గూడెం మధుసూదన్ రెడ్డి యజమానిగా ఉన్న సంతోష్ సాండ్, గ్రానైట్ సప్లై కంపెనీ పటాన్ చెరు మండలం లక్డారం గ్రామంలో పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ కు పాల్పడిందనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి ఎంక్వైరీ చేశారు. లీజు ముగిసినప్పటికీ గ్రానైట్ తవ్వకాలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మైనింగ్ చేసి నట్లు తేల్చి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేసిన ఈడీ అధికా రులు.. ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్ ద్వారా సర్కారుకు రూ.39 కోట్ల మేర రాయల్టీ ఎగవేయడం తో పాటు అక్రమ మైనింగ్ ద్వారా రూ.300 కోట్లు ఆర్జించినట్లు తేల్చారు. సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లైసేపేరుతో మైనింగ్ లైసెన్స్ ఉన్నప్పటికీ.. గూడెం మధుసూదన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి భాగస్వాములుగా ఉన్న జీవీఆర్ ఎంటర్ప్రైజెస్కు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చి నట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఇలా అక్రమంగా తరలించిన గ్రానైట్ అమ్మకాలపైనా ఈడీ దర్యాప్తు చేసింది. దర్యాప్తులో భాగంగా సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లై, జీవీఆర్ ఎంటర్ ప్రైజెస్తో పాటు గూడెం మధుసూధన్ రెడ్డి, విక్రమ్ రెడ్డి సహా ఇతర భాగస్వా ముల ఇండ్లలో గతంలో ఈడీ సోదాలు నిర్వహిం చింది. అప్పట్లో బినామీల పేరిట ఉన్న 81 ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేసింది. కోర్టు అనుమతితో తాజాగా రూ.1.12 కోట్ల ఫిక్స్ డిపాజి ట్లు సహా రూ.78.93 కోట్లు విలువ చేసే స్థిర చరాస్తు లను జప్తు చేసింది.

# జనవరి 1న ఆయుధాలు విడిచి లొంగిపోతాం: మావోయిస్టులు

మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు.ఎంఎంసీ (మహారాష్ట్ర- మధ్యప్రదేశ్-ఛత్తీస్గఢ్) జోన్ ప్రతినిధి అనంత్ పేరుతో లేఖను విడుదల చేశారు. జనవరి 1న ఆయుధాలను విడిచి లొంగిపోతామని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు బదులుగా అందరం ఒకేసారి లొంగిపోతామని తెలిపారు. మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, హిడ్మా ఎన్కౌంటర్తో పార్టీ బలహీనమైందని పేర్కొన్నారు. మిగతావారు లొంగిపోవాలన్న కేంద్రం విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. 2026 జనవరి 1న సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామన్నారు. ఆయుధాలు అప్పగించి ప్రభుత్వ పునరావాసాన్ని అంగీకరిస్తామని చెప్పారు. తమకు సహకరించే రాష్ట్రంలో లొంగిపోవడానికి సిద్ధమని పేర్కొన్నారు. అందరూ లొంగిపోయే వరకు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల ప్రభుత్వాలు సంయమనం పాటించాలని కోరారు. జనజీవన స్రవంతిలో కలిసేందుకు తమకు కొంత సమయం కావాలని నవంబర్ లో మావోయిస్టులు లేఖ రాసిన సంగతి తెలిసిందే.

# కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చేతికి ఓరుగల్లు మెగా ప్రాజెక్టులు

- **5 జిల్లాల పరిధి అభివృద్ధిలో మేజర్ రోల్**
- **ఏడాదిలో పట్టాలెక్కిన రూ.584 కోట్లకుపైగా విలువైన పనులు**
- **వరంగల్ టూరిజం,గ్రేటర్ అభివృద్ధిలో కీలకంగా కుడా నిధులు**




ఓరుగల్లు అభివృద్ధిలో 'కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ' (కుడా) కీలకంగా వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా ఏర్పడిన కుడా పాలకవర్గం మొదటి ఏడాది కాలంలో ఏకంగా రూ.584 కోట్లకు పైగా విలువైన పనులను పట్టాలెక్కించింది. ప్రభుత్వం తరపున కుడా లేబెట్లతో పాటు ఎల్ఆర్ఎస్ రూపంలో వచ్చిన నిధులను పలు మేజర్ ప్రాజెక్టులకు వినియోగిస్తోంది. గత ప్రభుత్వం లో ప్రపోజల్స్ ఆగిన పనులతో పాటు 'వరంగల్ మాస్టర్ ప్లాన్ 2041 అమలులో భాగంగా సరికొ త్త ప్రాజెక్టులు చేపడుతోంది. ప్రధానంగా వరంగల్ నగర రూపురేఖలు మారడానికి అవసరమయ్యే రింగురోడ్లు, జంక్షన్ల బ్యూటిఫికేషన్, వారసత్వ కట్టడాలు, పార్కులతో పాటు చెరువుల అందంగా తీర్చిదిద్దుతోంది.

**5 జిల్లాల పరిధిలో సేవలు..** : కుడా ప్రధానంగా వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలతో పాటు భూపాలపల్లి, సిద్ధిపేటలో నికొన్ని ప్రాంతాలతో కలిపి 5 జిల్లాల పరిధిలో ఉంది. 181 రెవెన్యూ గ్రామాలు, 1,805 స్వేర్ కిలోమీటర్ల ఏరియాలో సేవలు అందిస్తోంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 13 లక్షల జనాభా కుడా పరిధిలో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక కుడా ఆధ్వర్యంలో ఏడాదిలోనే రూ.584 కోట్ల పనులు చేపట్టగా, అందులో మేజర్గా పూర్తయ్యాయి. ఇంకొన్ని ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి.. రూ.352 కోట్లతో రింగ్ రోడ్, కాళోజీ కళాక్షేత్రం..గ్రేటర్ వరంగల్ అభివృద్ధిలో భాగమైన రింగ్ రోడ్ల నిర్మాణంలో కుడా నిధులే ప్రధానంగా ఉన్నాయి. 2010లో ఐఆర్ఆర్ కోసం అడుగులు పడగా ములుగు జిల్లా వైపు ఆరెపల్లి దామెర జంక్షన్ వరకు మాత్రమే రోడ్డు వచ్చింది. అక్కడి నుంచి కొత్తపేట, పైడిపల్లి, ఏనుమాముల, జానీపీరీలు మీదుగా నాయుడు పెట్రోల్ పంపు వరకు నిర్మించాల్సి ఉండగా, అవసరమయ్యే 60 నుంచి 70 ఎకరాల భూసేకరణలో బీఆర్ఎస్ సర్కార్ ఫెయిల్ అయింది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి కుడా అధికారులకు ఐఆర్ఆర్ పనులను క్లియర్ చేయాలని ఆదేశాలిచ్చారు. దీంతో అప్పటివరకు రైతులకు చెల్లించాల్సిన రూ.107 కోట్ల నిధులను 'కుడా' తరపున చెల్లించారు. నగరంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు పేరుతో గత ప్రభుత్వం 2014లో మొదలు పెట్టి పనులను సాగదీ సిన కాళోజీ కళాక్షేత్రం పనులను కాంగ్రెస్ సర్కారు రాగానే కుడా తరపున రూ.95 కోట్లను కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేయించారు. కుడా ఈ రెండు ప్రాజెక్టుల కోసమే రూ.202 కోట్లు మంజూరు చేసింది. ఇవేగాక మరో రూ.150

కోట్లతో వరంగల్ సిటీ చుట్టూరా 13 కిలోమీటర్ల ఐఆర్‌ఆర్ పరిధిలో రైల్వే శాఖతో కలిసి ఓవర్ బ్రిడ్జిలు. ఇతర నిర్మాణాలు

**నడుస్తున్నాయి. రూ.110 కోట్లతో టెంపుల్ టూరిజం..** స్మార్ట్ సిటీ, కుడా తరపున గతంలో భద్రకాళి బండ్ అభివృద్ధి చేయగా, రెండో దశలో కుడా భద్రకాళి టెంపుల్ సర్క్యూట్గా కిలోమీటర్ దూరంలో ఐదారు టూరిజం స్పాట్లు ఉండేలా పనులు చేపట్టిం ది.

మొదటి దశలోనే రూ.110 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టగా, భద్రకాళి ఆలయానికి మాడవీధు లు, నాలుగు వైపులా రాజగోపురాల నిర్మాణాలకు రూ.30కోట్లు కేటాయించారు. మరోరూ. 10కోట్లతోవేద పాఠశాల, ఇతర పనులు చేపట్టనున్నారు. భద్ర కాళి చెరువు పూడికతీత, 9 చోట్ల ఐలాండ్స్ ఏర్పాటు కురూ.10 కోట్లతో పనులు చేపట్టగా, మరో రూ.60 కోట్లతో చెరువుపై రోప్ వే, గ్లాస్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. రూ.3 కోట్లతో కాకతీయ మ్యూజికల్ గార్డెనన్ను రీఓపెనింగ్ కు చర్యలు తీసుకు. న్నారు.

**రూ.150 కోట్లతో జంక్షన్లు, గేట్ వేలు, నయా బస్టాండ్..** వరంగల్ ట్రైసిటీ పరిధిలోని ప్రధాన జంక్షన్లన్నీ ఇప్పుడు పర్యాటకులను ఆకర్షించేలా తీర్చిదిద్దారు. కుడా తరపున గతంలో కొన్ని జంక్షన్లను అందంగా మార్చగా, గడిచిన ఏడాదిలో కుడా తరపున రూ.30 కోట్లతో మరిన్ని మెయిన్ రోడ్లు, జంక్షన్లను కలరు ల్గా డెవలప్ చేశారు. వరంగల్ రైల్వే స్టేషన్ ముందు అత్యాధునిక బస్టాండ్ నిర్మాణానికి రూ.75 కోట్లు, రూ.4 కోట్లతో సిటీ చుట్టూరా ప్రధాన ద్వారాలు, (గేట్ వే), మడికొండ ఆక్సిజన్ పార్క్ అభివృద్ధికి రూ.10 కోట్లు, కరీంనగర్ మార్గంలోని ఎల్కతుర్తి జంక్షన్ డెవలప్మెంట్కు రూ.4.29 కోట్లు, హనుమకొండ కలెక్టరేట్ బంగ్లాను వారసత్వ సంపదగా సయా లుక్, వరంగల్ మొగిలిచర్లలో ఏకలవ్య గుడి, వెయ్యి స్తంభాలగుడి, ఖిలా వరంగల్ అభివృద్ధి, వరంగల్ తూర్పులో ప్రత్యేక షాదిఖానాల నిర్మాణ పనులు నడుస్తున్నాయి.

**జనం మెచ్చేలా రూ.600 కోట్ల కుడా ప్రాజెక్టులు..** కాంగ్రెస్ సర్కారు వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కుడా నిధులతో ఏడాదిలోనే జనం మెచ్చేలా దాదాపు రూ.600 కోట్ల పనులు చేపట్టాం. గత ప్రభుత్వాల్లో మూలకుపడ్డ ఇన్నర్ రింగ్ రోడ్, కాళోజీ కళాక్షేత్రం, వరంగల్ బస్టాండ్, భద్రకాళి మాడవీధులు, చెరువు బ్యూటిఫికేషన్ వంటి ఎన్నో పనులకు వెంటనే నిధులు కేటాయించి పనులు చేశాం. రోడ్లు, జంక్షన్లను అందంగా తీర్చిదిద్దినం. భవిష్యత్తులోనూ ఓరుగల్లు నూతన నగర నిర్మాణంలో కుడా ప్రాజెక్టులు అలానే ఉంటాయ్.

–కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

# తెలంగాణకు సమాన వాటా ఇవ్వలేరు

- **ఇది మూడో ట్రిబ్యునల్.. తొలి రెండు ట్రిబ్యునళ్ల కేటాయింపులను మార్చలేరు**
- **విభజనచట్టంలోని సెక్షన్ 89 ప్రకారమే కేటాయింపులుండాలి**
- **కృష్ణా జలాలపై బ్రజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ముందు ఏపీ వాదన**

హైదరాబాద్: కృష్ణా జలాల్లో నీటి వాటాలపై ఏపీ మరోసారి అడ్డంగా వాదించింది. తెలంగాణకు సమాన వాటాలను ఇవ్వడానికి లేదని పేర్కొంది. ఇప్పటికే కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ 1 (బచావత్), కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ 2 (బ్రజేశ్ కుమార్)లు నీటి వాటాలను కేటాయించేశాయని తెలిపింది. బచావత్ అవార్డు ఇప్పటికే అమల్లో ఉండగా.. బ్రజేశ్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ఇచ్చినా ఇంకా అమల్లోకి రా ల్లేదని పేర్కొంది. ఇప్పుడు వాదనలు వింటున్నది కేడబ్ల్యూడీటీ2 అయినా.. ఇది మూడో ట్రిబ్యునల్ కిందే లెక్కకు వస్తుందని వాదించింది. ఈ నేపథ్యం లోనే తొలి రెండు ట్రిబ్యునళ్లు ఇచ్చిన అవార్డులను మూడో ట్రిబ్యునల్ మార్చడానికి లేదని అడ్డంగా వాదించింది. నవంబర్ 25న కృష్ణా జల వివాదాల పై బ్రజేశ్ కుమార్ ట్రిబ్యునల్లో ఏపీ వాదనలు కొన సాగాయి. ఈ సందర్భంగా తెలంగాణకు క్లీన్ స్లేట్ థియరీ (కేటాయింపులు కాకముందు ఉన్న నీళ్ల నుంచి) ప్రకారం సమాన వాటాలను ఇవ్వలేమని ఏపీ తేల్చి చెప్పింది. ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 89 పరిధి మేరకే కేటాయింపులుంటాయని, సెక్షన్ 89ను మార్చడానికి లేదని తేల్చి చెప్పింది. కనుక ఆ సెక్షన్ ప్రకారం ఇచ్చిన కేటాయింపులను మా ర్చడానికి లేదని స్పష్టం చేసింది. నాగార్జునసాగర్, శ్రీశైలం, పులిచింతల, చెన్నై వాటర్ సప్లైస్కీమ్వంటి కామన్ ప్రాజెక్టులకు ఓ సమగ్రమైన పద్ధతి ద్వారా నీటి కేటాయింపులను చేసే అవకాశం ఉందని పేర్కొంది. షెడ్యూల్ 11లోని ప్రాజెక్టుల అలకేషన్స్ ను మార్చలేరని తెలిపిం ది. అయితే, ఇవన్నీ అయి పోయాక మిగతా వాటర్ ఏవైనా ఉంటే.. ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులకు నీటి కేటాయింపులను చేయ వచ్చని వాదించింది. అంతేగాకుండా బచావత్ ట్రిబ్యునల్ అవార్డులోని క్లాజ్ 11 ప్రకారం తుంగ భద్ర డ్యామ్ వాటాల కేటాయింపులనూ మార్చడా నికి లేదని తెలిపింది. హైలెవెల్ కెనాల్, లో లెవెల్ కెనాల్, ఆర్డీఎస్, కేసీ కెనాల్కు ఉన్న కేటాయింపు లు యథావిధిగా ఉంటాయని స్పష్టం చేసింది

# వికసిత్ భారత్ 2047 నిర్మాణంలో పౌర సేవకులు కీలక పాత్ర పోషిస్తున్నారు : ఉప రాష్ట్రపతి

- **భారతదేశ పరోక్ష పన్ను వ్యవస్థను క్రమబద్ధీకరించిన ఒక మైలురాయి సంస్కరణ జీఎస్టీ**
- **పన్ను ఎగవేత దారులను అరికట్టాలి - చట్టాలు సమాజ శ్రేయోభిలాష కోసం ఉన్నాయి**
- **వాటిని సమర్థవంతంగా అమలు చేయాలి: ఉపరాష్ట్రపతి**
- **ఐజిఓటి కర్మయోగి సామర్థ్య నిర్మాణానికి ఒక అద్భుతమైన వేదిక : ఉప రాష్ట్రపతి**



అక్షర ఉదయమ్ – అమరావతి : భారత ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఆంధ్రప్రదేశ్‌లోని పాల సముద్రంలో ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదక ద్రవ్యాలు (ఎన్ఏసిఐఎన్)లో వివిధ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి ప్రసంగించారు. 2024లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల సముద్రంలో కొత్తగా నిర్మించిన ఎన్ఏసిఐఎన్ ప్రాంగణాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, భారతదేశ కస్టమ్స్, జీఎస్టీ పరిపాలనకు సామర్థ్య నిర్మాణానికి కేంద్రంగా ఎన్ఏసిఐఎన్ ఒక ప్రముఖ సంస్థగా అవతరించిందని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు.

శిక్షణ పొందిన అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అఖిల భారత సేవల పితామహుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని దేశం జరుపు కుంటున్నందున ఈ సంవత్సరం ప్రత్యేక ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. సర్దార్ పటేల్ దార్శనిక నాయకత్వం వలస రాజ్యాల భారతదేశాన్ని బలమైన, వికసిత్, ఆత్మనిర్భర్ భారత్‌గా మార్చడానికి పునాది వేసిందని ఆయన అన్నారు.

2026లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఉప రాష్ట్రపతి ప్రశంసించారు, దీనిని పౌర సేవల నియామకంలో “యోగ్యత, సమగ్రత, న్యాయానికి సంరక్షకుడు”గా అభివర్ణించారు. సమ్మిళిత అభివృద్ధి అవసరాన్ని ఉప రాష్ట్రపతి నొక్కి చెప్పారు. సంపద సృష్టి, సంపద పంపిణీ రెండూ సమానంగా ముఖ్యమైనవని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంపద సృష్టి, జాతీయ పురోగతి కోసం సంపద పంపిణీ రెండింటిపై బలమైన ప్రాధాన్యత ఇచ్చారని ఆయన అన్నారు.

ఉప రాష్ట్రపతి జీఎస్టీని దేశ పరోక్ష పన్ను వ్యవస్థను క్రమ బద్ధీకరించిన ఒక మైలు రాయి సంస్కరణగా అభివర్ణించారు. పన్ను ఎగవేత దారులను అరికట్టాలి, శిక్షించాలి అని ఆయన నొక్కి చెప్పారు, సమాజం, దేశం యొక్క శ్రేయోభిలాష కోసం చట్టాలు రూపొందించ బడతాయని ఆయన అన్నారు. భూమి యొక్క చట్టాన్ని అమలు చేయాలి, ఈ బాధ్యత అధికారుల చేతుల్లో ఉందని ఆయన అన్నారు.

వికసిత్ భారత్ ట2047 దార్శనికతను సాకారం చేసుకోవడంలో పౌర సేవకుల పాత్ర గురించి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి ప్రయాణం చివరి మైలు డెలివరీ, సమ్మిళిత వృద్ధి చుట్టూ కేంద్రీకృతమై ఉందని ఆయన అన్నారు. సంస్థలు, దేశాలు సమిష్టి కృషి ద్వారా నిర్మించ బడతాయని పేర్కొంటూ, వ్యక్తిగత శ్రేష్ఠత కంటే జట్టు శ్రేష్ఠతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ప్రొబేషనర్లను ప్రోత్సహించారు.

ప్రపంచం వేగంగా మారుతోందని, సాంకేతికత ప్రతిరోజూ అభివృద్ధి చెందుతుందని, అందువల్ల అధికారులు



కొత్త అవసరాలను తీర్చడానికి తమను తాము నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. మెరుగైన పారదర్శకత, పాలన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్ మరియు బ్లాక్‌చెయిన్ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించాలని ఆయన అధికారులను ప్రోత్సహించారు. ఎప్పుడైనా, ఎక్కడైనా సామర్థ్యాన్ని పెంపొం దించడానికి ఐజిఓటి కర్మయోగిని "అద్భుతమైన వేదిక"గా ఆయన హైలైట్ చేశారు.

తన ప్రసంగాన్ని ముగించిన ఉప రాష్ట్రపతి, దాదాపు 12 లక్షల మంది యుపిఎస్సి అభ్యర్థులలో, ప్రతి సంవత్సరం కేవలం 1,000 మందిని మాత్రమే ఎంపిక చేస్తున్నారని పేర్కొంటూ, ప్రొబేషనర్ల అపారమైన కృషిని గుర్తించారు. 140 కోట్ల మందిలో, వారు ఇప్పుడు సమాజంలో అర్థవంతమైన మార్పు తీసుకు రావడానికి అరుదైన అవకాశాన్ని కలిగి ఉన్నారని ఆయన అన్నారు. "గొప్ప శక్తితో గొప్ప బాధ్యత వస్తుంది" అని ఆయన వారికి గుర్తు చేస్తూ, ఈ అవకాశాన్ని దేశ సేవలో ఉపయోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, భారత ఉప రాష్ట్రపతి కార్యదర్శి అమిత్ ఖరే, డైరెక్టర్ జనరల్, ఎన్ఏసిఐఎన్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అణు విద్యుత్ ప్రాజెక్ట్ కోసం అవకాశం ఇవ్వండి..! అదానీ గ్రూప్ సంచలన ప్రకటన

భారతదేశ అణు విద్యుత్ రంగం ప్రైవేట్ కంపెనీలకు తలుపులు తెరుస్తోంది. ప్రధాని మోడీ సూచన మేరకు, అదానీ గ్రూప్ రూ.1.57 లక్షల కోట్ల పెట్టుబడితో ప్రవేశానికి ఆసక్తిని చూపింది. ఇంధన భద్రత, ఉత్పత్తి సామర్థ్యం కోసం PPP నమూనాను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశం ఉంది. భారతదేశ అణు విద్యుత్ రంగంలోకి ప్రైవేట్ కంపెనీలు ప్రవేశించడానికి తలుపులు తెరిచి ఉన్నట్లు కనిపిస్తోంది. భారతదేశ ఇంధన భద్రత, ఉత్పత్తి సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం త్వరలో దేశంలోని కఠినంగా నియంత్రించబడిన అణు రంగాన్ని ప్రైవేట్ పెట్టుబడిదారులకు తెరవవచ్చని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల సూచనప్రాయంగా తెలిపారు. ప్రధాన మంత్రి ప్రకటన వెలువడిన 24 గంటల్లోనే అదానీ గ్రూప్ ఈ రంగంలోకి ప్రవేశించడానికి ఆసక్తిని వ్యక్తం చేసింది. ప్రభుత్వం అణు విద్యుత్ కోసం ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (PPP) నమూనాను ప్రవేశపెడితే, తమ కంపెనీ పాల్గొనడానికి పూర్తిగా సిద్ధంగా ఉందని అదానీ గ్రూప్ పేర్కొంది. అణు ప్రాజెక్టులతో ముడిపడి ఉన్న అతిపెద్ద సవాలు, బాధ్యత చట్టాలు - అంటే ప్రమాదం జరిగితే బాధ్యతను నిర్ణయించే చట్టాలు - స్పష్టంగా స్థాపించబడిందని కూడా గ్రూప్ పేర్కొంది. ఈ రంగంలో ప్రైవేట్ కంపెనీలు పనిచేయడం ఇది చాలా సులభతరం చేస్తుంది. EDF వంటి విదేశీ కంపెనీలు భారతదేశంలో అణు రియాక్టర్లను నిర్మించగలిగితే, భారతీయ కంపెనీలు కూడా అదే చేయగలవని అదానీ గ్రూప్ వాదిస్తోంది.

**నిధుల కోసం అదానీ గ్రూప్ మెగా ప్లాన్...** ఇంతలో అదానీ గ్రూప్ తన భారీ పెట్టుబడి కార్యక్రమానికి సంబంధించి ఒక ముఖ్యమైన అప్డేట్‌ను కూడా అందించింది. రాబోయే కాలంలో కంపెనీ రూ.1.57 లక్షల కోట్ల మూలధన వ్యయాన్ని ప్లాన్ చేస్తోంది. ఈ మెగా ప్లాన్‌కు నిధులు సమకూర్చడానికి, కంపెనీ సుమారు రూ.90,000 కోట్ల రుణాన్ని సేకరించడానికి సన్నాహాలు చేస్తోంది. అదానీ గ్రూప్ %౧ఒం% జుక్షిందర్ రాబీ సింగ్ ప్రకారం.. కంపెనీ ఇప్పటివరకు సుమారు రూ.80,000 కోట్ల మూలధనాన్ని పెట్టుబడి పెట్టింది. మిగిలిన మొత్తాన్ని అంతర్గత వనరులు, ఈక్విటీ మిశ్రమం ద్వారా సేకరిస్తారు. సుమారు రూ.36,000 కోట్లు అంతర్గత వనరుల నుండి వస్తాయని అంచనా వేయగా, సుమారు రూ.44,000 కోట్లు బయటి నుంచి రుణం, ఈక్విటీ ద్వారా సేకరిస్తారు. మొత్తంగా కంపెనీ దాని మూలధన లక్ష్యం రూ.1.57 లక్షల కోట్లకు సమానమైన నిధులను సేకరిస్తుంది.

# నన్ను సవాల్ చేస్తే భాజపా పునాదులు కదిలిస్తా...

## బెంగాల్ లో ఎస్ఐర్ వ్యతిరేక నిరసనలు చేపట్టిన : సీఎం మమత

బోన్గావ్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవ రణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి ఆందోళన 80%ఆ%62 పట్టారు. నవంబర్ 25న బిన్గావ్ లోని చందపారా నుంచి 24 పర గణాల జిల్లాలోని ఠాకుర్నగర్కు 3 కి.మీ. పాదయాత్ర చేప ట్టారు. దీనికి ముందు బిన్గా వ్లో ప్రజలను ఉద్దేశించి మాట్లా డిన ఆమె.. ఎన్నికల సంఘం (ఈసీ) పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపించారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా... ఎన్ని రూ. కోట్లను ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని అన్నారు. "మీరు నన్ను లక్ష్యంగా చేసుకుని బెంగాల్లో రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తే... దేశవ్యాప్తంగా మీ పార్టీ పునాదులను కదిలిస్తా గాయపడిన పులి మరింత ప్రమాదకరమైనది" అని భాజపాపై మమత ధ్వజమెత్తారు. ప్రాణాలు ఎంతో విలువై నవని, ఎస్ఐఆర్ భయంతో బలవన్మరణాలకు పాల్పడవద్దంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. 2024 లోక్సభ ఎన్నికల్లో ఓట్లు వేసిన వారెవరూ నిజమైన ఓటర్లు కాదంటే... అసలు భాజపాకు పరిపాలించే హక్కే లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో మతువా



మెజారిటీ ప్రాంతాల్లోని ఓటర్లు 'సీఏఏ' కింద తమను తాము విదేశీ యులుగా ప్రకటించుకుంటే వెంటనే ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొల గిపోతాయన్నారు. బెంగాల్ లో ఎస్ఐఆర్ అనం తరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, భాజపా సృష్టించిన గంద రగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. ఈ ప్రక్రి యను రెండు, మూడేళ్లపాటు నిర్వహిస్తే సహక రిస్తామని చెప్పారు.

# కమీషన్ల కోసమే చెక్ డ్యామ్ లు కడుతున్నరు

## కాంట్రాక్టర్ల ఆస్తులు సీజ్ చేయాలి కేంద్రమంత్రి బండి సంజయ్

ప్రజలకోసం, రైతుల కోసం కాకుండా కమీషన్ల కోసం చె క్యాముల్లు కడుతున్నారని కేంద్ర హోంశాఖ సహా యమంత్రి బండిసంజయ్ ఆరోపించారు. గత ప్రభుత్వంలో మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఆగడం లేదన్నారు. ప్రణాళిక, క్వాలిటీ లేకుండా చెక్ డ్యాముల్లు నిర్మిం చారని ఆర్నేళ్లుగా ఫిర్యాదులు వస్తున్నా పట్టించు కోవడం లేదన్నారు. గతంలో సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల్లోనూ చెక్ డ్యాముల్లు కూలిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆయా ఘటనలపై విచారణ జరపాలని, బాధ్యులైన కాంట్రాక్టర్ ఆస్తులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తొత్తులుగా పనిచేసిన వాళ్లకు కూడా పైసలు తీసుకుని మంచి పోస్టింగ్లు ఇస్తు న్నారని, అలాంటి ఆఫీసర్లకు బీఆర్ఎస్ లీడర్లే పై సలిచ్చి పంపిస్తున్నారని ఆరోపించారు.

కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి నవంబర్ 24న జమ్మి కుంట, హుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించారు. దాదాపు రూ.2 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందజేసి, సేవలను ప్రారంభించారు. అనంతరం మీడియాతోమాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం పోతోందన్నారు. చాలా ఆస్పత్రుల్లో సూదులు, మందులు, దూది కూడా ఉండటం లేదన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా ఇస్తున్న నిధులను వాడుకో వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. తన బర్త్ డే సందర్భంగా వేములవాడ, జమ్మికుంట, హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రుల కు ఎన్ఎండీసీ సాయంతో రూ.4 కోట్ల విలువైన వైద్యపరికరాలు అందించినట్లు చెప్పారు. ఆ పరి కరాలను సరిగా వాడుకోకుంటే వాటిని వాపస్ తీసుకుపోయి ఇతర చోట్ల అందిస్తానని అన్నారు. గతంలో వేములవాడ, కరీంనగర్ ఆస్పత్రులకు అంబులెన్స్ లు ఇవ్వగా.. వాటిని వాడుకోలేదని, దాంతో వాపసు తీసుకుని వేరే ఆస్పత్రులకు పంపి నట్టు గుర్తు చేశారు.

# విలీనానికి GHMC కౌన్సిల్ ఆమోదం

- **స్టడీ చేసి ప్రభుత్వానికి త్వరలో రిపోర్టు**
- **ఏడాది కిందట ఓఆర్ ఆర్ పరిధిలోని మున్సిపాలిటీల్లో 51 జీపీల విలీనం**
- **ఇప్పుడు గ్రేటర్ లోకి... తరువాత విభజనేనా ?**

గ్రేటర్ హైదరాబాద్ విస్తరణకు సంబంధించి తొలి అడుగు పడింది. ఔటర్ రింగ్ రోడ్ పరిధితో పాటు దానిని ఆనుకుని ఉన్న 27 మున్సిపాలి టీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు జీహెచ్ఎంసీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. జీహెచ్ఎంసీ చట్టం-1955 ప్రకారం ఈ ప్రతిపాదనపై పరిశీలన చేసి, అవసరమైన అధ్యయనం నిర్వహించి, అభిప్రాయాలను తెలియజేయాలని ప్రభుత్వం కోరింది. ఈ మేరకు సర్కార్ మెమో నంబర్ 5924/ఎంఏ(1) / 2024, 21-11-2025 ప్రకారం ప్రియాంబులన్ను జీహెచ్ఎంసీ సర్వస భ్య సమావేశం ముందు టేబుల్ ఐటమ్ 2 గా మేయర్ ప్రవేశపెట్టారు. దీనిపై స్టడీ చేసి సమ గ్రమైన రిపోర్టుని కౌన్సిల్ ప్రభుత్వానికి అందివ్వ నుంది.

**గతేడాది మున్సిపాలిటీల్లోకి...** గతేడాది డిసెంబర్ 6న ఓఆర్ఆర్ పరిధిలోని 51 గ్రామ పంచాయతీలను ఆయా మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఇందులో రంగారెడ్డి జిల్లా పరిధిలో 12 గ్రామాలను నాలుగు మున్సిపాలిటీల్లో కలపగా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని 28 గ్రా మాలను ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో 11 గ్రామాలను అక్కడి రెండు మున్సిపాలిటీల్లో కలిపారు. ఇప్పుడు ఈ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీంలో విలీనం చేసేందుకు అడుగు పడింది. నగర విస్తరణ ఉద్దేశం అభివృద్ధి కోసమేనని అధికారులు చెప్పు న్నారు. ప్రస్తుతం జీహెచ్ఎంసీ 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండగా, విలీనం జరిగితే
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ 2,040 చదరపు కిలోమీటర్ల మేర పెరగనుంది.

**విలీనం తర్వాత విభజన?** ప్రస్తుతం జీహెచ్ఎంసీలో 150 డివిజన్లుండగా కొత్తగా 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు విలీనంతో... జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్య మరింత పెరుగుతుంది. విస్తీర్ణం కూడా పెరుగు తుండడంతో అడ్మినిస్ట్రేషన్లో భాగంగా జీహె చ్ఎంసీని మూడు, లేదా నాలుగు కార్పొరేషన్లు గా విభజించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కౌన్సిల్ గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరి 10తో ముగియనున్న నేపథ్యంలో ఆ తర్వాతే ఈ ప్రక్రియ మొదలవుతుందని సమాచారం. గ్రేటర్ లో మూడు పోలీసు




కమిషనరేట్ల తరహాలోనే మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని ఇప్ప టికే పలుమార్లు చర్చలు జరిగాయి. అయితే, నాలుగు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తే నాలుగు వైపులా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలిసింది. మూడా, నాలుగా అన్నది నిర్ణయం తీసుకున్న తర్వాతే కా ర్పొరేషన్ల వారీగా వార్డుల విభజన చేసి ప్రభుత్వం ఎన్నికలకు వెళ్తుందని ప్రచారం జరుగుతోంది.

**చర్చలేకుండా విలీనం చేస్తరా? ఎమ్మెల్యే జుల్ఫీకర్ అలీ**
జీహెచ్ఎంసీ విలీనంపై చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ నిరసన వ్యక్తం చేయగా మేయర్ సముదాయించేందుకు ప్రయత్నించారు. ఆయన వినకపోగా. పోడియం వద్ద టేబుల్ పై కొట్టడం తో సమావేశాన్ని నిరవధిక వాయిదా వేస్తున్నట్లు మేయర్ ప్రకటించారు. సమావేశంలో 46 అజెం డాలపై సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారని, రెండు టేబుల్ ఐటమ్స్కు ఆమోదం తెలిపినట్లు మేయర్ ప్రకటించారు.

**విలీనం కానున్న మున్సిపాలిటీలివే...**
మేడ్చల్ జిల్లాలోనివి: మేడ్చల్, బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్, నిజాంపేట్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, దుండిగల్, కొంపల్లి.

రంగారెడ్డి జిల్లాలోనివి: బడంగ్ పేట్, మీర్పేట్, బండ్లగూడ జాగీర్, పెద్ద అంబర్పేట్, తుర్కయాంజల్, ఆదిబట్ల, జల్పల్లి, శంషాబాద్, మణికొండ, తుక్కుగూడ, నార్సింగి, సంగారెడ్డి జిల్లాలోనివి: బొల్లారం, తెల్లాపూర్, అమీన్పూర్

# తుపాకీ తాకట్టు పెట్టి మరీ

- **అంబర్ పేట్ లో పని చేసిన 2020 బ్యాచ్ ఎస్ఐ**
- **బంగారం రికవరీ స్వాహా చేసి ఆపై తాకట్టు పెట్టి**
- **తుపాకీ ఆచూకీ కోసం ట్రాన్స్ఫర్ట్ అధికారుల విచారణ**



నగరంలోని అంబర్పేట పోలీసు స్టేషన్లో ఎస్ఐగా పని చేసిన భాను ప్రకాష్ రెడ్డి బరితెగంతాడు. కేసులో నిందితుల నుంచి రకవరీ చేసిన బంగారం స్వాహా చేసి తాకట్టు పెట్టుకున్నాడు. అంతతో ఆగకుండా తన సర్వీస్ పిస్టల్ విషయంలో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారంతో అది మిక్సింగ్ అయింది. బంగారం గోల్ మాల్ వ్యవహా రంలో ఎస్ ఐ పై కేసు నమోదు చేసిన అంబర్పేట పోలీసులు మాయమైన పిస్టల్ విషయంపైనా తీస్తున్నారు. ప్రస్తుతం భాను ప్రకాహ్ రెడ్డి ట్రాన్స్ఫోర్ట్ పోలీసులు విచారిస్తున్నారు. ఇతడికి ఆంధ్రప్రదేశ్ 2. ఉద్యోగం సైతం రావడం గమనార్హం.

ప్రస్తుతం అంబర్ పేట్ ఎస్ ఐ గా ఉన్న ఈయన ఈ ఏడాది ఏప్రిల్లో నమోదైన సర్వెంట్ థెఫ్ట్ కేసును దర్యాప్తు దేశారు. యజమాని ఇంట్లో కాజేసిన 5తులాలు బంగారం పని వాళ్లను అరెస్ట్ చేసి, సోత్తు రికవరీ చేశాడు. ఈ పసిడిని పిర్యాదుదారుడు కోర్టు ద్వారా తీసుకోవడానికి షూరిటీలు సమర్పించాల్సి ఉంటుంది. అది ఇష్టం లేని యజమాని తన వద్ద పని చేశారన్న ఉద్దేశంతో నిందితులతో రాజి చేసుకున్నాడు. ఈ మేరకు లోక్ అదాలత్లో పిటిషన్ దాఖలు చేయడంతో కేసు మూసే కారు. ఆ బంగారం తిరిగి ఇవ్వడంతో ఎస్ఐ ఆలస్యం చేస్తుండ తో యజమాని ఉన్నతాధికారులకు ఫిర్యాదు. చేశాడు.

**కేసు దర్యాప్తులో ఉండగా మరో ఉదంతం..** ఉన్నతాధికారుల ఆదేశం మేరకు దీనిపై అంబరే పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. ఈ నేపథ్యంలో భానుప్రకాష్ రెడ్డి ఆ బంగారాన్ని స్థానిక యువకుడి ద్వారా తాకట్టు పెట్టిం చాడని, అలా వచ్చిన రూ.3 లక్షలు బెట్టింగ్కు వాడి నట్టు తేలింది. ఈ కేసు వెలుగులో కావడంతో ఉన్నతాధికారులు బాను ప్రకాష్ పై చర్యలకు ఉవ క్షమించారు. ఇది దర్యాప్తులో ఉండగానే మరో విషయం వెలుగులోకి వచ్చింది. బానుప్రకాష్ పోలీసు విభాగం వేటాయించిన సర్వీస్ పిస్టల్ మాయమైందని తేలడంతో అధికారులు ఉలిక్క పడ్డారు.

**ఎస్ ఐ లాంగ్ లీవ్లో ఉండగా పిస్టల్ మాయం...** భాను ప్రకాష్ వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికీ ఈ మే నుంచి రెండు నెలల పాటు సెలవులో ఉన్నాడు. ఆయుధాల అడిటింగ్ అదే మే నెలలో జరిగినపుడు తుపాకీ అతని వద్దనే ఉంది. సెలవులో వెళ్లి సమయంలో తన టేబుల్ లోనే తుపాకీ తూటాలు పెట్టానని అతడు చెబుతున్నాడు. ఈ నెల 12న మరోసారి ఆయుధాల ఆడిటింగ్ జరిగింది. ఈ సందర్భంలో తపాకి కనిపిందట్లేదని, తూటలు మాత్రమే ఉన్నాయని అతడు అన్నతాధికారులకు చెప్పాడు. పోలీసు పరీక్షలు ముగించుకుని జూన్ అఖరులో తిరిగి వచ్చానని, అప్పటి నుంచి తుపాకి కనిపించట్లేదని పేర్కొన్నాడు. దీంతో షాక్ తిన్న ఉన్నతాధికారులు దీనిపై లోతుగా ఆరా తీశారు. సందర్భంలో బాను ప్రకాష్ పోలీస్ స్టేటస్ లోని సీసీ కెమెరాల్లోని వివరాలు పరిశీలించాలంటూ కోరారు.

ఓవైపు తుపాకీకోసం బాను ప్రకాష్ అది దొరికిందని భద్రత కోసం ఇంటి వద్దే ఉంచానని అధికాదులకు చెప్పాడు. ఎన్నిసార్లు కోరినా తీసుకురా కపోవడంతో అనుమానించిన అధికారులు లోతుగా ప్రశ్నించగా కనిపించట్లేదని పేర్కొ న్నాడు. దీన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాకారులు వివిధ కోనాల్లో విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం భాను ప్రకాష్ ను టాస్క్ ఫోర్స్ పోలీ అదువులోకి తీసుకున్నారు. ఇతడు పొంతన లేని సమాధానం చెబుతుందడం తో . తెలియదని అంటుండటంతో సాంకేతికంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. బంగారం మాదిరిగానే పాకీని సైతం బాను ప్రకాష్ తాకట్టు పెట్టి ఉంటారని, ఆ డబ్బున బెట్టింగ్కు వాడి ఉంటాదని మానిస్తున్నాడు. ఇతగాడు త్వరలోనే పోలీసు విభాగం నుంచి రిలివ్, ఏపీలో గ్రూప్-2 ఉద్యోగంలో చేరాల్సి ఉందని తెలిసింది.

# తెలంగాణలో పెన్షన్ పొందేవారికి శుభవార్త.. ఇకపై ఆ ఇబ్బంది ఉండదు...



చేయూత పింఛన్లు పొందే వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు వేలిముద్ర సమస్యలు రాకుండా ఉండేందుకు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో అధికారులు ముఖ గుర్తింపు ప్రక్రియను ప్రారంభించారు. వేలిముద్ర స్కాన్ కాక ఇబ్బంది పడుతున్న లబ్ధిదారుల కోసం సెర్ప్ సిబ్బంది నేరుగా ఇళ్లకే వెళ్లి పింఛన్ ధృవీకరణ చేస్తున్నారు. చేయూత పింఛన్లు పొందే వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు వేలిముద్ర సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో అధికారులు కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. పింఛన్ తీసుకునే సమయంలో ఇకపై వేలిముద్రపై ఆధారపడ కుండా ముఖ గుర్తింపు యాప్ ద్వారా ధృవీకరణ చేయడం ప్రారంభించారు. వయస్సు ఎక్కువగా ఉండడం, ఆరోగ్య సమస్యలు, చర్మ సంబంధిత ఇబ్బందుల కారణంగా చాలామంది లబ్ధిదారులకు వేలిముద్ర స్కాన్ అవడం కష్టమవుతోంది. వేలిముద్ర తిరస్కరించబడితే ఆధార్ కేంద్రాలకు వెళ్లి అప్‌డేట్ చేయించుకోవాల్సి రావడం వృద్ధులకు పెద్ద ఇబ్బంది. ఈ పరిస్థితిని మార్చేందుకే అధికారులవి కొత్త చర్యలు ప్రారంభించారు. మేడ్చల్ జిల్లాలో మొత్తం 2.67 లక్షల మంది పింఛన్‌దారుల్లో పెద్ద సంఖ్యలో వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఉన్నారు. వీరిలో చాలామంది బ్యాంకులు లేదా తపాలా కార్యాలయాలకు రాలేని పరిస్థితుల్లో ఉండడంతో సెర్ప్ సిబ్బంది నేరుగా వారి ఇళ్లకే వెళ్లి ముఖ గుర్తింపు ప్రక్రియను పూర్తిచేస్తున్నారు. బ్యాంకులకు వచ్చే లబ్ధిదారుల గుర్తింపును కూడా ఇదే యాప్ ద్వారా త్వరగా పూర్తి చేస్తున్నారు. ముఖ గుర్తింపు ద్వారా ధృవీకరించిన సమాచారం సంబంధిత శాఖలకు పంపించేలా వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీంతో పింఛన్ చెల్లింపులు ఆలస్యం కాకుండా సులభంగా పూర్తవుతున్నాయి. సిబ్బందికి ఇప్పటికే ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, ఈ విధానం లబ్ధిదారులకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్త చెప్పారు. కాగా త్వరలోనే ఈ పద్ధతిని మొత్తం రాష్ట్రంలో అమలు చేయాలనే ప్రణాళిక ప్రభుత్వం సిద్ధం చేస్తోంది.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేపై రేప్ కేసు

## పదవికి రాజీనామా చేయాలని నేతల డిమాండ్

కేరళ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం చోటుచే సుకుంది. పాలక్కాడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాహుల్ మాంకూట్టత్తిల్పై రేప్ కేసు నమోదైంది. దీంతో త్వరలోనే ఆయనను అరెస్ట్ చేసే అవకాశం ఉంది. 2025 ఆగస్టులో మొదలైన ఈ వివాదంలో ఇవాళ పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ మహిళను పెళ్లి చేసుకుంటానని ఎమ్మెల్యే ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరో పణలు ఉన్నాయి. తాను గర్భం దాల్చితే బలవం తంగా ఎమ్మెల్యే అబార్షన్ చేయించారని బాధితు రాలు ఆరోపించింది. దీంతో పోలీసులు ఎమ్మెల్యే రాహుల్ మాంకూట్టత్తిల్పై ఐపీసీ సెక్షన్ 376, సెక్షన్ 354ఏ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. కాగా, రాహుల్ గతంలోనూ ఓ మలయాళ సినీ నటికి అసభ్యకర ఎస్ఎంఎస్లు, లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం అతని ప్రాథమిక సభ్యత్వాన్ని ఆరు నెలల పాటు సస్పెండ్ చేసింది. ఆయన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసినప్పటికీ ఇంకా ఎమ్మెల్యే పదవిని కొనసాగిస్తున్నారు. సొంత పార్టీలోని మహిళా ప్రజాప్రతినిధులతో పాటు అధికార సీపీఎం, విపక్ష బీజేపీ నేతలు రాహుల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్.. అందుబాటులోకి కొత్త సేవలు...



బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో సామాన్లు భద్రపర్చుకోవడానికి ప్రయాణికులకు లాకర్ల సదుపాయం అందుబాటులో ఉంటుంది. అలాంటి సేవలనే ఇప్పుడు హైదరాబాద్ మెట్రో ప్రవేశపెట్టింది. ప్రస్తుతం కొన్ని మెట్రో స్టేషన్లలో స్మార్ట్ లాకర్లను అందుబాటులోకి తీసుకురాగా.. త్వరలో మిగతా అన్నీ స్టేషన్లలో కూడా రానున్నాయి. హైదరాబాద్ మెట్రో ప్రయాణికుల కోసం కొత్తగా అనేక సదుపాయాలు ఒక్కొక్కటిగా అందుబాటులోకి తీసుకొస్తుంది. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సౌకర్యాలను ప్రవేశపెడుతోంది. అందులో భాగంగా తాజాగా మరో కొత్త సేవలను ప్రారంభించింది. మెట్రో స్టేషన్లలో స్మార్ట్ లాకర్లను అందుబాటులోకి తెచ్చింది. ఇందుకోసం టక్కీట్ సంస్థతో మెట్రో అధికారులు భాగస్వామ్యం కుదుర్చుకున్నారు. శుక్రవారం నగరంలోని ఏడు మెట్రో స్టేషన్లలో ఆన్-డిమాండ్ స్మార్ట్ స్టోరేజ్ లాకర్లను ప్రారంభించారు. ఉప్పల్ మెట్రో స్టేషన్‌లో మెట్రో అధికారులు పాల్గొని వీటికి ప్రారంభోత్సవం చేశారు. దశలవారీగా మిగతా అన్నీ మెట్రో స్టేషన్లల్లో వీటిని అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడంలో ఇది మరో కీలక అడుగుగా మెట్రో వర్గాలు చెబుతున్నాయి.

**సామాన్లు భద్రపర్చుకోవచ్చు..** ప్రస్తుతం మియాపూర్, అమీర్‌పేట్, పంజాగుట్ట,ఎల్బీనగర్, ఉప్పల్, పరేడ్ గ్రౌండ్, హైటెక్ సిటీ మెట్రో స్టేషన్లలో ఈ స్మార్ట్ లాకర్లను ప్రవేశపెట్టారు. టెక్నాలజీ ఆధారంగా ఇవి పనిచేస్తాయి. హెల్మెట్లు, షాపింగ్ బ్యాగులు, బ్యాక్‌ప్యాక్‌లు , ఇతర వ్యక్తిగత వస్తువులను ప్రయాణికులు సురక్షితంగా భద్రపర్చుకోవచ్చు. ప్రయాణికులు మూడు సులభమైన దశల ద్వారా 30 సెకన్లలోపు ఈ స్మార్ట్ లాకర్లను ఓపెన్ చేయవచ్చు.

**ఎలా వాడాలంటే..**? -లాకర్ ప్యానెల్‌లో ఉండే QR కోడ్‌ను స్కాన్ చేయాలి -మీ వస్తువుల ఆధారంగా లాకర్ల పరిమాణాన్ని ఎంచుకోండి -ఎంతకాలం వ్యవధికి ఉపయోగించుకుంటున్నారనేది సెలక్ట్ చేసుకుని పేమెంట్ చేయాలి,ఈ లాకర్ల సదుపాయంపై మెట్రో ఎండీ కెవిబి రెడ్డి మాట్లాడుతూ.. "టక్కీట్ సంస్థతో భాగస్వామ్యమై టెక్నాలజీతో కూడిన స్మార్ట్ లాకర్లను అందుబాటులోకి తెచ్చాం. ప్రయాణికులు తమ సామాన్లను సురక్షితంగా భద్రపర్చుకోవడానికి ఇవి చాలా ప్రయోజనకంగా ఉంటాయి" అని అన్నారు. ఇక టక్కీట్ వ్యవస్థాపకుడు రాజేష్ అమర్‌లాల్ మాట్లాడుతూ.. "మెట్రో భాగస్వామ్యంతో మా 'స్కాన్ & స్టోర్' లాకర్లను వేగంగా విస్తరించడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రయాణికులకు అవసరమైన చోట అందుబాటులో ఉండటమే మా లక్ష్యం" అని అన్నారు.

# డమ్మీ బొమ్మకు అంత్యక్రియలు !

## ఇద్దరు యువకుల మెగా ప్లాన్.. విషయం తెలిసి పోలీసులు షాక్

బీమా సొమ్ము కోసం ఇద్దరు వ్యక్తులు ప్లాస్టిక్ డమ్మీకి అంత్యక్రియలు చేసేందుకు యత్నించారు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని గ్రహ్ ముక్తేశ్వర్ గంగా ఘాట్లో వెలుగు చూసింది. అంత్యక్రియలు చేసేందుకు కర్రలతో చితిని సిద్ధం చేయగా.. అక్కడున్న ఒక వ్యక్తికి ఏదో అనుమానం కలిగింది. దీంతో వేరొకరి అంత్యక్రియలకు వచ్చిన వ్యక్తులు పాడెపై కప్పి ఉన్న దుప్పటిని తీసి చూడగా.. డమ్మీ బొమ్మ కనిపించింది. అది చూసి అక్కడున్న వారంతా షాకయ్యారు. ఆ డమ్మీని తీసుకు వచ్చిన ఇద్దరు యువకులను పట్టుకుని, సమాచారం ఇవ్వగా పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. డమ్మీకి అంత్యక్రియలు చేయడంపై విచారించగా.. తమ పేరుపై ఉన్న రూ.50 లక్షల బీమా డబ్బును పొందేందుకు ఇలా చేస్తున్నట్లు చెప్పడంతో పోలీసులు సైతం విస్తుపోయారు.

అయితే ఇదే అసలు కారణమా? లేక ఏదైనా నేరం నుంచి తప్పించుకునేందుకు ఇలా చేస్తున్నారా ? అని పోలీసులు ఆరా తీస్తున్నారు

# హైరైజ్‌తో హైటెన్షన్.. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లలో సేఫ్టీ ఎంత.. హాంకాంగ్ ప్రమాదం చెబుతున్నదేంటీ..?



హాంకాంగ్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదం హైదరాబాద్‌లోని గేటెడ్ కమ్యూనిటీలలో తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఆధునిక ఎత్తైన భవనాల అగ్నిమాపక భద్రత, తరలింపు విధానాలు, గ్యాస్ పైప్‌లైన్‌ల భద్రతపై నివాసితులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బిల్డర్లు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు అగ్నిమాపక నియమాలను, భద్రతా చర్యలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఈ సంఘటన గుర్తుచేస్తుంది. సురక్షిత జీవనం కోసం తక్షణ తనిఖీలు, మెరుగుదలలు తప్పనిసరి. హాంకాంగ్ చరిత్రలోనే ఘోర ప్రమాదంగా నిలిచిన అగ్నిప్రమాదంలో 94 మంది మరణించడం అందరినీ కలిచి వేస్తోంది. వాంగ్ ఫక్ కోర్టు నివాస సముదాయంలోని అపార్ట్‌మెంట్‌లో జరిగిన ఈ ప్రమాదంలో 200 మందికి పైగా ఆచూకీ ఇప్పటికీ దొరకలేదు. 72మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఈ ప్రమాదం హైదరాబాద్‌లోని గేటెడ్ కమ్యూనిటీల నివాసితుల్లో ఊహించని భయాన్ని, ఆందోళనను రేపుతోంది. సాధారణంగా తమ భద్రతపై పూర్తి నమ్మకంతో ఉండే సంపన్న అపార్ట్‌మెంట్లలో ఈ సంఘటన ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

**భగ్గుమన్న సేఫ్టీ డౌట్స్...** హాంకాంగ్‌లో ఆధునిక టవర్లు కూడా నిమిషాల వ్యవధిలో వేగంగా కూలిపోతున్న దృశ్యాలు, హైదరాబాద్ నివాసితుల సేఫ్టీ నమ్మకాన్ని దెబ్బతీశాయి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, నర్సింగి, తెల్లాపూర్, మియాపూర్ వంటి ప్రాంతాల్లోని నివాసితులు ఈ విషాదం.. అత్యంత అధునాతన భవనాలు కూడా కొన్ని లోపాల వల్ల ఎంత దారుణంగా మారుతాయో గుర్తుచేస్తుందని అంటున్నారు. భవనం బయట ఉన్న సామగ్రి నుండి మొత్తం టవర్ బ్లాక్‌కు నిమిషాల్లో మంటలు వ్యాపించడం చాలా ఆందోళనకరంగా మారింది. హైదరాబాద్‌లో మంటలు సాధారణంగా షార్ట్ సర్క్యూట్‌లతో ముడిపడి ఉంటాయి. అయితే 30 నుంచి 50 అంతస్తులు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న టవర్లలో ఇలాంటి పరిస్థితి వస్తే, తమ కమ్యూనిటీలు ఎంత సిద్ధంగా ఉన్నాయనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి.

**చర్చకు దారితీసిన అంశాలు !** ఈ హాంకాంగ్ ఎపిసోడ్ హైదరాబాద్ నివాసితులకు భద్రతా ప్రమాణాల చెకింగ్‌కు ఉపయోగపడింది. ప్రస్తుతం అనేక ముఖ్యమైన అంశాలపై ప్రజలు, బిల్డర్లు దృష్టి సారించారు. అందులో ప్రధానంగా ఇవి ఉన్నాయి.

నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులలో అగ్నిమాపక భద్రతా నియమాలను ఎంత మేరకు పాటిస్తున్నారు?భవనం ముఖభాగాన్ని పునరుద్ధరించే సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎంత ఉంది?ఎత్తైన భవనాలలో అగ్నిమాపక వ్యవస్థల వాస్తవ పరిధి, సామర్థ్యం ఏమిటి?అగ్నిమాపక వ్యవస్థలకు క్రమం తప్పకుండా తనిఖీలు జరుగుతున్నాయా? అలారాలు సరిగా పనిచేస్తున్నాయా?ఇలాంటి అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు కమ్యూనిటీలలో ఉన్న గ్యాస్ పైప్‌లైన్‌ల భద్రత ఏమిటి?30 అంతస్తులు పైబడిన టవర్లలో తరలింపు విధానాలు నిజంగా ఆచరణాత్మకమైనవేనా?ప్రస్తుతం బిల్డర్లు, అపార్ట్‌మెంట్ సంఘాల ప్రతినిధులు కూడా ఎక్కడ లోపాలు ఉన్నాయి.. ఏ నివారణ చర్యలను బలోపేతం చేయాలి అనే అంశాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఒకప్పుడు అత్యంత సురక్షితమైన జీవన రూపంగా భావించిన గేటెడ్ కమ్యూనిటీల భద్రతపై ఇప్పుడు అనుమానాలు వ్యక్తమవుతుండడం గమనార్హం.

# రికార్డులు ఎందుకు సమర్పించడం లేదు ?

## దేవాదాయశాఖ కమిషనర్ను ప్రశ్నించిన హైకోర్టు




హైదరాబాద్: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్పేట మండలం దేవరయంజాల్ గ్రామంలో సీతారామ స్వామి ఆలయానికి చెందిన 1,521.13 ఎకరాల భూవివాదంలో రికార్డులను ఎందుకు సమర్పించడం లేదని ఎండోమెంట్ కమిషనరు శుక్రవారం, నవంబర్ 27న హైకోర్టు ప్రశ్నించింది. 1925-26 నుంచి ఇప్పటివరకు ఒరిజినల్ రికార్డులతో హాజ రుకావాలని చెబితే.. కేవలం 1925-26 పహాణితో వస్తే ఎలా అని, మిగిలిన వివరాల మాటేమిటని అడిగింది. ట్రిబ్యునల్ లో ఎన్ని ఓఏ (ఒరిజినల్ అప్లి కేషన్స్)లు పెండింగ్లో ఉన్నాయి? ఎన్నింటిలో ఉత్తర్వులు జారీ అయ్యాయి? ఏయే సర్వే నంబర్లు, ఎంత విస్తీర్ణం? తదితర వివరాలను సమర్పించా లని ఆదేశించింది. దేవర యంజాల్ భూములపై హక్కులకు సంబంధించి దాఖలైన సుమారు 54 పిటిషన్ పై జస్టిస్ జూకంటి అనిల్కుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. గత ఆదేశాల మేరకు ఎండోమెంట్ కమిషనర్ వ్యక్తిగతంగా హాజరయ్యా రు. ప్రభుత్వ న్యాయవాదులు కాట్రం మురళీధర్రె డ్డి, భూక్యా మంగీలాల్ నాయక్ వాదనలు వినిపి స్తూ.. రెండు నెలల క్రితమే కమిషనర్ బాధ్యతలు స్వీకరించారని, అందువల్ల ఈ భూమికి సంబం ధించిన వివరాలను సమర్పించలేకపోతున్నట్టు తెలిపారు. ఇది పురాతనమైన ఆలయమని, ఆల యానికి చెందిన భూముల వివరాలు లేకపోవడం

తో సమస్య తలెత్తిందన్నారు. ఆలయ భూములకు సంబంధించి జరిగిన మోసం రెవెన్యూ, దేవాదాయ శాఖల దృష్టికి రాలేదన్నారు. ప్రస్తుతం పిటిషనర్లకు హక్కులు ఎలా వచ్చాయన్న విషయం తెలియడంలే దన్నారు. కొంత గడువు ఇస్తే పూర్తి వివరాలతో రికా ర్డులు సమర్పిస్తామని తెలిపారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. దేవాలయానికి చెందిన భూములని చెబితే సరిపోదని, ప్రభుత్వం కూడా ఆధారాలు చూపకపోవడం సరికాదన్నారు. ఈ భూములకు సంబంధించి 2011లో సింగిల్ జడ్జి జారీ చేసిన ఉత్తర్వులను తమ దృష్టికి తీసుకురాలేదన్నారు. తదుపరి విచారణకు పెండింగ్ పిటిషన్తో పాటు పూర్తి రికార్డులతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదే శిస్తూ విచారణను వాయిదా వేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ హాజరును మినహాయింపునిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**సొంత సెల్ఫోన్ లతో పోలీసుల చలాన్లు** రాష్ట్ర హోంశాఖకు హైకోర్టు నోటీసులు జ కౌంటర్ దాఖలుకు ఆదేశం హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసుల చలాన్లపై హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. చలాన్లు వేసిన విధానంపై న్యాయస్థానం సీరియస్ అయింది. సొంత సెల్ఫోన్లతో ఫొటోలు తీసి చలాన్ వేస్తున్నారని పిటిష నర్ రాఘవేంద్ర చారి పేర్కొంటూ అలా తనకి మూడు చలాన్లు వేసినట్టు కోర్టుకు తెలిపారు. దీంతో రాష్ట్ర హోంశాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ట్రాఫిక్ చలాన్ ఎన్ఫోర్స్మెంట్ విధానంపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసుల్లో పేర్కొన్నది. మరోవైపు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినవారికి చలానాలు విధిస్తూ.. తరువాత అందులో రాయితీలు ఇవ్వడం.. చట్ట పరిణామాలపై ఉన్న భయాన్ని బలహీ నపరచడమేనని రెండ్రోజుల క్రితం హైకోర్టు వ్యాఖ్యా నించింది. ఈ రాయితీలు ఇవ్వడం ట్రాఫిక్ క్రమశిక్షణ రాహిత్యాన్ని పెంచుతుందని అభిప్రాయపడింది. ఈ-చలానా వ్యవస్థలో ట్రాఫిక్ ఉల్లంఘనలను పేర్కొంటూ చలానా జారీ అయ్యే వ్యవస్థను అభివృద్ధి చేయాల్సి ఉందని, ఆ మేరకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాల ని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను డిసెంబరు 9వ తేదీకి వాయిదా వేసింది.

# హలాల్ రూల్ ఏమీ లేదు.. రైళ్లలో అందరికీ ఒకేలా భోజనం.. IRCTC కీలక ప్రకటన...



రైళ్లలో ఇచ్చే నాన్ వెజ్ భోజనంలో కేవలం హలాల్ పద్ధతిలో తయారైన మాంసాన్ని మాత్రమే వాడుతున్నారని వస్తున్న ఆరోపణలపై రైల్వే క్యాటరింగ్ సంస్థ (IRCTC) ఒక ప్రకటన చేసింది. రైళ్లలో పెట్టే మాంసాహార భోజనానికి హలాల్ సర్టిఫికెట్ తప్పనిసరి అనే నిబంధనలు లేవు అని IRCTCతేల్చి చెప్పింది. 2023 జూలైలో సోషల్ మీడియాలో ఇదే అంశంపై పెద్ద చర్చ జరిగింది. దింతో రైళ్లలో హలాల్ మాంసం వాడటంపై వచ్చిన ఫిర్యాదుకు సంబంధించి NHRC (జాతీయ మానవ హక్కుల కమిషన్) రైల్వేలకు నోటీసు ఇచ్చిందని వార్తలు వచ్చాయి. దీంతో ఈ గొడవ వెలుగులోకి వచ్చింది. IRCTC ఈ విషయాన్ని స్పష్టం చేస్తూ రైలు భోజనంలో హలాల్ సర్టిఫైడ్ ఉండాలనే మార్గదర్శకాలు లేవని చెప్పింది.

రైళ్లలో వడ్డించే మాంసాహారం (చికెన్) అనేది 2006 నాటి ఆహార భద్రత & ప్రమాణాల చట్టం (FSSAI) ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే ఉండాలి. లైసెన్స్ పొందిన క్యాటరింగ్ ఏజెన్సీలు తప్పనిసరిగా FSSAI నిబంధనలను పాటించాలి అని IRCTC ఖచ్చితంగా చెప్పింది. ప్రజల్లో వస్తున్న పుకార్లకు చెక్ పెట్టేందుకు హలాల్ మాంసం గురించే ప్రత్యేకంగా పాటించాల్సిన విధానం ఏదీ లేదు అని రైల్వే కార్పొరేషన్ ఈ ప్రకటన ద్వారా తెలిపింది. దీని పై ఫిర్యాదు చేసిన వ్యక్తి ఏమన్నారంటే రైల్వేలు కేవలం 'హలాల్' మాంసంతో చేసిన భోజనాన్ని మాత్రమే ఇస్తున్నాయి. ఇది మతపరమైన వివక్ష కిందకు వస్తుంది. హిందూ, సిక్కు మత నమ్మకాలు ఉన్న ప్రయాణీకులు వాళ్ళ ఇష్టానికి తగ్గ భోజనం పొందలేకపో తున్నారు. దీనివల్ల వారి మత స్వేచ్ఛ, సమానత్వం వంటి ప్రాథ మిక హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నారని ఫిర్యాదుదారుడు అన్నారు.

# కవలలకు జన్మనిచ్చిన మహిళ.. కట్ చేస్తే.. డీఎన్ఏ రిపోర్ట్‌తో వెలుగులోకి షాకింగ్ నిజం

కవలలకు జన్మనిచ్చిన మహిళ.. కట్ చేస్తే.. ఆ ఇద్దరు పిల్లలకు తల్లి ఒక్కతే.. తండ్రి మాత్రం వేర్వేరు. ఈ ఘటన బ్రెజిల్‌లో చోటు చేసుకుంది. ఆ వివరాలు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఈ స్టోరీలో పూర్తి వివరాలు తెలుసుకుందామా మరి ! .కానీ దీని వెనుక ఉన్న స్టోరీ మాత్రం షాక్‌కు గురి చేస్తుంది. ఈ ఘటన జరిగి మూడేళ్లు కావొస్తోంది. కానీ సోషల్ మీడియా వేదికగా మళ్లీ వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళ్తే..! ఓ 19 ఏళ్ల అమ్మాయి కవలలకు జన్మనిచ్చింది. కానీ డీఎన్ఏ రిపోర్టులో షాకింగ్ విషయం బయటపడింది. అదేంటంటే.! ఈ ఇద్దరి పిల్లల తల్లి ఒక్కతే.. తండ్రుల మాత్రం వేర్వేరు అని గుర్తించారు. అసలు స్టోరీలో.. ఆమె ఒకే రోజు కొన్ని గంటల వ్యవధిలో ఆ ఇద్దరితో శారీరిక సంబంధం పెట్టుకుంది. అందువల్లే ఇలా జరిగిందని తెలుస్తోంది.

ఈ క్రమంలోనే ఆ మహిళ శరీరంలో రెండు ఎగ్స్ ఒకేసారి రిలీజ్ అయ్యాయని.. ఆ రెండు గుడ్లు వేర్వేరు పురుష శుక్రకణాలతో వృద్ధి చెందినవిగా పేర్కొన్నారు డాక్టర్లు. ఇలా తండ్రులు వేరుగా.. కవలలు జన్మించినట్టుగా తెలిపారు. వైద్య చరిత్రలో ఇది అరుదైన పరిస్థితి అని.. దీన్ని హెటెరోపెటర్న్ సూపర్‌ఫెకండేషన్ అని పిలుస్తారని తెలిపారు. కాగా ఇది 2022లో బ్రెజిల్‌లోని మైనీరోస్ నగరంలో జరిగింది.

# పవన్ కల్యాణ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

## ఇక్కడి ఆస్తులు అమ్ముకొని విజయవాడకు వెళ్లిపోవాలి

## ఏపీ డిప్యుటీ సీఎంపై అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు





తెలంగాణ ప్రజలవి దిష్టి కళ్లు అంటూ వ్యాఖ్యానించిన ఏపీ డిప్యుటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల దిష్టి కళ్లు తలగడం కారణంగా గోదావరి ప్రాంతం ఆగమై పోయిందంటూ పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. శనివారం నవంబర్ 29న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పవన్కు ఏపీపై ప్రేమ ఉంటే ఇక్కడి ఆస్తులు అమ్ముకొని విజయ వాడకు వెళ్లిపోవాలని, అలా చేయకుండా కొత్తగా ఇక్కడ ఆస్తులు ఎందుకు కొంటున్నారని నిలదీశారు. మెగాస్టార్ చిరంజీవికి తమ్ముడు కాకపోయి ఉంటే పవన్ యాక్టర్ అయి ఉండేవారా? అని ప్రశ్నించారు. సామాన్యుడైన తాను పదేళ్లకే సీఎం అభ్యర్థి అవుతానని అంటుంటే పవన్ 15 ఏళ్ల తర్వాత సీఎం అవుతానంటున్నారని, 70 ఏళ్ల వయసులో ఆయన సీఎం అయి చేసేదేముందని ఎద్దేవా చేశారు. తాము కూడా మెగాస్టార్ చిరంజీవి, బాలయ్య, పవన్, ప్రభాస్, అల్లు అర్జున్ లాంటి సినీ హీరోలు అందరినీ అభిమానిస్తామని చెప్పారు. 2019లో ఆంధ్రలో జరిగిన ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేసిన పవన్ చిత్తుగా ఓడిపోతే, కనీసం పవన్ ఒక్కరైనా గెలిచి ఉంటే అసెంబ్లీకి వెళ్లి ఉండేవా రని తాను కూడా బాధ పడ్డానని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయకుండా చంద్రబాబుతో పొత్తు పెట్టుకొని గెలిచి పదవి తెచ్చుకున్నారని, పొత్తు లేకుండా ఈసారి కూడా ఒంటరిగా పోటీ చేసి ఉంటే పవన్ సత్తా ఏమిటో తెలిసేదని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

# భారత ప్రజా పంపిణీ వ్యవస్థను చూసి ఇతర దేశాలు ఆశ్చర్యపోతున్నాయి

ఆహార భద్రతలో భాగంగా దేశంలోని 80 కోట్ల మంది పేద ప్రజలకు ప్రతినెల 5 కిలోల ఉచిత బియ్యాన్ని ఇస్తున్నట్లు కేంద్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.

అయన నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ కోవిడ్ మహా విపత్తులో ఏ ఒక్కరూ ఆకలితో చనిపోకూడదన్న ఉద్దేశంతో ఆహార భద్రత కింద పేదలందరికి 5 కిలోల చొప్పున 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నామని , ఇది 2030 వరకు ఇది కొనసాగించాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రపంచంలో ఏ దేశంలో ఇంత పెద్ద మొత్తంలో పేదలకు ప్రతినెల 5 కిలోల బియ్యం ఇవ్వటం లేదని అన్నారు. ఆస్ట్రేలియా,జర్మనీ యూరోపియన్ దేశాలలో సైతం ఇలాంటి పద్ధతి లేదని, భారత ప్రజా పంపిణీ వ్యవస్థను చూసి ఇతర దేశాలు ఆశ్చర్యపోతున్నాయని, ప్రపంచంలోనే భారత ఆహార భద్రత పథకం మోడల్ గా తీసుకురావడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు సైతం ఇటీవల నివేదికలో భారత దేశంలో అత్యంత ఎక్కువ మందికి ఆహార భద్రత కి



# హైదరాబాద్‌లో తయారైన ఈ ప్రైవేట్ రాకెట్ ప్రత్యేకతలేంటి?



ఈ నినాదంతో స్థాపించిన హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ రాకెట్‌ను తయారు చేసింది. ఇది భారతదేశపు తొలి వాణిజ్య ఆర్బిటాల్ (భూకక్ష్య) రాకెట్‌గా ప్రకటించింది. ఈ రాకెట్‌కు భారత అంతరిక్ష పితామహుడిగా పేరొందిన విక్రమ్ సారాభాయ్ పేరుతో విక్రమ్-1గా నామ కరణం చేసింది. ఇప్పటివరకు రాకెట్లు అంటే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఆధ్వర్యంలోనే తయారయ్యేవి. అయితే, కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష సాంకేతికతలో ప్రైవేట్ సంస్థలకు అవకాశాలు కల్పించడంతో విక్రమ్-1 రాకెట్‌ను తయారు చేసి ప్రయోగానికి సిద్ధమవుతోంది స్కైరూట్ ఏరో స్పేస్ కంపెనీ.

**ఏమిటీ స్కై రూట్ కంపెనీ ?** ఉపగ్రహాల(శాటిలైట్స్)ను అంతరిక్షంలోకి తీసుకెళ్లడంలో లాంచ్ వెహికల్స్‌దే కీలకపాత్ర. ఉపగ్రహాల బరువును బట్టి లాంచ్ వెహికల్‌ను ప్రయోగిస్తుంటారు. ఇస్రో తరపున పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్వీ), జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్(జీఎస్ఎల్వీ) వంటి వాటిని ఉపయోగిస్తున్నారు. వీటిల్లో పీఎస్ఎల్వీకి సుమారు 1400 కిలోల బరువు వరకు మోసుకెళ్లే సామర్థ్యం ఉంది. జీఎస్ఎల్వీకి సుమారు 4 వేల నుంచి 6 వేల కిలోల పేలోడ్ సామర్థ్యం ఉంది. స్పేస్ టెక్నాలజీలో ప్రైవేటు పెట్టుబడులు లేదా కంపెనీలకు అవకాశం కల్పించాలని జూన్ 2020లో కేంద్ర కేబినెట్ నిర్ణయించడంతో ఈ రంగంలో పెద్దసంఖ్యలో కంపెనీలు ఏర్పాటయ్యాయి. అప్పటికి రెండేళ్ల కిందటే 2018లో స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ ప్రారంభించారు ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు పవన్ కుమార్ చందన, భరత్ కుమార్ డాకా. ఆ సమయంలో పెద్దగా ఫండింగ్ లేదు. స్పేస్ టెక్నాలజీలో అంత ప్రతిభ లేదు. భారత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో లబ్ధి పొందాం" అని మీడియాతో చెప్పారు పవన్ కుమార్.

**ఇస్రో రాకెట్లకూ, దీనికీ తేడాలేమిటి ?** పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీతో పోల్చితే స్కైరూట్ అభివృద్ధి చేసిన విక్రమ్ -1 లాంచ్ వెహికల్ పే లోడ్ సామర్థ్యం చాలా తక్కువే.
దీని పే లోడ్ సామర్థ్యం 500 కిలోలుగా ఉందని, ప్రాథమికంగా 350 కిలోల పే లోడ్ సామర్థ్యంతో ప్రయోగాలు చేపడతామని పవన్ కుమార్ మీడియతో చెప్పారు .40 టన్నుల బరువు, 20 మీటర్ల ఎత్తుతో లాంచ్ వెహికల్ ఉంటుంది" అని చెప్పారు. భూ ఉపరితలం నుంచి 500 కిలోమీటర్ల వరకు అంతరిక్షంలోకి వెళ్లగలదని స్కైరూట్ కంపెనీ చెబుతోంది. సెకనుకు 8 కిలోమీటర్ల వెలాసిటీతో శాటిలైట్‌ను ప్రవేశపెట్టే సామర్థ్యం కలిగివుంది. 1.7 మీటర్ల వ్యాసంతో 1200 కేఎన్ థ్రస్ట్ సామర్థ్యంతో లాంచ్ వెహికల్ తయారైంది. త్రీడీ ప్రింటెడ్ లిక్విడ్ ఇంజిన్ కారణంగా సాధారణ ఇంజిన్‌తో పోలిస్తే 50 శాతం తక్కువ బరువుంటుంది. సాలిడ్ ఫ్యూయెల్ బూస్టర్స్, కార్బన్ కంపోజిట్ స్ట్రక్చర్ (కార్బన్ ఫైబర్‌తో తయారైనవి) కలిగివుంది. త్రీడీ ప్రింటెడ్ లిక్విడ్ ఇంజిన్ కారణంగా సాధారణ ఇంజిన్‌తో పోలిస్తే 50 శాతం తక్కువ బరువుంటుంది. సాలిడ్ ఫ్యూయెల్ బూస్టర్స్, కార్బన్ కంపోజిట్ స్ట్రక్చర్ (కార్బన్ ఫైబర్‌తో తయారైనవి) కలిగివుంది.

**ఇండియన్ స్పేస్ పాలసీతో 'ప్రైవేట్'కు బూస్ట్** కేంద్ర ప్రభుత్వం 2023లో ఇండియన్ స్పేస్ పాలసీ తీసుకొచ్చింది. ప్రభుత్వేతర సంస్థలు కూడా అంతరిక్ష సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ఈ పాలసీ ఎంతో కీలకంగా మారిందని ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ చెప్పారు.

"స్పేస్ పాలసీ స్కైరూట్ వంటి ఎన్నో సంస్థలకు మరింత చేయూతనిచ్చింది" అని ఆయన అన్నారు. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్(ఇన్ స్పేస్) నిబంధనలకు లోబడి ప్రైవేటు సంస్థలు పనిచేయాల్సి ఉంటుంది. మూడేళ్ల కిందట ఇన్ స్పేస్ ప్రారంభించడం వెనుక ఉద్దేశం.. ప్రైవేట్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవకాశం కల్పించాలన్నదే అని ఇన్ స్పేస్ చైర్మన్ పవన్ గోయెంకా చెప్పారు.

**విక్రమ్-2లో మరింత పేలోడ్ సామర్థ్యం :** విక్రమ్ - 2 లాంచ్ వెహికల్‌ను 2026లో అందుబాటులోకి

తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా భరత్ కుమార్ డాకా చెప్పారు. కంపెనీ చెబుతున్న వివరాల ప్రకారం, విక్రమ్-2 లాంచ్ వెహికల్ 900 కిలోల పేలోడ్ సామర్థ్యంతో తయారు చేస్తున్నట్లుగా ఉంది. ఇందుకు అడ్వాన్సడ్ క్రయోజెనిక్ ఇంజిన్ తయారు చేస్తున్నట్లగా చెబుతోంది.భవిష్యత్తులో రీ యూజబుల్ లాంచ్ వెహికల్స్(రాకెట్స్) తయారు చేయాలనే ఆలోచన ఉన్నట్లు గా పవన్ చెప్పారు. ప్రపంచ దేశాలకు శాటిలైట్స్ లాంచ్ చేయ డానికి రాకెట్ల అవసరం చాలా ఉందని, ఆ ఆలోచనతోనే లాంచ్ వెహికల్స్ తయారీకి స్కైరూట్ నిర్ణయించిందని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రైవేటు రాకెట్ తయారీ కంపెనీలు పెద్దయెత్తున వస్తున్నాయి. అమెరికాలో స్పేస్-ఎక్స్ సహా వివిధ సంస్థలున్నాయి. రాకెట్స్ తయారు చేస్తున్నాయి. భారత్‌లో లాంచ్ వెహికల్స్‌ను ప్రైవేటు కంపెనీలు తీసుకురావడం కీలక మలుపుకానుంది.

**స్పేస్ టెక్నాలజీలో స్టార్టప్‌ల హవా** : 2015 నుంచి 2024 మధ్య 393 విదేశీ, మూడు స్వదేశీ కమర్షియల్ శాటిలైట్స్‌ను ఇస్రో ప్రయోగించింది. దీని ద్వారా 439 మిలియన్ యూఎస్ డాలర్ల ఆదాయం సమకూరింది.భారత స్పేస్ రంగంలో 2024లో వంద శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్డీఐ) అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.దేశీయంగా ఇప్పటికే స్పేస్ టెక్నాలజీలో 300కుపైగా స్టారప్‌లు పనిచేస్తున్నాయని పవన్ గోయెంకా చెప్పారు.ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ డేటా ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 నాటికి 376 స్టార్టప్‌లు కేంద్రానికి దరఖాస్తు చేసుకున్నాయి.

2022లో ఒకే ఒక్క స్టార్టప్ ఉండగా , 2024 నాటికి 200 కంపెనీలు వచ్చాయని నిరుడు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రకటించింది.గ్లోబల్ స్పేస్ ఇండస్ట్రీలో భారత్ వాటా 2021లో రెండు శాతం (8.4 యూఎస్ బిలియన్ డాలర్లు)గా ఉంది.2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని, ఎగుమతులు 11 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని భారత ప్రభుత్వం అంచనా వేస్తోంది.భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ కంపెనీల రాక అంతరిక్ష రంగాన్ని కచ్చితంగా సరికొత్త దిశగా తీసుకెళుతుందని సోమనాథ్ చెప్పారు.

# ఫుడ్ అండ్ గ్రాసరీ డెలవరీ యాప్స్ గోదాముల్లో తనిఖీలు !

## అక్కడి పరిస్థితి చూసి షాకైన అధికారులు

తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగం జెప్టో, రిలయన్స్ జియోమార్ట్ వంటి ఈ-కామర్స్ గోదాములపై భారీ డ్రైవ్ నిర్వహించింది. తనిఖీల్లో గడువు ముగిసిన, తప్పుడు లేబుల్స్ ఉన్న 1,903 యూనిట్ల ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. 76 కిలోల కుళ్లిన ఆహారాన్ని ధ్వంసం చేసి, 32 నోటీసులు జారీ చేశారు.తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగం ఈ -%కామర్స్ సంస్థల గోదాములపై భారీ స్థాయిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. జెప్టో, రిలయన్స్ జియోమార్ట్, బ్లింకిట్, బిగ్‌బాస్కెట్, జొమాటో, స్విగ్గీ, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌తో పాటు స్థానిక యూనిట్లు కూడా ఈ డ్రైవ్‌లో భాగమయ్యాయి. ఆహార భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందుతున్నదా? అనే అంశాలపై అధికారులు కఠినమైన తనిఖీలు చేపట్టారు.ఈ డ్రైవ్‌లో మొత్తం 75 గోదాములను అధికారులు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా 98 ఎన్‌ఫోర్స్‌మెంట్ నమూనాలు, 124 సర్వైలెన్స్ నమూనాలు సేకరించారు. తనిఖీల్లో గడువు ముగిసిన ఆహార పదార్థాలు, తప్పుడు లేబుల్స్‌తో విక్రయానికి ఉంచిన ఉత్పత్తులు పెద్ద ఎత్తున బయటపడగా, మొత్తం 1,903 యూనిట్ల గడువు ముగిసిన, తప్పుదారి పట్టించే లేబుల్స్ ఉన్న ఫుడ్ ఆర్టికల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.అదనంగా గోదాముల్లో నిల్వ ఉంచిన 76 కిలోల గడువు ముగిసిన పదార్థాలు, పాత ఆహారం, కుళ్లిన కూరగాయలను వెంటనే ధ్వంసం చేశారు. నిల్వ, శుభ్రత, నాణ్యత పరంగా లోపాలు ఉన్న యూనిట్లకు మొత్తం 32 ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. వినియోగదారుల ఆరోగ్యం ప్రధానమని, ఈ - కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌లు ఆహార భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ క్రమంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనరేట్ అన్ని ఈ - కామర్స్ సంస్థలకు స్పష్టమైన గైడ్‌లైన్స్‌ను మరోసారి పంపినట్టు తెలుస్తోంది. గోదాముల్లో నిల్వ ఉంచే ప్రతి ఉత్పత్తి పూర్తి వివరాలతో పాటు స్పష్టమైన బ్యాచ్ నంబర్, తయారీ తేదీ, గడువు తేదీ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. వినియోగదారులకు డెలివరీ అయ్యే ప్రతి ఆహార పదార్థం భద్రంగా, నాణ్యంగా ఉండే బాధ్యత ఈ%--%కామర్స్ కంపెనీలదేనని హెచ్చరించారు. ఆహార విషబాధలు, నకిలీ ఉత్పత్తులు, గడువు ముగిసిన పదార్థాల విక్రయం వంటి అంశాలు సహించబోమని, భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పట్ల భారీ జరిమానాలు, లైసెన్స్ రద్దు వంటి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు అధికారులు స్పష్టం చేశారు.

# ఎన్నికల సంఘం చేపట్టే ఈ ప్రక్రియ ఏంటి, ఓటర్లు ఏం చేయాలి ?




దేశంలోని తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో నవంబర్ 4, 2025 నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను చేపడుతోంది భారత ఎన్నికల సంఘం (ఈసీఐ). ఈ ప్రక్రియ వివిధ దశల్లో కొనసాగి, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ముగుస్తుంది. పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ 'సర్' ప్రక్రియ జరుగుతుంది. అండమాన్ నికోబార్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్తాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తాజాగా విడుదల చేసిన ఈసీ షెడ్యూలులో ఉన్న రాష్ట్రాలు. చివరిసారి ఈ ప్రాంతాల్లో 'సర్' ప్రక్రియ 2002 – 2005 మధ్య కాలంలో జరిగింది. అయితే, ప్రస్తుతం ఎన్నికల సంఘం చేపట్టే 'సర్' ప్రక్రియ ఏంటి ? ఇది ఎన్ని దశల్లో కొనసాగుతుంది? ఇప్పుడెందుకు చేపడుతోంది? విపక్షాలు దీనిపై ఎందుకు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి?

**సర్' అంటే ఏమిటి ?** ఓటర్ల జాబితాకు సంబంధించి భారత ఎన్నికల సంఘం రెండు రకాల పనులను చేపడుతుంది. ఒకటి స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్). దీన్ని ఎన్నికల సంఘం ప్రతి ఏటా నిర్వహిస్తుంది.

ఎస్ఎస్ఆర్ ప్రక్రియలో కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన వారిని ఓటరు జాబితా నుంచి తీసివేయడం, ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేపట్టడం వంటివి చేస్తారు. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను చేపడుతుంది. రెండోది స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్). దీన్నే 'సర్' అంటారు. ఒక ప్రత్యేక ప్రయోజనం కోసం ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను నిర్వహిస్తుంటుంది. ఎస్ఎస్ఆర్ మాదిరిగా కాకుండా.. 'సర్'ను చేపట్టినప్పుడు ఓటర్ల జాబితాలోని వారంతా తమ ఎన్యుమరేషన్ ఫామ్‌లను సమర్పించాల్సి ఉంటుంది.

**ఎన్ని దశల్లో 'సర్' కొనసాగుతుంది ?** ఈ ఏడాది నవంబర్ 4న మొదలై వచ్చే ఏడాది ఫిబ్రవరి 7తో ముగిసే ఈ ప్రక్రియను ఐదు దశలలో చేపట్టనున్నామని ఎన్నికల సంఘం ప్రకటించింది. బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ) లే ఈ పనులను చేపడతారని తెలిపింది. దీనికోసం వారికి 2025 అక్టోబర్ 27 నుంచి నవంబర్ 3 వరకు ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చింది ఎన్నికల సంఘం. ఈ ప్రక్రియ షెడ్యూల్ కింద సూచించిన విధంగా ఉంది.

**ఏ దశలో ఏం జరుగుతుంది ?** తొలి దశ.. ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్ అధికారులు ప్రతి ఇంటికీ వచ్చి ఎన్యుమరేషన్ ఫామ్‌లను ఇస్తారు. ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కొత్త ఫామ్‌ను నింపి, వారికి సమర్పించాలి. అధికారులు ప్రతి ఇంటికీ కనీసం మూడుసార్లు వస్తారని ఎన్నికల సంఘం తెలిపింది. ఫామ్‌ను నింపి, సమర్పించిన తర్వాత రశీదు కాపీని కూడా అందజేస్తామని ఎన్నికల సంఘం పేర్కొంది. అదే చిరునామాలో ఓటర్లు నివసిస్తున్నారా? లేదంటే చనిపోయారా? లేదంటే మరో ప్రాంతానికి వారు శాశ్వతంగా తరలివెళ్లారా? అనేది అధికారులు పరిశీలిస్తారు. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 మధ్య ఇది జరుగుతుంది. రెండో దశ.. ఓటర్ల నుంచి డిసెంబర్ 4 నాటికి ఈ ఫామ్‌లను స్వీకరిస్తారు. మునపటి ఓటర్ల

జాబితాతో వారి వివరాలు సరిపోలుతున్నాయో లేదో పోలింగ్ స్టేషన్ అధికారులు (బూత్ లెవల్ అధికారులు) పరిశీలిస్తారు. ఏదైనా తేడాలుంటే, ఆ ఓటరు నుంచి వివరణ కోరతారు. డిసెంబర్ 9న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ సమయంలో కొత్త ఓటర్ల రిజిస్ట్రేషన్‌ను చేపట్టరు. ఓటర్ల జాబితాలో అప్పటికే ఉన్న ఓటర్లకు మాత్రమే ఈ దశ. మూడో దశ.. డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ప్రచురించిన తర్వాతనే కొత్త ఓటరు నమోదుకు సంబంధించిన ఫామ్‌లను స్వీకరిస్తారు. డ్రాఫ్ట్ జాబితాలో మీ పేరు లేకపోయినా, పాత ఓటర్లు వేరే ప్రాంతంలో కొత్తగా రిజిస్టర్ చేసుకోవాలనుకున్నా, కొత్తగా ఎవరినైనా చేర్చడంపై అభ్యంతరం ఉన్నా ఈ దశలో అప్లికేషన్ ద్వారా అప్పీల్ చేయొచ్చు. ఈ ప్రక్రియ డిసెంబర్ 9 నుంచి వచ్చే ఏడాది జనవరి 8 వరకు కొనసాగుతుంది. నాలుగో దశ.. ఓటర్ల నుంచి వచ్చిన అప్పీళ్లను, అభ్యంతరాలను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) పరిశీలిస్తారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఒక డిప్యూటీ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఉంటారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను పరిశీలించి, అవసరమైన సవరణలను వీరు చేపడతారు. ఐదో దశ.. తుది ఓటరు జాబితాను ఫిబ్రవరి 7న విడుదల చేస్తారు.

**ఓటరుగా మీరు ఏం చేయాలి ?** ఒకవేళ ఓటరు తమ పాత అడ్రస్‌లోనే నివసిస్తుంటే, ఎన్యుమరేషన్ ఫామ్‌ను నింపి, పోలింగ్ స్టేషన్ అధికారికి సమర్పించాలి. ఈ సమయంలో ఎలాంటి డాక్యుమెంట్లనూ ఇవ్వాల్సిన అవసరం లేదని ఎన్నికల సంఘం తెలిపింది. డిసెంబర్ 4 లోపు ఈ ఫామ్‌ను సమర్పించలేని వారు, అభ్యంతరాల పిటిషన్లను సమర్పించే దశలో సమర్పించవచ్చని ఎన్నికల సంఘం చెప్పింది.

మీ కుటుంబంలో ఎవరైనా వేరే ప్రాంతంలో లేదా విదేశాల్లో ఉంటే మీరేం చేయాలి?

ఓటర్లు తప్పనిసరిగా వ్యక్తిగతంగా ఈ ఫామ్‌ను సమర్పించాల్సి ఉన్నప్పటికీ, ఎవరైనా చదువుల కోసం లేదా ఏదైనా పని నిమిత్తం వేరే ప్రాంతంలో ఉండి రాలేకపోతే, కుటుంబ సభ్యులు హామీగా ఉంటూ, వారి తరఫున ఆ ఫామ్‌ను నింపి, సమర్పించాలి. ఒకవేళ అదే నగరంలో వేరే అడ్రస్‌లో నివసిస్తుంటే ఏం చేయాలి? అదే పట్టణంలో లేదా నగరంలో అంతకుముందటి అడ్రస్‌లో కాకుండా వేరే ప్రాంతంలో నివసిస్తుంటే, ఈ ప్రక్రియ జరుగుతున్నప్పుడు వారు ఎన్యుమరేషన్ ఫామ్‌ను పూరించి ప్రస్తుతం నివసిస్తోన్న ప్రాంతంలోని పోలింగ్ స్టేషన్ అధికారికి సమర్పించాలి.

**ఎవరికి సమస్యలు రావచ్చు ?** ఈ ప్రక్రియ సమయంలో ఓటర్లు శాశ్వతంగా లేదా తాత్కాలికంగా వేరే ప్రాంతానికి వెళ్లారా? అనేది పోలింగ్ స్టేషన్ అధికారులు రికార్డు చేస్తారు. చాలా కుటుంబాలు ఇతర పట్టణాల్లో శాశ్వతంగా నివసిస్తున్నప్పటికీ, ఎన్నికల సమయంలో ఓటు వేసేందుకు తమ స్వస్థలానికి వస్తుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో, ఎన్యుమరేషన్ ఫామ్‌ను ఎన్నికల సంఘం వద్ద నమోదై ఉన్న పాత అడ్రస్‌లోసమర్పించ లేకపోతే.. వారి పేర్లను అక్కడ తొలగిస్తారు. ప్రస్తుతం వారు ఎక్కడైతే నివసిస్తున్నారో ఆ పోలింగ్ స్టేషన్ వద్ద తమ పేర్లను నమోదు చేసుకునేందుకు కొత్తగా అప్లికేషన్‌ను పెట్టుకోవాల్సి ఉంటుంది. ఎన్యుమరేషన్ ఫామ్‌తో ఈ ప్రక్రియ చేపట్టిన తర్వాత ఓటరు జాబితాలో ఏమైనా తేడాలుంటే, ఎన్నికల సంఘం వాటికి వివరణ కోరుతుంది. ఆ సమయంలో నోటీసు అందుకున్న వారు మాత్రమే తమ డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం చెబుతోంది.

**సర్'పై ప్రతిపక్షాలు, ఈసీ ఏమంటున్నాయి?** 'సర్' ప్రక్రియపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. బిహార్‌లో 'సర్' చేపట్టినప్పుడు 'ఓటు చోరీ' జరిగిందని కాంగ్రెస్ ఆరోపించింది. ఆ సమయంలో లక్షల మంది అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించారని అంటోంది. 'సర్' అంటేనే 'ఓటు చోరీ' అంటూ విపక్షాలు చేసే ఆరోపణలను ఎన్నికల సంఘం కొట్టేస్తోంది. 'సర్' అవసరాన్ని ఎన్నికల సంఘం నొక్కి చెబుతోంది. వేగవంతమైన పట్టణీకరణ, పెద్ద ఎత్తున వలసలు, యువ పౌరులు ఓటేసేందుకు అర్హులుగా మారడం, ఎన్నికల జాబితాలో అక్రమంగా విదేశీయులను చేర్చడం వంటి వాటి దృష్ట్యా ఓటర్ల జాబితాను పూర్తిగా సవరించాల్సిన అవసరం ఉందని ఎన్నికల సంఘం చెబుతోంది. బిహార్‌లో అనుభవాలను బట్టి ఈసారి ఈ ప్రక్రియలో ఎన్నికల సంఘం ఎన్నో మార్పులు చేసిందని మాజీ చీఫ్ ఎన్నికల కమిషనర్ ఓపీ రావత్ చెబుతున్నారు. ఎన్యుమరేషన్ ఫామ్"ను సమర్పించేటప్పుడు ఎలాంటి డాక్యుమెంట్‌నూ అందించాల్సిన అవసరం లేకపోవడం దీనిలో భాగమేనని ఆయన తెలిపారు.

**తెలుగు రాష్ట్రాల్లో 'సర్' జరిగిందా?** చివరిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002లో ఈ ప్రక్రియను చేపట్టారు. ఆ తర్వాత 'సర్' ప్రక్రియ జరగలేదు. అయితే, ప్రస్తుతం ఎన్నికల సంఘం చేపడుతోన్న 'సర్' ప్రక్రియకు మూడు నెలలు సరిపోవని నిపుణులు అంటున్నారు.

తమ పత్రాలు సమర్పించుకునేందుకు ప్రజలకు తగినంత సమయం ఇవ్వాలని చెబుతున్నారు. ఎన్నికల సంఘానికి 'సర్'ను నిర్వహించే అధికారం ఉంటుంది. కానీ, దాన్ని సరిగ్గా చేపట్టేందుకు రాష్ట్రప్రభుత్వం నుంచి పూర్తి సాయం, మద్దతు అవసరం. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘానికి సహకరించకపోతే, ఈ ప్రక్రియ క్లిష్టమవుతుంది" అని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నేషనల్ బ్యూరో చీఫ్ రితికా చోప్రా మీడియాతో అన్నారు.

# ఎక్కడ తక్కువకు దొరికితే అక్కడి నుంచే కరెంట్

- థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు గ్లోబల్ టెండర్లు
- తక్కువ కోట్ చేసిన వారికే పనులు
- రాష్ట్ర భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు ఎనర్జీ పాలసీ
- వచ్చే పదేండ్లలో 62,656 ఎంయూల విద్యుత్ లోటు
- గ్రీన్ ఎనర్జీ పాలసీ ప్రకారం థర్మల్ విద్యుత్ 50% దాటొద్దు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్లో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి



ఎక్కడ తక్కువకు కరెంట్ దొరికితే అక్కడి నుంచే కొని రాష్ట్ర అవసరాలకు ఉపయోగిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు గ్లోబల్ టెండర్లు పిలుస్తామన్నారు. ఎవరు తక్కువకు కోట్ చేస్తే వారికే పనులు అప్పగిస్తా మని తేల్చిచెప్పారు. రాష్ట్ర భవిష్యత్ అవసరాలకు తగ్గ ట్టుగానే ఎనర్జీ పాలసీ ఉంటుందన్నారు. నవంబర్ 29న ప్రజా భవన్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభా కర్తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ భవిష్యత్ పాలసీపై 58 నిమిషాల పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సెంట్రల్ ఎనర్జీ అథారిటీ(సీఈఏ), ప్రస్తుత రాష్ట్ర అవసరాలు, 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంగా చేపట్ట బోయే భవిష్యత్ ప్రణాళికలను అనుసరిస్తూ మూడు రకాల విద్యుత్ అవసరాలపై పీపీటీ ఇచ్చారు. వచ్చే పదేండ్లలో 62,656 ఎంయూల విద్యుత్ లోటు ఉంటుందని, గ్రీన్ ఎనర్జీ పాలసీ ప్రకారం థర్మల్ విద్యుత్ 50 శాతం దాటొద్దని తెలిపారు.

**గ్లోబల్ హబ్ గా మారుతున్న రాష్ట్రం :** సీఎం రేవంత్ నాయకత్వంలో ప్రజాప్రభుత్వం చేపడు తున్న పలు అభివృద్ధి పథకాలతో తెలంగాణ రాష్ట్రం గ్లోబల్ హబ్ గా మారుతున్నదని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. ప్రపంచంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయిలో తెలంగాణకు బలమైన పునాదులు వేస్తూ ఈ సమయంలోనే అందుకు తగ్గ ట్టు విద్యుత్తు ప్రణాళికలను తయారు చేశామన్నారు. ప్రపం చంలోని వివిధ దేశాల్లో తలసరి విద్యుత్ వినియోగానికి తగ్గట్టు తెలంగాణలో కూడా తలసరి విద్యుత్ వినియో గం పెంచేలా ముందుకు వెళు తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధికి విద్యుత్ వెన్నెముకవంటిదని ఆయన పేర్కొన్నారు. దేశంలో అత్యధిక విద్యుత్ డిమాండ్ పెరుగుదల గల రాష్ట్రా ల్లో తెలంగాణ ఒకటి అని చెప్పారు. గత దశాబ్దంలో సగటు వార్షిక వృద్ధిరేటు సుమారు 9.77%గా నమోదు కాగా తదుపరి దశాబ్దంలో పీక్ డిమాండ్ రెండింతలు అవుతుందని అంచనా వేశామన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో కంటే ఒకేసారి 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని ప్రకటించారు. 2047 నాటికి 3 ట్రిలియ న్ జీడీపీ లక్ష్యాన్ని చేరాలంటే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఏటా 13% వృద్ధి, విద్యుత్ డిమాండ్కు ఏటా 10% వృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా పీక్ పవర్ డిమాండ్ ఎనిమిది రెట్లు పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

**థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు గ్లోబల్ టెండర్లు** : గ్రిడ్ను స్థిరంగా ఉంచటానికి థర్మల్ పవర్ కూడా తప్పనిసరి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పునర్విని యోగం మాత్రమే సరిపోదని థర్మల్ పవర్ బేస్డ్ లేకపోతే గ్రిడ్ కుప్పకూలిపోయి రాష్ట్రం అంధకారం అవుతుందన్నారు. 2025 ఏప్రిల్లో స్పెయిన్, పోర్చు గల్, పారీస్ గ్రిడ్ కుప్పకూలి బ్లాక్ అవుట్ కావడంతో అక్కడ భారీ ఎత్తున నష్టం జరిగిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో అలాంటి పరిస్థితులు వచ్చి గ్రిడ్ కుప్పకూలితేరోజుకు రూ.1,500 కోట్ల నుంచి 2 వేల కోట్ల నష్టం వాటిల్లుతుం దన్నారు. జాతీయ లక్ష్యాలకు తగ్గట్టు గ్రిడ్ సురక్షించడానికి రాష్ట్రంలో కొత్తగా 5, 6 వేల మెగావాట్ల థర్మల్ పవర్ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉం దన్నారు. అందుకే రామగుండం థర్మల్ ప్రతిపాదన వ్యూహాత్మకంగా చాలా కీలకమని ఆయన పేర్కొన్నా రు. రాష్ట్రంలో నిర్మించబోయే థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ల కోసం గ్లోబల్ టెండర్లు పిలుస్తామని చెప్పారు. ఎన్ టీపీసీ, జెన్కో, పీపీఏలు ఎవరైనా తక్కువకు కోట్ చేస్తే వారికే పనులు అప్పగిస్తామని ఆయన ప్రకటించారు.. ఎక్కడ అగ్గువకు దొరికితే అక్కడి నుంచి కరెంట్ కొని ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2014లో పవర్ డిమాండ్ 6,755 మెగావా ట్లు ఉండగా.. 2025 నాటికి 17,162 మెగావాట్లకు పె రిగిందన్నారు. 2026 నాటికి 18,825 మెగావాట్లకు, 2035 నాటికి 48,827 మెగావాట్లకు పెరుగుతుందనే అంచనాలున్నాయని ఆయన తెలిపారు. 2025 నుంచి ఏటా 8.50 శాతం పెరుగుదలతో 2047 నాటికి ఏటా 10 శాతం మేర గ్రోత్ రేట్ ఉండవచ్చనే అంచనాలు న్నాయని చెప్పారు..

**గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచుతాం..**

పారిస్ ఒప్పందం ప్రకారం గ్రీన్ ఎనర్జీ పాలసీ తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్పీవో లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పాటించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం భట్టి గుర్తు చేశారు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా రాష్ట్రంలో సోలార్, విండ్ హైడల్ సామర్థ్యాన్ని భారీగా పెంచి, దీర్ఘకాలంలో వ్యయాన్ని తగ్గించడం, వాతావరణ స్థిరత్వాన్ని సాధించడం లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు. ప్రభుత్వం నిర్మించే సోలార్ ప్లాంట్లు, ప్రైవేట్ పీపీఏల ద్వారా సోలార్ ఎనర్జీ ఉత్పత్తి పెంచుతామన్నారు. సోలార్ ఎనర్జీని నిల్వ చేసి పిక్ టైమ్ లో వినియోగించడానికి బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ (బీఈఎస్ఎస్), వంప్డ్ స్టోరేజీ ప్లాంట్స్ (పిఎస్పీ) నిర్మాణానికి ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలుస్తుందని ఆయన ప్రకటించా రు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే రాష్ట్రంలో నిర్మించాల్సిన పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు లేటయ్యాయ న్నారు. ఏపీలో పెన్నాపురంలోని పీఎస్పీ నిర్మాణం పూర్తయ్యి విద్యుత్ వినియోగం జరుగుతుందని తెలిపారు. విండ్ ఎనర్జీని కూడా దశలవారీగా విస్తరిస్తామన్నారు. 120 మీటర్ల హబ్ హైట్ వద్ద తెలంగాణకు సుమారు 25 గిగావాట్ల విండ్ పొటెన్షియల్ ఉందని, దీన్ని భవిష్యత్తు ఎనర్జీ మిక్స్ లో పూర్తిగా వినియోగించడానికి ప్రణాళిక లు సిద్ధం చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. విద్యుత్తు వినియోగం పెరుగుదల ప్రతి సంవత్సరం 10 శాతం ఉంటుందని లెక్కలు వేసుకొని 2047 వరకు 1,39,310 మెగావాట్లకు పైగా విద్యుత్ అవసరం అవుతుం దని చెప్పారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 20,754 మెగావాట్లుగా ఉందని చెప్పారు.

# FCI డివిజనల్ ఆఫీస్ భవనం, బఫర్ స్టోరేజ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

గౌరవనీయులైన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నల్గొండలో కొత్త FCI డివిజనల్ ఆఫీస్ భవనం, బఫర్ స్టోరేజ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. మంత్రులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తెలంగాణకు మద్దతు ఇచ్చినందుకు మరియు నల్గొండ రైతులకు సంబంధించిన కీలక సమస్యలను పరిగణనలోకి తీసుకు న్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు.

తెలంగాణలో అతిపెద్ద తీపి-నారింజ ఉత్పత్తిదారు (4.5 లక్షల టన్నులు/17,500 హెక్టార్లు) అయిన నల్గొండకు ఇప్పటికీ జాతీయ గుర్తింపు & ఆధునిక నిల్వ లేదు.

2,500 MT కోల్డ్ స్టోరేజ్ అయిన నల్గొండ ఆరెంజ్‌ను ODOPకింద చేర్చాలని మరియు ఆధునిక వరి గోడౌన్



(సిలోస్/డ్రైయర్స్) కోసం ఆమోదం పొందాలని అభ్యర్థించడం. ఈ కీలకమైన చర్యలు నల్గొండలో రైతు సంక్షేమం & ఉద్యానవన ఆధారిత వృద్ధిని పెంచుతాయి.

# పన్ను చెల్లింపుదార్లకు అసౌకర్యం కలిగించొద్దు

## ట్రైనీ ఐఆర్ఎస్ అధికారులతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము




పన్ను చెల్లింపుదార్లకు అసౌకర్యం కలగకుండా, పన్ను వసూళ్లు సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నవంబర్ 25న సూచించారు. రాష్ట్రపతి భవన్ తనను కలిసిన ఇండియన్ రెవెన్యూ సర్వీస్ – ఐఆర్ఎస్ (కస్టమ్స్, పరోక్ష పన్నులు) ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడారు. పారదర్శకంగా, జవాబుదారీగా, సాంకేతికతతో నడిచే వ్యవస్థలను సృష్టించాలని ఆమె కోరారు. దేశ నిర్మాణానికి పన్ను వసూళ్లు చాలా కీలకమని గుర్తు చేశారు. మౌలిక సదుపాయాలు, విద్య,ఆరోగ్యం, సామాజిక సంక్షేమానికి నిధులు సమకూర్చేది పన్ను ఆదాయ మేనని తెలిపారు. దేశ నిర్మాణ ప్రక్రి యలో ఐఆర్ఎస్లు చురుకైన భాగ స్వాములని, పన్ను వసూళ్లు సజా వుగా చేయడంతో పాటు, పన్ను చెల్లింపుదార్లకు అసౌకర్యం కలగకుండా చూడాలని సూచిం చారు. 'ప్రభుత్వం తరపున తేనెటీగలాగా పన్నులు వసూలు చేయాలి. తేనెటీగలు పువ్వు నుంచి సరైన మొత్తంలో మకరందాన్ని సేకరిస్తాయి. దీంతో రెండూ జీవిస్తాయి' అని అర్థశాస్త్రంలో చాణక్యుడు పన్ను వసూలు గురించి చెప్పిన విషయాలను గుర్తుంచుకోండని శిక్షణ ఐఆర్ఎస్ లకు రాష్ట్రపతి ఉద్బోధించారు.

# కస్టడీ మరణాలు వ్యవస్థకే మచ్చ

## వీటిని దేశం సహించదు: సుప్రీంకోర్టు
## అఫిడవిట్లు సమర్పించని రాష్ట్రాలపై ఆగ్రహం




దిల్లీ: పోలీసు కస్టడీలో జరిగే హింస, మరణాలు వ్యవస్థకే 'మచ్చ' అని, వీటిని దేశం సహించదని సుప్రీం కోర్టు పేర్కొంది. పోలీసు స్టేషన్లలో సీసీటీవీలు పనిచేయకపోవడాన్ని సుమోటో కేసుగా తీసుకున్న న్యాయ స్థానం నవంబర్ 25న విచారణ సంద ర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. రాజస్థాన్లో గత 8 నెలల్లో పోలీసు కస్టడీలో 11 మరణాలు సంభవించడంపై జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. 'గత విచారణ సమయంలో ఆదేశాల మేరకు కస్ట డీలో హింస, మరణాలకు సంబంధించి 11 రాష్ట్రాలు మాత్రమే అఫిడవిట్లు దాఖలు చేశాయి. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వం ఇంకా సమర్పించలేదు' అని ధర్మాసనం పేర్కొంది. ఇంకా ఆఫిడవిట్లు దాఖలు చేయని వారికి మూడు వారాల సమయం మంజూరు చేస్తూ తదుపరి విచారణను డిసెంబరు 16కు వాయిదా వేసింది. గడువులోగా అఫిడవిట్లు దాఖలు చేయకపోతే, ఆయా రాష్ట్రాలు, యూటీల హోంశాఖల్లోని ముఖ్య కార్యద ర్శులు కోర్టు ముందు హాజరు కావాల్సిఉంటుందని హెచ్చరించారు. 2020 నాటి మరో కేసు ఉత్తర్వుల విషయంలో అమికస్ క్యూరీగా సుప్రీం కోర్టుకు సాయం చేస్తున్న సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపిం చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ కార్యాలయాల్లో మాత్రమే సీసీటీవీ కెమె రాలు, రికార్డింగ్ పరికరాలు ఏర్పాటు చేశారని.. మరో మూడు దర్యాప్తు సంస్థల కార్యాలయాల్లో వాటిని ఏర్పాటు చేయలేదని తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్.. సి ఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ రైజింగ్– 2047 పాలసీ డాక్యుమెంట్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్పై మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం ముందుకువెళ్తుందని భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు క్యాబినెట్ మంత్రులుఅందరూ కలిసి తయారు చేసిన తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ రోడ్డు మ్యాప్ను ప్రజల ముందు ఉంచబోతున్నామన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ పేరుతో డిసెంబర్ 1 నుంచి ఆరవ తేదీ వరకు ఉమ్మడి జిల్లాల వారిగా ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్రానికి ఐకానిక్ గా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉస్మానియా యూనివర్సిటీలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

డిసెంబర్ 8,9 న ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్లో భాగంగా డిసెంబర్ 9న త్రీ మిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చడానికి భవిష్యత్లో తీసుకోబోయే నిర్ణయాలతో పాటు ఎలాంటి అభివృద్ధి చేస్తామో దానికి సంబంధించిన విజన్ డాక్యుమెంటరీని విడుదల చేసి సమాజం ముందు ఉంచుతామన్నారు.

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్య, సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ

అక్షర ఉదయమ్ – విజయవాడ : విజయవాడలో ఐఐటీ,నీట్ ఎక్సలెన్సీ సెంటర్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని డా.బి. ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో ఐఐటీ, నీట్ లో తృటిలో అవకాశం కోల్పోయిన డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు ఐఐటీ నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి స్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. స్టడీ సర్కిల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్న అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్లను 3 నుంచి 10 కి పెంచాం. విజయవాడ కబేళా సెంటర్ లో రూ. 80 లక్షలతో శాశ్వత ఐఐటీ నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ సెంటర్ నిర్మిస్తున్నాం. పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అందిపుచ్చుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థితిలో స్థిర పడాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

# యాదగిరిగుట్టలో అన్నప్రసాద కేంద్రం ప్రారంభం



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆధ్యాత్మిక వాడలో అధునాత హంగులతో వేగేశ్న ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన శ్రీ శాంతా రుష్య శృంగ అన్నప్రసాద కేంద్రాన్ని ఈఓ వెంకట్రావ్, అనువంశిక ధర్మకర్త నర్సింహమూర్తితో కలిసి ఆదివారం నవంబర్ 30న వేగేశ్న ఫౌండేషన్ నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేగేశ్న ఫౌండేషన్ అధినేత అనంతకోటి రాజు మాట్లాడుతూ.. గత 25సంవత్సరాలుగా ఆయా ఆలయాలకు వచ్చే భక్తులకు తమ ఫౌండేషన్ ద్వారా అన్నప్రసాదం అందజేస్తున్నామని తెలిపారు. గతంలోనే తిరుమల తిరుపతి దేవస్థానం, ద్వారకా తిరుమలలో అన్నప్రసాద కేంద్రాలను ప్రారంభించామని, ఇప్పుడు యాదగిరిగుట్ట ఆలయంలో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన గత, ప్రస్తుత ప్రభుత్వంతో పాటు ఆలయ అధికారులు పూర్తిగా సహకరించారన్నారు. అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నర్సింహమూర్తి మాట్లాడుతూ.. 5 ఏళ్ల క్రితం వేగేశ్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన అన్నప్రసాద కేంద్రాన్ని రూ. 21కోట్లతో అద్భుతంగా నిర్మించినట్లు పేర్కొన్నారు. మొదటి రోజు అన్నప్రసాద కేంద్రంలో పులిహోర, సిర, చిన్న లడ్డూ, మిర్చి, పన్నీరు కూర్మ, ఆలు కర్రీ, పెరుగు, పప్పుచారు, టమాట పచ్చడి, పాపడం భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేగేశ్న ఫౌండేషన్ నిర్వాహకులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగ భద్రతలేని లేబర్ కోడ్లు మనకు అవసరమా !




2025 నవంబర్ 21 వ తేదీ నుంచి నాలుగు కార్మిక స్మృతు (కోడ్)లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయించింది. ఈ నిర్ణయం సంఘటిత, అసంఘటిత రంగంలోని కోట్లాది మంది కార్మికులకు గుద్దిబండగ మారుతుంది. భారతదేశ కార్మిక వర్గం వంద ఏళ్ళు బ్రిటీష్ సామ్రాజ్యవాదులతో, విదేశీ, దేశీయ పెట్టుబడిదారులతో పోరాడి అనేక కార్మిక చట్టాలను సాధించుకున్నది. అసమానమైన త్యాగాలు చేసిన కార్మికులు ఎన్నో నిర్బంధాలను, పోలీసు కాల్పులను, జైలు జీవితాలను అనుభవించారు. ఎందరో కార్మిక నాయకులు, కార్యకర్తలు తుపాకీ గుళ్లకు బలయ్యారు. కార్మికుల త్యాగాల ఫలితంగా సుమారు 100 వరకు కార్మిక చట్టాలు వచ్చాయి. అందులో 44 కార్మిక చట్టాలు నేటికి ఆచరణ యోగ్యతను కలిగి ఉన్నాయి. ఈ కార్మిక కోడ్ల నిర్ణయం వలన ఎంతో విలువైన 29 కార్మిక చట్టాలు రద్దు కానున్నాయి. కేవలం పెట్టుబడిదారులకు కార్మికుల శ్రమశక్తిని, దేశ సంపదను దోచిపెట్టే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ కార్మిక స్మృతులను ముందుకు తెచ్చింది. 2019 లో వేతనాల కోడ్కు పార్లమెంటు ఆమోదం తెలిపింది. 2020లో కోవిడ్ విషమ పరిస్థితులలో ఎటువంటి చర్చ లేకుండా మిగిలిన మూడు కోడ్లను ఆమోదింపజేశారు. 2019-20 నుంచి భారత కార్మిక వర్గం తీవ్రంగా ఈ కోట్లను ప్రతిఘటిస్తున్నది, ఐదుసార్లు దేశ వ్యాపిత కార్మిక సమ్మెలు జరిగాయి. 25 కోట్ల మంది ఉద్యోగులు, కార్మికులు ఈ సమ్మెలలో, నిరసన కార్యక్రమాలలో పాల్గొని తమ నిరసన తెలియపర్చారు. ప్రభుత్వం కార్మిక కోడ్లను ప్రకటించగానే దేశ వ్యాపితంగా కార్మికుల, ఉద్యోగుల నిరసన వెల్లువెత్తినది. లక్షలాది మంది కార్మికులు వీధులలోకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. అనేక మంది ఆర్థికవేత్తలు ప్రభుత్వ ఈ చర్యను "కర్రు కాల్చి వాతలు పెట్టి, మందు రాసినట్లు"గా పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రకటించిన కార్మిక చట్టాలు అమలులోకి వస్తే కార్మిక జీవితాలు, జీవనోపాధి ప్రశ్నార్ధకం కాసున్నది. ఈ చట్టాలు ప్రభుత్వం ప్రకటించినంత విశాల దృక్పథంతో కన్పించటం లేదు. పైకి ఎన్నో సౌకర్యాలు కల్పించినట్లు ప్రచారం చేస్తున్నా దాని వెనుక ఎంతో విలువైన హక్కులను కార్మికులు కోల్పోతున్నారు. ఈ లేబర్ కోడ్లు ఎంతో దుర్మార్గంగా కార్మిక హక్కులను కొల్లగొడుతున్నాయి. కార్మిక సంఘాలతో ఎటువంటి చర్చలు జరపకుండా, వారి అభిప్రాయాలు స్వీకరించకుండా ఏకపక్షంగా, అన్యాయంగా ప్రభుత్వం వ్యవహరించింది. ఇప్పటికే గ్రాట్యూటీ, ఈపీఎఫ్, ఈ ఎస్ఐ చట్టాలు ఉన్నా కోట్లమంది కార్మికులకు ఇవి అమలు జరగటంలేదు. కేవలం కార్పొరేట్ల ప్రయోజనాలు మాత్రమే కన్పిస్తున్నాయి. ఐటీ రంగం ఎటువంటి చట్టం అదుపులోనూ లేదు. ఇప్పటికే 12 గంటల పని విధానం కొనసాగుతున్నది. వర్క్ ఫ్రం హోం పేరుతో శ్రమశక్తి దోపిడీ సాగుతున్నది. ఇక్కడ యూనియన్లు కూడా పెట్టుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 10 శాతం కార్మికులు లేదా 100

మంది ఉంటేనే కార్మిక సంఘం రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఇప్పటి వరకు కార్మికుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ఏడుగురు సంతకం చేస్తే కార్మిక సంఘం రిజిస్ట్రేషను జరిగేది. నూరేళ్లుగా ఉన్న ఈ విధానాన్ని ఇప్పుడు రద్దు చేస్తున్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం పరిధిలో కార్మికులు, యజమానుల మధ్య సమస్యల పరిష్కారం జరిగేది. ఇప్పుడు పారిశ్రామిక సంబంధాల కోడ్ వస్తుంది. దీనితో సమ్మె హక్కు, సమష్టి బేరసారాల హక్కులను కార్మికులు కోల్పోతారు. ఒకరోజు సమ్మె చేస్తే 8 రోజుల జీతం నష్టపోవలసి వస్తుంది. కార్మికులను రెచ్చగొట్టారనే సాకుతో యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు, కార్మిక సంఘాలలోని బయటి వ్యక్తులను అరెస్టులు చేయవచ్చును. సంస్థలకు, యజమానులకు సమ్మెల వలన నష్టం వచ్చిందనే సాకుతో యూనియన్లపై సివిల్ దావాలు వేయవచ్చును. ఇప్పటి వరకు ఇటువంటి అవకాశాలు లేవు, ఇప్పుడు సమ్మె చేయాలంటే 60 రోజులు ముందస్తు నోటీసు ఇవ్వాలి. ఇప్పటి వరకు ఇది 14 రోజులుగా ఉంది. 60 రోజులకు ముందు అంటే 59వ రోజు యజమానులు చర్చలకు పిలిస్తే సమ్మె చేయకూడదు. చర్చలు విఫలం అయితే సమ్మె చేయాలంటే మళ్లీ 60 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. ఇది కార్మికులలో అశాంతికి దారితీసి ఉత్పత్తికి, దేశాభివృద్ధికి చెబ్బ తగులుతుంది. అరవ వేతన సంఘం కనీస వేతనం 26 వేలుఉండాలని చెబితే కేంద్ర ప్రభుత్వం కనీస వేతనం రోజుకు 178 రూపాయలుగా నిర్ణయించింది. అంటే నెలకు 4,600 మాత్రమే కనీస వేతనంగా ప్రకటించారు. కోట్ల అమలుతో కరువు భత్యం రద్దవుతుంది. గతంలో 10 వ తేదీలోపు వేతనం ఇవ్వకపోతే జైలు శిక్ష ఉండేది. ఇప్పుడు ఎటువంటి శిక్షలు లేవు. ఇరిమానా మాత్రం వేస్తారు. భద్రతా ప్రమాణాలకు గ్యారంటీ లేదు. కార్మిక నష్ట పరిహార చట్టం రద్దవుతుంది. యజమాని తప్పుచేస్తే విధించే జరిమానాలో కొంత భాగం మాత్రమే పరిహారంగా ఇస్తారు. ఇది చాలా తక్కువ మొత్తంగా ఉంటుంది. దీనికి తోడు కార్మిక సంక్షేమ బోర్డులు రద్దు అవుతాయి. కార్మిక సంక్షేమానికి తిలోదకాలు ఇస్తారు. చాలామంది కార్మికులకు సంక్షేమ చట్టాలు ఉన్నా అమలు జరగటం లేదు. సుప్రీంకోర్టు చెప్పినా యాజమాన్యాలు లక్ష్య పెట్టటంలేదు.కనీస వేతనాలను కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. దానికి లోబడి రాష్ట్రాలు వేతనాలు నిర్ణయించాలి. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, సుప్రీం తీర్పులు, వేతన సంఘాల నిర్ణయాలు అమలుకు నోచుకోవటం లేదు. కనీస వేతనాలకు ప్రాతిపదిక ఏమిటో చెప్పలేదు. భవిష్యత్తులో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల పట్ల ప్రిన్సిపల్ ఎంప్లాయిర్కు ఎటువంటి బాధ్యత ఉండదు. యజమానులు అప్రెంటిస్ కార్మికులను పెట్టుకోవచ్చు. వారికి జీతం కాకుండా స్టైఫండ్ ఇచ్చి పని చేయించుకోవచ్చు. ఇప్పటిలా 60, 62 ఏళ్ల వయసు వచ్చే వరకు ఉద్యోగులు ఉండవలసిన అవసరం ఇక ముందు ఉండదు. ఫిక్స్ టైం ఎంప్లాయిమెంటు పేరుతో స్వల్పకాల ఉద్యోగాలను మాత్రమే ఇస్తారు. అసలు ఉద్యోగ భద్రత కల్పించకుండా ఒక సంవత్సరం సర్వీసుకు గ్రాట్యూటీ, ఈపీఎఫ్, ఈఎస్ఐ అంటున్నారు. అంటే భవిష్యత్తులో అన్నీ ఫిక్స్ టైం ఉద్యోగాలు మాత్రమే ఉంటాయని చెప్పకనే చెబుతున్నారు.

భారతదేశంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలే నూటిక్ 70 శాతం ఉన్నాయి. గతంలో 100 మంది కార్మికులు ఉన్న సంస్థగాని, పరిశ్రమగాని మూసి వేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ఇప్పుడు దానిని 300 మందికి పెంచారు. అంటే 300 మందికి పైగా కార్మికులు ఉంటేనే పరిశ్రమగా గుర్తిస్తారు.. ఫ్యాక్టరీ యాక్టును వర్తింప చేస్తారు. 100 మంది కార్మికులతో యూనియన్ రిజిష్టరు చేయించినా తరువాత కార్మికుల సంఖ్య వంద కంటే తగ్గితే రిజిస్ట్రేషను రద్దు అవుతుంది. గతంలో మెజారిటీ యూనియన్కు గుర్తింపు ఉండేది. ఇప్పుడు 51 శాతం ఉంటేనే గుర్తింపు ఇస్తారు. ఎక్కువ యూనియన్లు పోటీలో ఉండి 51 శాతం మద్దతు రాకపోతే గుర్తింపు యూనియన్ ఉండదు. కార్మికులు తమ బేరసారాల హక్కును కోల్పోతారు. జీతం 18 వేలు. దాటితే కార్మికుని గుర్తింపు పోతుంది. గతంలో విద్యుత్తో పనిచేసే 20 మంది కార్మికులు, విద్యుత్ లేకుండా 40 మంది కార్మికులు ఉంటే ఫ్యాక్టరీ కింద పరిగణించే వారు. ఇప్పుడు దానిని 50 మందికి పెంచారు. ప్లాంటేషన్, బీడీ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాలు, బోర్డులు రద్దు అవుతాయి. సామాజిక భద్రతకు తిలోదకాలు ఇవ్వనున్నారు. భవిష్యత్లో ఏమైనా సంక్షేమ స్కీంలు వస్తే కార్మికులకు అమలు చేస్తాం అని చెబుతున్నారు తప్ప వాటికి గ్యారంటీ లేదు. గ్రిగ్, ప్లాట్ ఫాం కార్మికులు మిలియన్ల సంఖ్యలో ఉన్నారు. వీరికి 1 లేక 2 శాతం వెల్ ఫేర్ ఫండ్ వసూలు చేసి సామాజిక భద్రత కల్పిస్తాం అంటున్నారు. ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తాం అంటున్నారు. వీరికి సరైన ఆదాయం కల్పించే మార్గం సూచించలేదు. జీతం, బెనిఫిట్స్ కల్పించటం లేదు.ప్రభుత్వ ప్రతిపాదిత నాలుగు లేబర్ కోడ్లను కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ కోడ్లు కార్మిక నాయకుల పాత్రను నిర్వీర్యం అవుతుంది. దీనివల్ల కార్మిక దోపిడీకి హద్దులు లేకుండా పోతాయి. ఉద్యోగ భద్రత లోపిస్తుంది. శాశ్వత ఉద్యోగాలు పోయి స్వల్పకాలిక ఉద్యోగాలు వస్తాయి. కార్మిక సంఘాల బేరసారాల సామర్థ్యం తగ్గిపోయి కార్మిక బానిసత్వానికి బీజాలు పడతాయని కార్మిక సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. రాష్ట్రాలు నిరాధరణకు గురై కేంద్ర ప్రభుత్వ జోక్యం పెరుగుతుంది. ఇది కార్మికుల దోపిడీకి దారి తీస్తుంది. కార్మిక ఉద్యోగ వ్యతిరేక లేబర్ కోడ్లను ప్రభుత్వం ఇప్పటికయినా ఉప సంహరించుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# అతీత శక్తుల పేరుతో రూ.3.5 కోట్ల బురిడీ..

## దంపతులను మోసం చేసి ముఖం చాటేసిన కేటుగాడు



తనకు అతీత శక్తులు న్నాయని నమ్మించిన ఓ కేటు గాడు వనపర్తి జిల్లా పెబ్బేరులోని దంప తుల నుంచి రూ.3.50 కోట్లు దం దుకొని ముఖం చాటేశాడు. వివరా ల్లోకి వెళ్తే.. పెబ్బేరులో వెంకటేశ్, పద్మ దంపతులు భాగ్యలక్ష్మి హోటల్ను నిర్వహిస్తున్నారు.

**వనపర్తి జిల్లా పెబ్బేరులో ఘటన** : తనకు అతీత శక్తులున్నాయని నమ్మించిన ఓ కేటుగాడు వనపర్తి జిల్లా పెబ్బేరులోని దంపతుల నుంచి రూ.3.50 కోట్లు దండుకొని ముఖం చాటేశాడు. వివరాల్లోకి వెళ్తే.. పెబ్బేరులో వెంకటేశ్, పద్మ దంపతులు భాగ్యలక్ష్మి హోటల్ను నిర్వహిస్తున్నారు. తరచూ అనారోగ్యానికి గురవుతుండటంతో ఇతరులు చెప్పిన మాటలు విని నాలుగేండ్ల క్రితం ఏపీలోని కర్నూలు జిల్లా ఆదోని మండలం బైచిగేరికి చెందిన జవలగేరి దుర్గాసింగ్ వద్దకు వెళ్లారు. దుర్గాసింగ్ వీరితో పూజల పేరిట విచ్చలవిడిగా ఖర్చు పెట్టించాడు. దంపతుల స్వగ్రామమైన అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లిలోని పొలంలో దేవతా విగ్రహం ఉందని నమ్మించాడు.అర్ధరాత్రి అక్కడికి వెళ్లి పూజలు చేసి తవ్వించి ఒక విగ్రహాన్ని వెలికి తీయించాడు. అతీత శక్తులున్న ఈ విగ్రహానికి అంతర్జాతీయ మార్కెట్ లో బాగా విలువ ఉంటుందని.. దాన్ని కొనేందుకు దేశ, విదేశీయులు ఆసక్తి చూపుతున్నారని నమ్మబలికాడు. నాలుగైదు సార్లు వీరిని ఢిల్లీకి విమానంలో తీసుకెళ్లి భారీగా ఖర్చుపెట్టించాడు. దొరికిన విగ్రహం వారి వద్ద ఉంటే కుటుంబానికి ప్రమాదమని, పిల్లలు చనిపోతారని భయపెట్టాడు. ఓ అజ్ఞాత వ్యక్తి వీరికి ఫోన్ చేసి మిమ్మల్ని దుర్గాసింగ్ మోసం చేస్తున్నాడని చెప్పడంతో అప్పుడు బాధితులు తేరుకున్నారు.అప్పటికే ఈ దంపతులు విడతల వారీగా ఆ వ్యక్తికి రూ.3.50 కోట్లు సమర్పించుకున్నారు. నాలుగేండ్లపాటు జరిగిన ఈ తతంగమంతా రెండు రోజుల క్రితం వెలుగు చూసింది.బాధితులు ఆదోని పోలీసులను సంప్రదించగా, పట్టించుకోకపోవడంతో అక్కడి ఎమ్మెల్యే పార్థసారథిరెడ్డికి గోడు వెళ్లబోసుకున్నారు. వీరిని మోసం చేసిన వ్యక్తి ఆదోని మం డలం బైచిగేరిలో దుర్గాసింగ్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్టు పేరుతో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిసింది. ఈ ఘరానా మోసం బయటకు రావడంతో ఆయన పరారైనట్టు సమాచారం.

# లక్ష మంది మహిళలను వ్యాపార వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం

విశాఖపట్నం : రాష్ట్రంలో లక్ష మంది మహిళలను వ్యాపార వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. విశాఖపట్టణం సీఐఐ సమ్మిట్లో లింగ సమానత్వ స్పందన : సమగ్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం అనే అంశంపై చర్చా గోష్టిలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి శనివారం సాయంత్రం పాల్గొని మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయంటే అందుకు ముఖ్యమంత్రిపై ఉన్న నమ్మకమే కారణమని అన్నారు. ఆయన లీడర్ షిప్ లో పనిచేస్తున్నాం కాబట్టే మాకు ఎంతో గౌరవం ఉందన్నారు. లక్ష ఎకరాల్లో కాఫీ పంట పండిస్తున్నారని, కాఫీని ప్యాక్ చేయడం వల్ల మహిళలకు ఆదాయం వస్తుందని, అది మహిళలకు ముఖ్యమంత్రి అందిస్తున్న ఆదాయ మార్గమన్నారు.

విశాఖకు గూగుల్ సంస్థ వస్తుందంటే పక్క రాష్ట్రాలు ఎంతో ఇబ్బంది పడ్డాయని అయినా ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ లు ఎంతో పట్టుదలగా వ్యవహరించి రాష్ట్రానికి తీసుకొచ్చారని అన్నారు. గతంలో రాష్ట్రం పేరు చెపితే పరుగెత్తిన సంస్థలు, ఇప్పుడు రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయని అందుకు ముఖ్యమంత్రి పాలనే కారణం అని కొనియాడారు. భవిష్యత్ తరాలు బాగుండాలని వారి అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి కంకణ బద్ధులై పని చేస్తున్నారన్నారు. వెనుక బడిన ప్రాంతానికి చెందిన మహిళగా తాను చెబుతున్నా అని మహిళాభివృద్ధికి చెందిన ప్రభుత్వంగా, ఒక మంచి ప్రభుత్వంగా పని చేస్తున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళావృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో అందరు మహిళలు స్వేచ్ఛగా, సంతోషంగా, సేఫ్టీగా ఉండాలని పని చేస్తుందన్నారు.

# కరీంనగర్ కళాకృతులు అద్భుతం



ప్రధాని నరేంద్ర మోదీ 128వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో తెలంగాణలోని కరీంనగర్ జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారు. కరీంనగర్లో తయారయ్యే సంప్రదాయ సిల్వర్ కళాకృతులు అంతర్జాతీయ వేదికలపై భారతీయ సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబిస్తున్నాయని పీఎం పేర్కొన్నారు. వివిధ దేశాల ప్రధాన మంత్రులకు అందించిన గిఫ్టుల్లో కరీంన గర్ హస్తకళలు ఉన్నాయని ఆయన వెల్లడించా రు. ముఖ్యంగా, అక్కడి కళాకారులు తయారు చేసిన సంప్రదాయ సిల్వర్ బుద్ధుడు ప్రతిమను జపాన్ ప్రధానికి బహూకరించినట్లు చెప్పారు. అదేవిధంగా, పూల ఆకృతితో రూపొందించిన సిల్వర్ మిర్రర్ను ఇటలీ ప్రధానికి అందజేశాన ని గుర్తుచేశారు. కరీంనగర్ కళాకారుల ప్రతి భను ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం దొరికినందుకు సంతోషం వ్యక్తం చేసిన ప్రధాని, భారత హస్తకళలను ప్రపంచం మరింతగా తెలుసుకునేలా ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రయ త్నాలను ఈ సందర్భంగా వివరించారు. స్థానిక కళాకారులకు ఇది గౌరవకరమైన విషయం కావడంతో కరీంనగర్ లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి.

**వైఫల్యాలే విజయానికి తొలి అడుగు** : డ్రోన్ పోటీలో పుణే యువత చూపిన పట్టుదల, ఇస్రో సైంటిస్టుల నిబద్ధత ఒక్కటేనని ప్రధాని మోదీ అన్నారు. యువతరం సంకల్పమే 'వికసిత్ భారత్' అని, టెక్నాలజీ అభివృద్ధిలో వారి కృషి కీలకమని చెప్పారు. 'చంద్రయాన్2 ఫలితంతో నిరాశ చెందిన శాస్త్రవేత్తలు అదే రోజు చంద్రయాన్3 విజయగాథ రాయడం మొదలుపెట్టారు. వైఫల్యాలే విజయానికి తొలి అడుగు. పరిశోధన రంగంలో భారత్ దూసుకుపోతోంది' అని అన్నారు.

# ఐబొమ్మ రవి, హిడ్మా లాంటివాళ్లు మరికొందరు వస్తారు
## : సీపీఐ నేత నారాయణ



వ్యవస్థలోని లోపాలను దిద్దకుండా.. ఐబొమ్మ రవి, హిడ్మా లాంటి వారిని శిక్షించినంత మాత్రాన ప్రయోజనం ఉండదని సీపీఐ నేత డాక్టర్ కే నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.వ్యవస్థలోని లోపాలను దిద్దకుండా.. ఐబొమ్మ రవి, హిడ్మా లాంటి వారిని శిక్షించినంత మాత్రాన ప్రయోజనం ఉండదని సీపీఐ నేత డాక్టర్ కే నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆదివారం నవంబర్ 29న ఒక వీడియో విడుదల చేశాడు. అద్భుతమైన తెలివితేటలు ఉన్న ఐబొమ్మ రవి, సినిమాలను పైరసీ చేయడం. వెనుక వ్యవస్థలో లోపాలే కారణమని అభిప్రాయం వ్యక్తంచేశారు.వ్యవస్థలో లోపాలను సరిచేయకపోతే ఐబొమ్మ రవి లాంటి వారు అనేకమంది పుట్టుకొస్తారని చెప్పారు. ఒక హిడ్మాను చంపితే, వెయ్యిమంది హిడ్మాలు తయ్యారవుతారని పేర్కొన్నారు. టికెట్ ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వాలు అనుమతులిచ్చి సామాన్యులను దోచుకోవడానికి సహాయం చేస్తుందా? అని ప్రశ్నించారు. ఐబొమ్మ యాప్లో తాను కూడా ఫ్రీగా సినిమాలు చూశానని తెలిపారు. ఆరేడు వందలు పెట్టి సినిమాలు ఎలా చూడాలని.. అంత ఖర్చుపెట్టలేని వారికి ఐబొమ్మతో ఉచితంగా సినిమా చూసే అవకాశాలు దక్కుతున్నాయని నారాయణ పేర్కొన్నారు.

# దైవం మానుష రూపేణ అన్నట్టుగా సత్యసాయి సేవలందించారు

- **సత్యసాయి బాబా స్థాపించిన ట్రస్ట్‌తో సేవలకు రూపం**
- **భారతీయుల మూలం.. వసుధైక కుటుంబం దాన్ని నిలబెట్టుకుందాం**
- **సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**
- **వేడుకలకు హాజరైన ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మంత్రి నారా లోకేష్, పలువురు ప్రముఖులు**

అక్షర ఉదయమ్ – పుట్టపర్తి : సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తి మార్గంతో కోట్ల మంది జీవితాలను శ్రీ సత్యసాయి బాబా ప్రభావితం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 86 ఏళ్ల పాటు ఈ పవిత్ర నేలపై తన జీవన ప్రయాణాన్ని సాగించి ఆయన సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించి జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించారని తెలిపారు. సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకుని ఆదివారం పుట్టపర్తిలో శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ '1926 నవంబర్ 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి ఈ పుణ్య భూమిలో ఒకలక్ష్యం కోసం అవతరించారు. 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవ చింతన కలిగిన వ్యక్తిగా వ్యవహరించే వారు. 14 ఏళ్ల వయసులోనే సత్యనారాయణ రాజుగా ఉన్న పూర్వపు నామాన్ని వదులుకుని సత్యసాయిగా సాక్షాత్కరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారు. శ్రీ సతస్యాయి ఈ పుణ్య భూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి నిలయంగా మార్చారు. మానవ రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి బాబా. సత్యసాయి శత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

ప్రశాంతి నిలయానికి 75 ఏళ్లు : లవ్ ఆల్, సర్వ్ ఆల్.. హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్ అని సత్యసాయి బోధించారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా సిద్ధాంతాలతో నూతన అధ్యాయం ప్రారంభించారని అన్నారు. '1960లో బాబా స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చింది. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారు. భగవాన్ మనోదర్శనం ద్వారా దేశ విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు.




ఎవరూ పిలవకున్నా వారంతట వారే వచ్చి బాబా సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పేరు, పదవి ఉన్నా ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో లభిస్తుందని సీఎం చెప్పారు. సత్యసాయి బాబా లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్. శత జయంతితో పాటు ఈ రోజు మరో విశిష్టత ఉంది. ఈ ప్రశాంతి నిలయం నిర్మించి నేటికి 75 ఏళ్లు. ఆధ్యాత్మిక సంబరాలకు ఈ నిలయం వేదికైంది. భక్తుల బాధలకు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. మానవ సేవే మాధవ సేవగా భావించే బాబా.. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా సేవలు మరింత విస్తరించారు. విద్య నుంచి వైద్యం వరకూ, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ దక్కేలా చేశారు. దేశ విదేశాల్లో ట్రస్టు ద్వారా సేవలందించారు. 102 సత్యాసాయి పాఠశాలల్లో 60 వేల మంది విద్యార్థులు చదవుకుంటున్నారు.. వారికి ఉచిత విద్య అందిస్తున్నారు. ట్రస్ట్ ఆస్పత్రుల ద్వారా 3 వేల మందికి ప్రతి రోజూ వైద్య సేవలు అందిస్తున్నారు. దాహార్తిని తీర్చడానికి రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 16 వందల గ్రామాల్లో 30 లక్షల మందికి పైగా నీరు అందిస్తున్నారు. చెన్నై




డ్రికింగ్ మోడరేజేషన్‌కు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాలు, 2 వేల కేంద్రాల్లో విస్తరించింది. సత్యసాయి ఇంటర్నేషన్ ఆర్గనేజేషన్ 10 జోన్లుగా ప్రపంచ దేశాల్లో సాయి సిద్ధాంతాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోంది. చాలా గర్వ పడుతున్నా.. సత్యసాయికి ఈ రోజు 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉన్నారు. బాబా సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నా. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా అందరినీ ఇక్కడికి రప్పించారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం. సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# విలువలతో కూడిన విద్య శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత

- **ధైర్యానికి, త్యాగానికి, ఆధ్యాత్మికతకు ప్రతీక రాయలసీమ**
- **పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది**
- **లవ్ ఆల్, సర్వ్ ఆల్ అనే బాబా నినాదాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి**
- **పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ కాన్వకేషన్ లో మంత్రి లోకేష్**

అక్షర ఉదయమ్ – పుట్టపర్తి : విలువలతో కూడిన విద్య శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ కాన్వకేషన్ లో మంత్రి పాల్గొన్నారు. ప్రశాంతి నిలయం పూర్ణ చంద్ర ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో పాటు గౌరవ అతిథిగా సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఇక్కడకు విచ్చేసిన అందరికీ హృదయ పూర్వక నమస్కారాలు. ప్రశాంతి నిలయం, రాయలసీమ పవిత్ర హృదయంలో శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవ కార్యక్రమంలో మీ ముందు మాట్లాడటం గౌరవంగా భావిస్తున్నాను. పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో



సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది. ఆయన సేవా కార్యక్రమాలు దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతాన్ని చేరాయి. దూర ప్రాంతాలకు తాగునీటి సరఫరా కార్యక్రమాలు, వేలాది మందికి వైద్యసేవలు అందించడంతో పాటు లక్షలాది మందికి దైవిక, ప్రేమ, ఆధ్యాత్మిక అనుభూతులు దేశం నలుమూలలా వ్యాపించాయి.

ధైర్యానికి, త్యాగానికి, ఆధ్యాత్మికతకు ప్రతీక రాయలసీమ : ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నాం. అణకువ, నిజాయతీ, ప్రజాసేవ పట్ల అంకిత భావానికి ఆయన ప్రతిరూపం. ప్రజాసేవతో ప్రారంభమైన ఆయన ప్రయాణం.. ఉప రాష్ట్రపతి స్థాయి వరకు చేరడం ఇక్కడున్న ప్రతి గ్రాడ్యుయేట్ కు ప్రేరణగా నిలుస్తుంది. రాయలసీమ అనేది ధైర్యం, నిరాండబరత, త్యాగానికి ప్రతీక. ఆధ్యాత్మిక కాంతి కలిగిన పవిత్ర భూమి. ఈ నేలలోనే ప్రపంచ ఆధ్యాత్మిక కిరణం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మించారు. బాబా దర్శనం, దృష్టి, కరుణ ఈ విశ్వ విద్యాలయానికే కాదు.. ప్రపంచానికే మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయి. ఈ పవిత్ర మట్టిలోనే ఆధ్యాత్మికత, నిరాడంబరత, త్యాగం నిండి ఉన్నాయి. అలాంటి నేలపై ఉన్న ఈ విశ్వవిద్యాలయం బాబా దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇదో ఆధునిక గురుకులం. ఇక్కడున్న విద్యార్థులు కేవలం అర్హతలతో కాదు.. వ్యక్తిత్వంతో ఉన్న పట్టభద్రులు, కేవలం ఆకాంక్షలతో కాదు.. దయతో ఉన్న నాయకులు, కేవలం నైపుణ్యంతో కాదు.. ప్రయోజనంతో పని చేసే వృత్తిపరులు. ఇవే భారత భవిష్యత్ నాయకులకు కావాల్సిన లక్షణాలు. ఈ నేల నుంచే బాబా ప్రపంచం మెచ్చుకునే విద్యా నమూనాను నిర్మించారు. మేధస్సు, మనస్సు, ఆధ్యాత్మికత సమన్వయంతో కూడిన విద్యా విధానం. ఇది కేవలం కాలేజీ కాదు.. నాయకత్వాన్ని మలిచే పవిత్ర శిక్షణ స్థలం.

విలువలతో కూడిన విద్య శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత : నేడు భారతదేశం కీలక మార్పు దిశగా ముందడుగు వేస్తోంది. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కేవలం మేధావులను కాకుండా.. స్థిరమైన, బలమైన, సేవా భావం కలిగిన వారిని తీర్చి దిద్దే విద్యాసంస్థలు అవసరం. శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ అలాంటి సంస్థలలో ముందు వరుసలో ఉంది. విలువతో కూడిన విద్య, మల్టీ డిసిప్లినరీ ఎడ్యుకేషన్, సంపూర్ణ వ్యక్తిత్వ అభివృద్ధి, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు, క్రమశిక్షణతో కూడిన క్యాంపస్ జీవితం ఈ సంస్థ ప్రత్యేకతలు. జాతీయ విద్యా విధానం – 2020తో ఈ సంస్థ పూర్తిగా అనుసంధానమై ఉంది. ఇది కేవలం విద్యా సంస్థ మాత్రమే కాదు.. దేశానికి ఒక నైతిక ప్రమాణం.

లవ్ ఆల్, సర్వ్ ఆల్ అనే బాబా నినాదాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి : ఇక్కడ ఉన్న అధ్యాపకులు, తల్లిదండ్రులు బాబా విజన్ ను ముందుకు తీసుకెళ్లే జ్యోతులు. మీ అంకిత భావం ఈ సంస్థ దివ్యతను కాపాడుతుంది. మీరు ఉపాధ్యాయులు మాత్రమే కాదు.. మార్గదర్శకులు. తల్లిదండ్రులు మొదటి గురువులు. ఈ విశ్వ విద్యాలయంపై మీరు ఉంచిన విశ్వాసం, బాబా విలువలపై మీ నమ్మకానికి ప్రతీక. ఈ రోజు మీరు కేవలం ఒక డిగ్రీతో ప్రపంచంలోకి అడుగు పెట్టడం లేదు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రేమ, దైవానుగ్రహం, రాయలసీమ ప్రాంత నిజాయతీ, ధైర్యం, మీ గురువుల నమ్మకం, భారతదేశ ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్తున్నారు. మీరు ఎక్కడికి వెళ్లినా బాబా ప్రవచించిన "%ఉళిఖీలి జుజిజి. ఐలిజీఖీలి జుజిజి%." "%కలిజిచీ జూఖీలిజీ. కతిజీశి శ్రీలిఖీలిజీ%." అందరినీ ప్రేమించండి, అందరికీ సేవ చేయండి, ఎల్లప్పుడూ సాయం అందించండి, ఎవరినీ బాధ పెట్టకండి సూక్తులను జీవితంలో భాగం చేసుకోవాలి. మీరు ఎక్కడున్నా ఎప్పటికీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా, ప్రశాంతి నిలయానికి రాయబారులుగా నిలవాలి. ఈ పవిత్ర విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక అభినందనలు. ముందుకు సాగండి.. ధైర్యంతో నడిపించండి, దయతో సేవ చేయండి, బలమైన భారత దేశాన్ని నిర్మించాలని, యువత రాజకీయాల్లో రావాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

అంతకు ముందు శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ కాన్వకేషన్ లో పాల్గొనేందుకు ప్రశాంతి నిలయానికి చేరుకున్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముందుగా సాయి కుల్వంత్ మందిరంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఆయనను రెడ్ కార్పెట్ తో స్వాగతం పలికారు. వివిధ కోర్సుల్లో టాపర్లుగా నిలిచిన గ్రాడ్యుయేట్లకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ గోల్డ్ మెడల్స్ అందించారు.

ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్స్ లర్ కె.చక్రవర్తి, వైస్ ఛాన్స్ లర్, బి.రాఘవేంద్ర ప్రసాద్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.